www.jagritiweekly.com
సంపుటి : 75 సంచిక : 09 పుటలు : 52

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ మార్గశిర బహుళ ఏకాదశి
19-25 డిసెంబర్ 2022
వెల : ₹15/-



# సప్తమ విజయం

'నరేంద్రుడు సృష్టించిన చరిత్రను భూపేంద్రుడు (ప్రస్తుత ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్) బద్దలు చేస్తారు!' అని ప్రధాని మోదీ అన్న మాట గుజరాత్‌లో అక్షరసత్యమైంది



జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

75 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



బూరుగుల శ్యామ్‌సుందర్ గౌడ్
మహంకాళి సికింద్రాబాద్ జిల్లా
బీజేపీ అధ్యక్షులు
జె. రామకృష్ణ
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్
ఎస్.రాజు
బీజేపీ దళిత మోర్చా మహంకాళి
సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు
మాజీ ప్రధానమంత్రి, భారతరత్న
అటల్ బిహారీ వాజ్‌పేయి గారి
(డిసెంబర్ 25) జయంతి సందర్భంగా
శతకోటి వందనాలు
సుపరిపాలన దినోత్సవ
శుభాకాంక్షలు
శ్రీమతి బి.రజని
ఎమ్.ఏ. (పొలిటికల్ సైన్స్) ఎం.బి.ఏ. (హెచ్.ఆర్.)
బీజేపీ కంటెస్టెడ్ ఎంఎల్ఏ, బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా మాజీ కార్యవర్గ సభ్యురాలు
బీజేపీ మహంకాళీ సికింద్రాబాద్ జిల్లా ఎస్.సి. మోర్చా ఉపాధ్యక్షురాలు కంటోన్మెంట్ అసెంబ్లీ,
వార్డ్ 5, ప్లాట్ నెం.18, రవి కాలనీ, రోడ్ నెం.4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500026

# ఉద్యమరూపం దాల్చిన అక్షరంతో కరచాలనం



హితేశ్ శంకర్

**భాగ్యనగర్:** 'హైదరాబాద్ విముక్తి పోరాటం' ప్రధానాంశంగా గోల్కొండ సాహితీ మహోత్సవం డిసెంబర్ 11, 2022న భాగ్యనగర్‌లోని పత్తర్‌గట్టి అగర్వాల్ కళాశాలలో ఘనంగా జరిగింది. 'హైదరాబాద్ విముక్తి పోరాట అమృతోత్సవాల'ను పురస్కరించుకుని సమాచార భారతి, సంస్కార భారతి, ఇతిహాస సంకలన సమితి తదితర సంస్థల ఆధ్వర్యంలో గోల్కొండ సాహితీ మహోత్సవం రెండో విడత కార్యక్రమాలు హిందీ భాషా మాధ్యమంలో సాగడం విశేషం.

జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం, వందేమాతరం గీతాలాపనతో ఈ ఉత్సవం మొదలైంది. ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త, సాహితీవేత్త ప్రొ. ఆనందరాజ్ వర్మ ముఖ్య అతిథిగా; ప్రముఖ సర్జన్, సామాజిక కార్యకర్త వంశతిలక్ విశిష్ట అతిథిగా, ప్రముఖ రచయిత ప్రశాంత్ పోల్ ప్రధాన వక్తగా పాల్గొన్నారు. సమాచార భారతి అధ్యక్షులు, ప్రొ.గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రొ.ఆనందరాజ్ వర్మ మాట్లాడుతూ హైదరాబాద్ ముక్తి సంగ్రామంలో పాల్గొన్న అనేకమంది గురించి యువత తప్పక తెలుసుకోవాలన్నారు. అనంతరం మాట్లాడిన వంశతిలక్, నిజాంకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కొన్ని విశేషాలను వివరించారు. ప్రధాన వక్త ప్రశాంత్ పోల్ మనదేశ చరిత్రలో మరుగునపడిన అనేకమంది స్వాతంత్ర్య వీరుల గురించి అందరికీ తెలియ జెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పోర్చుగీసు వారిని తరిమి కొట్టిన కర్ణాటకకు చెందిన అబ్బక్క దేవి, డచ్ వారిని పరాజితులను చేసిన తమిళనాడుకు చెందిన రాజా మార్తాండవర్మ, బ్రిటిష్ వారిని నిలువరించిన తిలకా మాంఝీ, వెలునాచియార్ మొదలైన వారి గురించి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు పుస్తకాల ఆవిష్కరణ కూడా జరిగింది. డా. శ్రీరంగ్ గొడ్బోలె రాసిన 'భాగానగర్ నిశస్త్ర ప్రతిరోధ్'తో పాటు, ఆ పుస్తకం తెలుగు అనువాదం 'హైదరాబాద్ నిరాయుధ ప్రతిఘటన', ప్రశాంత్ పోల్ రాసిన 'వినాశ్ పర్వ్', కందకుర్తి ఆనంద్ తెలుగులో రాసిన 'ఆధ్యాత్మిక, క్షాత్ర తేజం సంత్ సేవాలాల్ మహరాజ్' పుస్తకాలను ఆవిష్కరించారు. శ్రీరంగ్ గొడ్బోలె రాసిన పుస్తకాన్ని తెలుగులోకి అనువదించిన సింగారెడ్డి బ్రహ్మానంద రెడ్డి, నడింపల్లి పరిమళను ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు సత్కరించారు.

అనంతరం జరిగిన రెండవ సమావేశంలో 'ముక్తి సంగ్రామంలో అజ్ఞాత వీరులు' అన్న అంశంపై ప్రముఖ రచయితలు డా. విద్యా దేవధర్, మహాదేవయ్య, డా. రాహుల్ శాస్త్రి మాట్లాడారు. హైదరాబాద్‌లో సాగిన విముక్తి పోరాటాన్ని గురించి దేవధర్, రాహుల్ శాస్త్రి; కర్ణాటకలో పోరు గురించి మహాదేవయ్యలు వివరించారు. మూడవ సమావేశంలో 'కథలు, గీతాలు, సంప్రదాయాల సంరక్షణ, ముక్తి సంగ్రామంలో వాటి పాత్ర' అన్న అంశంపై మరాఠ్వాడా విశ్వవిద్యాలయానికి చెందిన డా. జోగింద్రసింగ్ బిసేన్, జాగృతి ప్రకాశన్ ట్రస్ట్ చైర్మన్ ప్రొ. చిలుకమారి సంజీవ, ప్రముఖ జర్నలిస్ట్ రాకా సుధాకరరావు మాట్లాడారు.

ముగింపు కార్యక్రమంలో హిందీ వారపత్రిక పాంచజన్య సంపాదకుడు హితేష్ శంకర్ పాల్గొన్నారు. మన సంస్కృతికి ఆధారం సంస్కారమేనన్న ఆయన.. ఆ సంస్కృతిని అణచి ఉంచడానికి, చరిత్రను వక్రీకరించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయని, జరుగుతున్నాయని, వాటిని అడ్డుకోవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గోల్కొండ సాహితీ మహోత్సవ్ కన్వీనర్ వల్లీశ్వర్ మాట్లాడుతూ, సాహిత్యం, పాటలు, కవిత్వం మనలో సంస్కారాన్ని కలిగించి, ఆనందాన్ని పెంపొందిస్తాయని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో త్యాగాలు చేసిన వీరుల విశేషాలను వెలికితీసి మన ముందుంచుతున్న రచయితలు, చరిత్రకారులకు మనం ఎంతో రుణపడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత కందకుర్తి ఆనంద్‌ను సత్కరించారు.

ఇతిహాస సంకలన సమితి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన 'హైదరాబాద్ విమోచన' నాటికలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గోల్కొండ సాహితీ మహోత్సవం రెండో విడత కార్యక్రమాల కన్వీనర్‌గా వ్యవహరించిన అవధ్‌నాథ్ రాయ్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ★



Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

**భా**రత రాజ్యాంగాన్ని రక్షించే మార్గం ఏమిటి? పెద్దగా ఆలోచించనక్కర లేదు. భారత ప్రధానిని 'హత్య' చేయడమే. ఇదీ, ఇవాళ కాంగ్రెస్ ప్రతిపాదిస్తున్న సిద్ధాంతం. దశాబ్దాల పాటు పాలన పేరుతో దేశం మీద దుష్ట సంప్రదాయాలను రుద్దడమే కాదు, విద్రోహ, వినాశకర పోకడలతో స్వతంత్ర భారత రాజకీయ వ్యవస్థను విషపూరితం చేసిన ఘనత శతాధిక సంవత్సరాల కాంగ్రెస్ పార్టీదే. ఇది చాలదన్నట్టు ఇప్పుడు భాషను కూడా అదే శైలిలో, అదే మూసలో తీర్చిదిద్దే మహాకార్యానికి కూడా వయసు మళ్లిన, బుద్ధి కుళ్లిన ఈ దిక్కుమాలిన పార్టీ పూనుకున్నట్టు కనిపిస్తున్నది. 'హత్య' అంటే చిరకాలంగా ఈ దేశానికి తెలిసిన అర్థం ఒక్కటే. మనిషిని భౌతికంగా నిర్మూలించడం. కానీ మధ్యప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాజా పటేరియా భాషా పండితులు ఎల్లరూ బిక్కచచ్చే తీరులో చెబుతున్న భాష్యం, ఎన్నికలలో ఓడించడాన్ని 'హత్య' అంటారని. ఈ తలకుమాసిన నాయకుడు ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కూడా. ఇతడు ఏ శిబిరం వాడో తెలుసా? కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, నెహ్రూ కుటుంబానికి కుక్కమూతి పిందె రాహుల్‌కు గురువుగా ప్రసిద్ధుడైన వాడి శిబిరమది. పేరు దిగ్విజయ్ సింగ్. బీజేపీ అంటే, హిందూత్వ అంటే కళ్లలో నిప్పులు పోసుకునే ఈ దిగ్గిరాజా శిష్య పరమాణువు కాబట్టే రాజా పటేరియా నోరు ఇంత మురుగును దేశం మీద కక్కగలిగింది. డిసెంబర్ 11వ తేదీన, 'మోదీని చంపడానికి సిద్ధంగా ఉండండి!' అంటూ దేశాన్ని ఉద్ధరించే అవకాశాన్ని చెరబట్టడానికి కాచుకుని కూర్చున్న, దింపుడు కళ్లం ఆశతో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు రాజా పిలుపునిచ్చాడు. సామాజిక మాధ్యమాలలో వచ్చిన వీడియోతోనే ఈ వాచాలత్వం వెల్లడైంది.

ప్రధాని మోదీని ఎందుకు 'హత్య' చేయాలో కూడా ఈ వాచాలుడు వివరంగా చెప్పాడు. 'ఇంక మోదీ ఎన్నికలకు మంగళం పాడతారేమో! భాష, కులం, మతం ప్రాతిపదికన జనాలను విడగొడతారు. రాజ్యాంగ నియమాలను కాలరాస్తూ దళితుల, గిరిజనుల, మైనారిటీల భవిష్యత్తును ప్రశ్నార్థకం

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ మార్గశిర బహుళ ఏకాదశి**

### లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం
**సప్తమ విజయం**
6లో



ధారావాహిక నవల
**ఆనందమఠం**
- బంకించంద్ర చటర్జీ
20లో




ప్రత్యేక వ్యాసం
**గోవా విముక్తి... ఓ వీరగాథ**
26లో

# జాగృతి

## సంపాదకీయం

చేస్తున్నారు. ఇకనైనా రాజ్యాంగ పరిరక్షణ జరగాలంటే మోదీని చంపేందుకు సిద్ధంకండి. చంపడమంటే ఓడించడమే.' కాబట్టి ఈ దేశ ప్రధానిని చంపి, ఈ దేశ రాజ్యాంగాన్ని రక్షించాలని ఆ కాంగ్రెస్ ప్రముఖుడు తిరుగులేకుండా సిద్ధాంతీకరించాడు. అది నోరా, మరొకటా అని మీడియా అడిగితే అతడు చెప్పిన సమాధానం కూడా పరమ వికృతంగానే ఉంది. తన ఉద్దేశం గాంధీ సిద్ధాంతానికి బదులు, (నాథూరాం) గాడ్సేను సమర్థించే ప్రభుత్వాన్ని కూల్చమనే అంటూ మరింత బుద్ధిమాలిన వివరణ ఇచ్చాడు పటేరియా. పైగా ఆయన మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, బీఆర్ అంబేడ్కర్‌ల ఆరాధకుడట. ఆ

## రాజ్యాంగ రక్షకులు వస్తున్నారు జాగ్రత్త!

మహనీయుల పేరు చెప్పుకుంటే ఏం వాగడానికైనా లైసెన్సు వస్తుంది కాబోలు! ఇప్పుడు దేశానికి ఇదొక ప్రారబ్ధం. రాజ్యాంగ స్ఫూర్తిని నిట్టనిలువునా పాతరేస్తూ చేస్తున్న నినాదాలూ, ఊరేగింపులూ, నడిపిస్తున్న ప్రదర్శనలలో; ఆఖరికి గణతంత్ర దినోత్సవ వేళ ఎర్రకోట మీద దండెత్తిన విధ్వంసకుల చేతులలో త్రివర్ణ పతాకాలు ఎగురుతున్నాయి. రాజ్యాంగం చెప్పిన అంశాలను అమలు చేయడానికి ప్రభుత్వం యత్నిస్తే అడ్డుకుంటున్నవారు అంబేడ్కర్ పేరును నిస్సిగ్గుగా వాడుకుంటున్నారు. దేశాధినేతలను చంపడమే దేశ రాజ్యాంగానికి రక్ష అంటూ గాండ్రిస్తున్న గార్దభాలు కూడా గాంధీజీ పేరును వాడుకుంటున్నాయి. ఈ రాజా పటేరియా నోరంతా కంపేనని చెప్పే గతానుభవాలు కూడా ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి ఇంకా ఎంతమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయిస్తారు అని ఒక చానెల్‌లో రాజాని అడిగితే, 'ఈ రోజుల్లో సొంత పెళ్లాన్నే ఎవరూ నమ్మడం లేదు. ఇంక ఎమ్మెల్యేల మాట ఏం చెబుతాం?' అన్నాడట. కానీ ఇతడు దళిత, ఆదివాసి పేరుతో సంస్థను స్థాపించి సామాజిక న్యాయం కోసం తెగ శ్రమపడతాడట. ఎన్ని నేరాలు చేయడానికైనా, ఎంత రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడానికైనా, హిందుత్వ మీద ఎంత బురద చల్లడానికైనా ఇలాంటి ఒక్క ముసుగు చాలు. ఈ బాపతు మురికికి కాంగ్రెస్ శాశ్వత చిరునామాగా మారి చాలా కాలమే అయింది.

రాజా పటేరియాని డిసెంబర్ 13న అరెస్ట్ చేశారు. అది ఎలాగూ జరిగేదే. కానీ ఇతడి వ్యాఖ్యలను కాంగ్రెస్ అధిష్ఠానం ఇంతవరకు సరైన రీతిలో ఖండించకపోవడం గమనార్హం. అంటే పటేరియా మాటలనీ, అందులోని భావాన్నీ కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తున్నట్టే. అలా అన్నాడా, నేను ఆ ప్రకటనని ఇంకా చూడలేదు అనేవాడొకడు. మాది గాంధీ సిద్ధాంతాల పార్టీ. హింసను సమర్థించదని సుద్దులు వల్లించి, తన పేరు చెప్పడానికి ఇష్టపడని వాడు ఇంకొకడు. ఇది దురదృష్టకరం, ఆ మాటలని పటేరియా సొంత అభిప్రాయాలుగానే పార్టీ భావిస్తోందంటూ పొడి పొడి మాటలు మరొకడివి. ఇదా మర్యాద? ప్రధానిని చంపండి అంటూ అన్ని మర్యాదలనీ గంగలో కలిపిన సొంత పార్టీ నేత నుంచి వచ్చిన అప్పుచ్చపు మాటను ఖండించే తీరు ఇదా? పటేరియా మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు. మాజీ మంత్రి. ఇతడు దేశ ప్రధాని గురించి ఇంత నీచమైన రీతిలో మాట్లాడితే ఖండించడానికి ఆ పార్టీ పెద్దలకి తీరికే లేదా? ఇది ముమ్మాటికి హత్యా రాజకీయాలకి సమర్థన అని జాతి భావించక తప్పదు.

పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రధాని రక్షణ విషయంలో అంత అశ్రద్ధ చూపినప్పుడే దాని అంతరంగం అర్థమయింది. అందులో మార్పు లేదని చెబుతోంది రాజా పటేరియా తాజా ప్రకటన. మీకు దమ్ముంటే మోదీని నరకండి అని ఒకడు, నేనే ముక్కలు ముక్కలుగా నరుకుతానని మరొకడు, కుక్క చావు చస్తాడని మరొకడు గతంలోనూ మొరిగారు. కాంగ్రెస్ సహా ఏ ప్రతిపక్షం ఈ ధోరణిని ఖండించడం లేదు. వీళ్లని చూసి గాంధీజీ, నెహ్రూ, అంబేడ్కర్ ఆత్మలు ఎంత ఘోషిస్తున్నాయో! ★



అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**లోపలి కాంతి**

– జ్యోతిర్మయి మళ్ల

ధరహాసం





| | | |
|---|---|---|
| ఒలింపిక్స్‌తో 'ఉషో'దయం (మహిళ) | – | 24 |
| అంకెలతో సాగిన 'అనంత' జీవితయాత్ర (ప్రత్యేక వ్యాసం–1) | – | 30 |
| రాజకీయాలకే విలువలు నేర్పిన నేత (ప్రత్యేక వ్యాసం–2) | – | 34 |
| కాంగ్రెస్‌లో తాజా పదవుల కాక! (తెలంగాణ) | – | 36 |
| బీసీలకు ఒరిగిందేమిటీ? ఎందుకా సంబరాలు! (ఆంధ్రప్రదేశ్) | – | 38 |
| మహిళలా మజాకా! (క్రీడ) | – | 43 |
| బాలజాగృతి | – | 46 |
| సెంటిమెంట్ రిపీట్ చేసిన 'గుర్తుందా శీతాకాలం' (సినిమా) | – | 50 |



'నరేంద్రుడు సృష్టించిన చరిత్రను భూపేంద్రుడు (ప్రస్తుత ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్) బద్దలు చేస్తారు!'

గుజరాత్ శాసనసభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ అన్న మాటలివి. గుజరాత్ ప్రజల నాడి, తాను పుట్టిన గడ్డ ఆత్మ నరేంద్ర మోదీకి ఎంత కరతలామలకమో చెప్పడానికి ఇది చాలు. భూపేంద్ర పటేల్ డిసెంబర్ 12 మధ్యాహ్నం గుజరాత్ 18వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇంతటి లోతైన వ్యాఖ్య చేసి, గుజరాతీల మనసును మరొకసారి దోచుకున్న నరేంద్ర మోదీ సమక్షంలోనే, కేంద్ర హెూంమంత్రి మరొక గుజరాతీ బిడ్డ అమిత్ షా సమక్షంలో పటేల్ చేత గవర్నర్

జాతి 'నమో' మంత్రం జపిస్తున్నా ఆయన మీద బురద చల్లే ప్రయత్నం ఆపని కాంగ్రెస్ రాజకీయంగా దాదాపు మరణించింది. గెలుపు మాదే, రాసి ఇస్తున్నాను అంటూ ఆప్ అధినేత రాసిన కాగితం ఇప్పుడు ఆయనకు పెద్ద వెక్కిరింత. నిజానికి అది ఆయన దురహంకారానికి తిరుగులేని రుజువు. కాంగ్రెస్ అసలు ఎన్నికల మీద దృష్టి పెట్టలేదు. భారత్ జోడో యాత్రలో ఉన్న అధినేత కరుణా కటాక్షవీక్షణాల కోసం, సేవలు చేసే హడావిడిలో ఉండిపోయింది. దృష్టి పెడితే బీజేపీ శంకరగిరి మాన్యులు పట్టి పోయేదని అర్థం కాదు. ఒక రాష్ట్ర ఎన్నికల కంటే, అధినేత సేవలే ముఖ్యమని వారు మనసా వాచా నమ్మడమే ఇక్కడ విషయం. కాంగ్రెస్‌కు 17 స్థానాలు, అసలు ప్రభుత్వమే తమదని ఢంకా బజాయించిన ఆప్‌కి 5 దక్కాయి.

27 సంవత్సరాలుగా గుజరాత్‌లో అప్రతిహతంగా విజయ పతాకం ఎగుర వేస్తున్న కమలదళం ఏడోసారీ ప్రభంజనం సృష్టించడం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ సందర్భం. సమకాలీన రాజకీయాల్లో ఒక రాజకీయ పార్టీ ఒకసారి అధికారం సాధించడం గొప్ప కాకపోవచ్చు. కానీ దానిని రెండోసారి నిలబెట్టుకోవడమే అన్నింటికన్నా గొప్ప. ఇలా నిలుపుకోవడం అన్ని పార్టీలకు, అందరు నాయకులకు సాధ్యపడదు. అయిదేళ్లకోసారి ఓటర్లు పాలకులను మారుస్తున్న రోజుల్లో

ఆచార్య దేవవ్రత్ ప్రమాణం చేయించారు. ఇది అపురూప ఘట్టం. చరిత్రాత్మక సందర్భం.

బీజేపీ నాయకత్వంలో ఎదిగిన మోదీకి చరిత్ర సృష్టించడం కొత్తకాదు. ఒక్కసారి కూడా ఎమ్మెల్యే కాకపోయినా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. వరుసగా మూడుసార్లు ఎన్నికయ్యారు. గుజరాత్ నమూనా అనే ఒక సరికొత్త అభివృద్ధి మంత్రాన్ని జాతికి అందించారు. ఏనాడూ లోక్‌సభ గుమ్మం తొక్కకున్నా ప్రధాని అయ్యారు. ఇప్పుడు రెండోదఫా ఆ పదవిలో ఉన్నారు. ఈ దేశంలో ఏ ప్రధానికి ఎదురుకానంత ప్రతికూలత ఉన్నా, ఆయన దేశప్రజల ఆదర్శ నాయకుడయ్యారు. భరతమాత ముద్దుబిడ్డగా మన్ననలు అందుకుంటున్నారు. ఇక గుజరాత్‌లో ఏడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిందంటే దాని వెనుక మోదీ అకుంఠిత దీక్ష ఉంది. తిరుగులేని అభివృద్ధి ఉంది. రాష్ట్ర బీజేపీ చరిత్రలోనే కాదు, అసలు గుజరాత్ ఎన్నికల చరిత్రలోనే ఒకే పార్టీ ఏడుసార్లు వరసగా అధికారం చేపట్టడం, 156 స్థానాలు కైవసం చేసుకోవడం ఇదే మొదటిసారి. ఈ చరిత్రను రేపు ఎవరైనా తిరిగి రాయగలరని అనుకోలేం. ఇది జోస్యం కాదు. మోదీకి ఉన్న ఖ్యాతి. ఆయన చేసిన అభివృద్ధి.



# సప్తమ విజయం

ఏళ్లతరబడి ఒకే పార్టీని గెలిపించడం సాధారణ విషయం కాదు. ఒకపార్టీపై దశాబ్దాల పాటు విశ్వాసం కనబరచడం ఆషామాషీ విషయం కాదు. పరాజితులు ఓటమికి సాకులు వెతుక్కోకుండా అధికార పార్టీని ప్రజలు ఎందుకు అందలం ఎక్కిస్తున్నారో ఆలోచించు కోవాల్సిన అవసరం ఉంది. అలా కాకుండా తాజాగా గుజరాత్‌లో కమలం విజయాన్ని తక్కువ చేసి చూస్తే నష్టపోయేది విపక్షాలేనని చెప్పకతప్పదు. తాజా వార్తల ప్రకారం గుజరాత్‌లో నెగ్గిన నలుగురు ఇండిపెండెంట్లలో ముగ్గురు బీజేపీకి మద్దతుగా నిలవడానికి ముందుకు వచ్చారు. ఐదుగురు ఆప్ ఎమ్మెల్యేలలో ఎవరు ఆ పార్టీలో మిగులుతారో తెలియడం లేదు. ఎవరూ మిగలకపోయినా ఆశ్చర్యం లేదు. ఆ ఎన్నికల ఫలితాల మీద విశ్లేషణ సమయంలో కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విలువైన మాటే చెప్పారు. ఆప్‌కి పునాదులు ఏవి? అని ప్రశ్నించారాయన. కాంగ్రెస్ పార్టీ కావచ్చు, కమ్యూనిస్టులు కావచ్చు. ఒక కఠిన పరిశ్రమతో నిర్మాణమయ్యాయి. బీజేపీ కూడా అంతే. అటల్ బిహారీ వాజపేయి, అద్వాణి వంటివారితో సహా ఎందరో నేతలు, కార్యకర్తలు కఠోర శ్రమ చేసి పార్టీని నిర్మించారు. ఇలాంటి నిర్మాణం ఆప్‌కి ఏది అని అడిగారాయన. రాజకీయ పార్టీ, అది అధికారంలోకి రావడం అంటే తాయిలాల ఆట కాదని ఘాటుగానే స్పందించారు. అటు తాయిలాలు ఇచ్చి తమ మీద వేస్తున్న పన్నుల మోత గురించి ప్రజలు గమనించకపోలేదు. అసలు కేజ్రీవాల్ హామీలు నెరవేర్చాలంటే ఖజానా గుల్ల అవుతుందని నిపుణులు ఆనాడే చెప్పారు. ఇప్పుడు అలాంటి ప్రమాదం హిమాచల్ ముంగిట కాచుకుని






## బిల్కిస్ బానో అడ్డాలోనూ..

గిరిజనులు అధికంగా నివశించే దహోద్ జిల్లాలో ఉంది లిమ్‌ఖెడా అసెంబ్లీ నియోజక వర్గం. ఈ నియోజక వర్గ పరిధిలోనే రంధిక్‌పూర్ గ్రామంలోనే ఉంటారు 2002 నాటికి సామూహిక లైంగిక అత్యాచార బాధితురాలిగా పిలిచే బిల్కిస్ బానో. ఆ కేసులో ఆరోపణలు ఎదుర్కొని జైలుకు వెళ్లిన వారిని సత్ప్రవర్తన అంశంతో ఇటీవల విడుదల చేయడం, దేశమంతా గగ్గోలు చెలరేగడం తెలిసిందే. తాను కనుక విజయం సాధిస్తే విడుదలైన ఆ 11 మంది ఖైదీలను తిరిగి జైలుకు పంపుతానని కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికలలో ప్రచారం చేశారు. నిజానికి ఈ నియోజక వర్గంలో జరిగిన ప్రచారంలో బిల్కిస్ బానో అంశమే కీలకంగా మారింది. కానీ కాంగ్రెస్ అభ్యర్థి 8000 ఓట్లతో మూడో స్థానంలో ఉండిపోయారు. ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి నరేష్ బరియా మీద బీజేపీ అభ్యర్థి శైలేష్ బభోర్ 4000 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.

ఉంది. అక్కడ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవాలంటే ఖజానా ఖాళీ కాదు, గుల్ల అయి పోతుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

గాంధీ పుట్టిన గడ్డ గుజరాత్ రాజకీయాలను కాంగ్రెస్‌కు ముందు తరవాత అనే కోణంలో విశ్లేషించాలి. 1995 నుంచి రాష్ట్ర రాజకీయాలను భారతీయ జనతా పార్టీ శాసిస్తున్నది. కచ్చితంగా చెప్పాలంటే రాష్ట్ర రాజకీయాలను నరేంద్ర మోదీ నిర్దేశిస్తున్నారని చెప్పడం కొంత అతిశయోక్తిగా అనిపించినప్పటికీ అందరూ అంగీకరించాల్సిన వాస్తవం. తొలిరోజుల్లో కేశుభాయ్ పటేల్, శంకర్ సింఘ్ వాఘేలా వంటి నాయకులు కమలం పార్టీకి సారథ్యం వహించినప్పటికీ 2001 నుంచి రాష్ట్ర రాజకీయాలు నరేంద్ర మోదీ చుట్టూనే తిరుగు తున్నాయి. 2002, 2007, 2012 ఎన్నికల్లో ముఖ్య మంత్రిగా మోదీ ఒంటిచేత్తో పార్టీని విజయతీరాలకు చేర్చారు. 2014లో మోదీ ప్రధాని అయినప్పటికీ గుజరాత్ రాజకీయాలు ఆయన కనుసన్నల్లోనే ముందుకు సాగాయి. 2017 ఎన్నికల్లో మోదీ సారథ్యంలో మళ్లీ అధికారాన్ని అందుకుంది. తాజా ఎన్నికలు కమలానికి బ్రహ్మరథం పట్టాయి. మొత్తం 182 సీట్లకుగాను 156 సీట్లతో తిరుగులేని విజయాన్ని పార్టీ నమోదు చేసింది. తద్వారా 1985 ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన 149 సీట్ల రికార్డును సంపూర్ణంగా తిరగరాసింది.


ఈ విజయాన్ని మోదీ విజయంగానే పరిగణిస్తు న్నప్పటికీ, దానిని నిరాకరించవలసిన అవసరం కనిపించదు. పార్టీ సిద్ధాంతం, మోదీ నాయకత్వ పటిమ ఇక్కడ చూడవచ్చు. మోదీ కూడా ఈ విజయాన్ని కార్యకర్తల విజయంగా, బీజేపీ అనుసరిస్తున్న ఆశయాల కారణంగానే సాధ్యమైందని ఢిల్లీలో జరిగిన విజయోత్సవ సభలో చెప్పారు. పార్టీ కార్యకర్తలు, అభిమానుల హర్షధ్వానాలు, కరతాళ ధ్వనుల మధ్య ఆయన చెప్పిన మాటలు ఇవి, 'భారత్ ఎప్పుడు సవాళ్లను ఎదుర్కొంటున్నా దేశ ప్రజలు బీజేపీ వైపు మొగ్గారు. ఈ విజయంతో దేశం పురోగమించాలన్న తృష్ణ సామాన్యుడిలో ఎంత గాఢంగా ఉన్నదో ఎన్నికల ఫలితాలు వెల్లడించాయి. ఈ ప్రజామద్దతుతో నవ భారత నిర్మాణం పట్ల దేశ



ప్రజలు ఎంతగా ఎదురుచూస్తున్నారో తెలుస్తుంది. ఇక్కడి యువతరం ఆలోచన నవనవోన్మేషం. పేదలకు సాధికారత దక్కుతుందనే ఆశ, ఎలాంటి సౌకర్యాలకు నోచుకోని గిరిజనులు తమ స్థితిగతులు మారతాయని ఆశించడం ఈ విజయంలో ప్రతిబింబిస్తాయి. ఈ విజయం పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా నాయకత్వంలో కార్యకర్తలంతా పడిన కఠోర శ్రమకు ఫలితం' అన్నారాయన.

ఇది పూర్తిగా సానుకూల ఫలితం. ఈ మాట ఒప్పుకోవడానికి ఇక్కడి ఉదారవాదులు, మేధావులకు అహం అడ్డురావచ్చు. ఇప్పుడు వారితో పని లేదు. ఇంతకు పూర్వంలాగా బీజేపీ గెలుపు మీద బురద చల్లడానికి ఇప్పుడు వారికి కారణాలేమీ లేవు. అయోధ్య లేదు. సీఏఏ లేదు. మత కల్లోలాలు లేవు. కానీ అంతర్జాతీయంగా పెరిగిన భారత ప్రతిష్ట ఉంది. హిందూత్వ గురించి ఇంతకాలం చేసినది వ్యర్థ ప్రచారమే. అసలు హిందూత్వ ఆ పార్టీ ఆత్మ. ఇక్కడ హిందూత్వ అంటే సంకుచిత దృష్టితో చూసేది కాదు. హిందూత్వ అంటే భారతీయతే. సాంస్కృతికంగా ఈ భావనకు ఉన్న అనుకూలతే బీజేపీ అనుకూలత. బీజేపీని, మోదీని ఈ దేశానికి రక్షణ కవచాలుగా ఇప్పుడు భారతీయులు విశ్వసిస్తున్నారు. ఇది నిజం.

దశాబ్దాలుగా పార్టీ ప్రజా విశ్వాసాన్ని చూరగొన డానికి చాలా కారణాలే ఉన్నాయి. సత్పరిపాలన అందివ్వడం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటు పడటం, అవినీతిని రూపుమాపడం, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో ముందుండటం, దార్శనిక నాయకత్వం ప్రధాన కారణాలు. తాత్కాలిక ప్రయోజనాలకు పట్టం కట్టే తాయిలాలకు బదులు ప్రజల మెరుగైన భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పాలన సాగించడం మరొక కారణం. గతంలో బెంగాల్లో కూడా సీపీఎం మూడు దశబ్దాలకు పైగా పాలన సాగించింది. అప్పుడు తొలుత జ్యోతిబసు, తరవాత






## సమాజానికి సుదూరంగా ముస్లింలు

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో 230 మంది ముస్లిం అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో ఒక్కరు మాత్రమే ఎన్నికయ్యారు. వీరంతా 73 స్థానాల నుంచి పోటీ చేశారు. అయితే గుజరాత్ శాసనసభలో ముస్లింల సంఖ్య తగ్గడం ఇవాల్టి పరిణామం మాత్రం కాదు. 1980 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో 12 మంది ముస్లింలు చట్టసభకు వెళ్లారు. అప్పుడే కాంగ్రెస్ పార్టీ 'ఖామ్' పేరుతో ఒక సమీకరణను తెర మీదకు తెచ్చింది. అంటే క్షత్రియ, హరిజన్, ముస్లిం, గిరిజన సమీకరణ. గడచిన ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు మహమ్మద్ జావెద్ ఫిర్జాదా, ఘియాజుద్దీన్ షేక్, ఇమ్రాన్ ఖెడావాలా గెలిచారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ ఆరుగురు ముస్లింలను అభ్యర్థులుగా నిలిపింది. వీరిలో ఖెడావాలా మాత్రమే బీజేపీ, ఏఐఎంఐఎం సవాళ్లను ఎదుర్కొని సభలో ప్రవేశించబోతున్నారు. మిగిలిన ఇద్దరిలో ఘియాజుద్దీన్ షేక్ దరియాపూర్ నియోజకవర్గం నుంచి బరిలో దిగారు. ఇక్కడ 46 శాతం ముస్లిం ఓటర్లు ఉన్నారు. అయినా షేక్ బీజేపీ అభ్యర్థి కౌశిక్ జైన్ చేతిలో ఓటమి చవిచూశారు. ఆమ్ ఆద్మీ పార్టీ ముగ్గురు ముస్లింలను నిలిపింది. వారిలో ఎవరూ విజయం సాధించలేదు. అందరికంటే ఎక్కువగా బీఎస్పీ ముస్లింలకు టిక్కెట్లు ఇచ్చింది. ఎవరూ గెలవలేదు.

బుద్ధదేవ్ భట్టాచార్య పార్టీకి సారథ్యం వహించారు. కానీ సీపీఎం నాయకత్వంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని ఎవరైనా చెప్పగలరా? గుజరాత్‌లో మాదిరిగా రక్తపాతం లేకుండా జరిగాయని అనగలరా? కానీ గుజరాత్ పరిస్థితి వేరు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా పాలన సాగించడమే కమలం విజయ రహస్యం. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అగ్రస్థానంలోకి తీసుకువెళ్లడం కూడా కనిపిస్తుంది. ఎన్నికల బరిలోకి దిగిన ఆప్ ఎన్ని ఉచిత తాయిలాలు ప్రకటించినా ప్రజలు ఆ పార్టీ వైపు మొగ్గు చూపలేదు. తాత్కాలిక ప్రయోజనాల కన్నా దీర్ఘకాలిక ప్రగతే ముఖ్యమని ప్రజలు భావించడమే ఇందుకు కారణం. ఢిల్లీ, పంజాబ్‌లలో ఆప్ ప్రయోగించిన పాచికలు ఇక్కడ పారలేదు. ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్)తో కేజ్రీవాల్ ప్రభుత్వ ఉద్యోగులను రెచ్చగొట్టినప్పటికీ వారు సంయమనం పాటించారు. వ్యక్తిగత ప్రయోజనాల కన్నా రాష్ట్ర ఉమ్మడి ప్రయోజనాలే ముఖ్యమని భావించారు. ఓపీఎస్ పేరుతో ప్రజాధనాన్ని కొందరు ఉద్యోగులకు పంచిపెట్టడాన్ని ఎవరూ హర్షించలేరు. ఆఖరికి కాంభాలియా నియోజక వర్గంలో ఆప్ ముఖ్యమంత్రి అభ్యర్థి ఇసుదిన్ గధ్వి పరాజయం పాలయ్యారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ ఇతాలియా కూడా ఓడిపోయారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆయన కుడిభుజం మనీశ్ శిశోదియా బీజేపీ మీద చేసిన ఆరోపణలు, మోదీ మీద బురద చల్లిన విధానం ప్రజానీకానికి జుగుప్స కలిగించిందే తప్ప కమలం విజయాన్ని కనీసంగా కూడా అడ్డుకోలేకపోయింది. అందుకే అడ్డతోవ రాజకీయ పార్టీలు మనకు అవసరమా అని ప్రధాని సరిగానే ప్రశ్నించారు. పంజాబ్‌లో ఆ పార్టీ విజయం సాధించింది. నిజమే, కానీ వెంటనే ఖలిస్తాన్ వాదుల బలం పెరిగింది. ఇది గుజరాత్ ప్రజలు సరిగానే గుర్తించారు. భారత కరెన్సీ మీద లక్ష్మీగణపతుల బొమ్మలు చిత్రించాలని అనేవరకు కేజ్రీవాల్ పైత్యాన్ని ప్రదర్శించారు. ఆపద్ధర్మ హిందూత్వలో కాంగ్రెస్‌ను మించిపోయారు కేజ్రీవాల్. ఇప్పుడు కాంగ్రెస్ కంటే దేశంలో ప్రమాదకర ధోరణులు ప్రదర్శిస్తున్న పార్టీ ఆప్. తాహిర్ హుసేన్ వంటి నాయకుడిని పోషించిన ఈ పార్టీకి ఈ దేశంలో స్థానం దొరకడమే విషాదం. ఆప్ ఎదగడానికి కాంగ్రెస్ అసమర్థత దోహద పడుతోంది. ఈ పరిణామం అవాంఛనీయం. ఢిల్లీ మున్సిపల్ ఎన్నికలలో సాధించిన విజయం ఇప్పుడు ఆప్‌కి ఆనందం కలిగించదు. కానీ గద్గద స్వరంతో తమకు జాతీయ హోదా లభించిందని ఆ పార్టీ నాయకులు చెప్పుకోవడం పిల్ల చేష్టలాగే ఉంది.

మోర్బీ వంతెన ప్రమాదం నేపథ్యంలో బీజేపీ అక్కడ ప్రజాగ్రహానికి గురికాక తప్పదని విశ్లేషణల మీద విశ్లేషణలు వచ్చాయి. నిజానికి అవి ఒక వర్గం మీడియా దుష్ప్రచారమని తేలింది. పురాతన కట్టడం కూలడానికి, పాలనకు సంబంధం లేదని ప్రజలు భావించారు. అందువల్లే ఈ నియోజకవర్గంలో కమలం పార్టీ విజయకేతనం ఎగురవేసింది.

కాంగ్రెస్ ఓట్లను ఆప్ చీల్చడం వల్లే కమలానికి అత్యధిక సీట్లు దక్కాయనే వాదన కుహనా మేధావుల నుంచి వినపడింది. కానీ వాస్తవాలను సహేతుకంగా విశ్లేషిస్తే దీనిలోని డొల్లతనం బయటపడుతుంది. బీజేపీకి 52.5 శాతం ఓట్లు, 156 సీట్లు వచ్చాయి. గత ఎన్నికల కన్నా ఏకంగా 56 సీట్లు అదనంగా వచ్చాయి. కానీ కాంగ్రెస్, ఆప్ రెండింటి ఓట్లు, సీట్లు కలిపి చూసినా బీజేపీ ముందు దిగదుడుపే. హస్తానికి 17 సీట్లు, 27.3 శాతం ఓట్లు లభించాయి. గతంలోకన్నా ఆ పార్టీకి ఏకంగా 60 సీట్లు తగ్గాయి. ఆప్ అయిదు సీట్లు, 12.9 శాతం ఓట్లతో మూడో స్థానంలో నిలిచింది. అందువల్ల ఈ రెండు పార్టీల బలం బీజేపీ ముందు దిగదుడుపే. బీజేపీ అభ్యర్థుల ఆధిక్యం కూడా బీజేపీ సానుకూలతనే తెలియ చేస్తుంది. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అహ్మదాబాద్ నగరంలోని ఘట్లోడియా నియోజక



వర్గం నుంచి 1.92 లక్షల ఓట్ల భారీ మెజార్టీ సాధించడం పార్టీ పట్ల ప్రజల అచంచల విశ్వాసానికి నిదర్శనం. అంతర్గత లోపాలను సరిదిద్దుకోవడం, క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని పరుగులు పెట్టించడం, కలసికట్టుగా పనిచేయడం తదితర అంశాలు ఎన్నికల్లో విజయతీరాలకు చేర్చాయి. కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులతో కూడిన జట్లు గడపగడపకూ తిరిగాయి. కేంద్ర, రాష్ట్ర సర్కార్లు చేపట్టిన ప్రగతి కార్యక్రమాలను ప్రజలకు చేరవేశాయి. దాదాపు 150 మంది కీలక నేతలకు బాధ్యతలు అప్పగించారు. వీరంతా ఎటువంటి హడావిడి లేకుండా తమకు అప్పగించిన పనులను పూర్తిచేశారు. పార్టీపరంగా లోటుపాట్లను సరిదిద్దుకుంది. కొవిడ్ సమయంలో నాటి ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ పనితీరుపై పెదవి విరిచిన కేంద్ర నాయకత్వం ఆయనతో సహా మొత్తం కేబినెట్ పై వేటు వేసింది. కొత్తనేతగా భూపేంద్ర పాటిల్ ను తెరపైకి తీసుకువచ్చింది. పనితీరు బాగా లేని 42 మంది సిటింగ్ శాసనసభ్యులకు నిర్మొహ మాటంగా టిక్కెట్లు నిరాకరించింది. ముఖ్యమంత్రుల మార్పు, ద్రవ్యోల్బణం, సరకుల ధరలు, గ్యాస్, ఇంధన ధరల పెరుగుదల వంటి అంశాలు ప్రభావం చూపిస్తాయని అంతా భావించినా, అలాంటిదేమీ కానరాలేదు. వాస్తవాలను ప్రజలకు వివరించి చెప్పడంలో పార్టీ విజయవంతమైంది. ఫలితంగా ప్రజా వ్యతిరేకత దూరమైంది. మోదీ ప్రచారం, ఆయన వ్యక్తిగత ఇమేజీ బాగా ఉపయోగ పడ్డాయి. ఆయన రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేశారు. మొత్తం 31 ర్యాలీలు, మూడు రోడ్డు షోలలో పాల్గొన్నారు. ప్రగతి మంత్రం జపిస్తూనే ప్రతిపక్షాలపై సూటిగా విమర్శలు సంధించారు. ఈ నరేంద్రుడి రికార్డులను బద్దలు కొట్టే అవకాశం ఈ భూపేంద్రుడికి ఇవ్వండి.. అని ఓటర్లను నేరుగా కోరారు. గిరిజన ప్రాంతాల్లో పర్యటించి వారి సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. గిరిజన మహిళ ద్రౌపది ముర్మును అత్యున్నత రాష్ట్రపతి పీఠంపై కూర్చోబెట్టడం ద్వారా ప్రధాని మోదీ తమకు మంచి గుర్తింపు ఇచ్చారన్న భావన వారిలో కనిపించింది. 2014లో ప్రధానిగా తన రాజకీయ కార్యక్షేత్రం గాంధీనగర్ నుంచి ఢిల్లీకి మారినా ఆయన గుజరాత్‌ను విస్మరించలేదు. అనేక సంక్షేమ కార్యక్రమాలను, ప్రగతి పథకాలను మంజూరు చేశారు. విపక్షాల డొల్లతనాన్ని ఎండ గట్టారు. రాహుల్ గాంధీ జోడో యాత్రపై ధ్వజ మెత్తారు.

అసలు కాంగ్రెసే దేశాన్ని ముక్కలు చెక్కలు చేసిందని ప్రధాని మోదీ ఘాటుగా విమర్శించారు. కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో దేశాన్ని ముక్కలు చెక్కలు చేసి, ఇప్పుడు తగుదునమ్మా అంటూ యాత్ర చేయడంలోని ఉద్దేశాన్ని సూటిగా ప్రశ్నించారు. రాహుల్ యాత్రే ప్రజల్లో చీలికకు కారణమవుతుందని ధ్వజమెత్తారు. మరో ఏడాది అనంతరం జరిగే సార్వత్రిక ఎన్నిలకు సెమీఫైనల్ వంటి గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ప్రజల నాడిని కొంతవరకు తెలియజేస్తాయి. గుజరాత్ విజయంలో ఇటు పార్టీ, అటు ప్రధాని పాత్ర చిరస్మరణీయమని చెప్పడంలో సందేహం లేదు. ఇప్పుడే కాదు మరో అయిదేళ్ల అనంతరం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లోనూ కమలం జెండా ఈ పశ్చిమ రాష్ట్రంలో ఎగరడం ఖాయం. గుజరాత్ ఎన్నికల ఫలితాలు 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలను ఇప్పుడే సంకేతించా యంటే అతిశయోక్తి కాబోదు. సర్ తన్ సే జుదా వ్యాఖ్యలు, హిందువుల పండుగల మీద దాడులు ఇలాగే కొనసాగితే ఆ మెజారిటీ ఇంకా పెరుగు తుంది. ఈ విషయాన్ని ఉదారవాదులు, మేధావులు గుర్తు పెట్టుకోవాలి.

**గోపరాజు విశ్వేశ్వరప్రసాద్ / జాగృతి డెస్క్**



## ప్రభావం చూపని మోర్బీ

**135** మందిని పొట్టన పెట్టుకున్న మోర్బీ వంతెన కూలిన ఘటన బీజేపీ గెలుపు మీద ప్రభావం చూపుతుందని ఒక వర్గం మీడియా ప్రచారం చేసింది. అక్టోబర్ 30న ఆ దుర్ఘటన జరిగింది. అది నిస్సందేహంగా విషాదమే. ఆ జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. మోర్బీ, టంకారా, వాంకనేర్. వీటిని 2017 ఎన్నికలలో కాంగ్రెస్ గెలిచింది. ఇప్పుడు వాటిని బీజేపీ కైవసం చేసుకుంది. ఆ ప్రమాదం జరిగిన వెంటనే మచ్చు నదిలోకి దూకి కొందరిని ప్రాణాలు కాపాడిన కాంతిలాల్ అమృతియాను మోర్బీ నియోజకవర్గంలో బీజేపీ నిలిపింది. ఆయన 60,000 ఓట్ల ఆధిక్యంతో కాంగ్రెస్ అభ్యర్థి జయంతిలాల్ పటేల్ మీద గెలిచారు.

## దేశం దృష్టిని ఆకర్షించిన రాంపూర్

గుజరాత్‌లో బీజేపీ ఏడో పర్యాయం అధికారం చేపట్టడం ఒక రికార్డు. అలాగే ఉత్తరప్రదేశ్‌లో రాంపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఏడు దశాబ్దాల తరువాత ఒక హిందూ అభ్యర్థి గెలుపొందడం అసాధారణ విషయం. అక్కడ తాజాగా జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ అఖండ విజయం సాధించడం కూడా దేశం దృష్టిని ఆకర్షించింది. ఇది పేరుకే రాంపూర్. ఏనాడూ హిందూ ప్రజా ప్రతినిధిని చూడలేదు. ఈ నియోజకవర్గంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ముస్లిం అభ్యర్థులే గెలుపొందుతూ ఉండడం విశేషం. ఇక్కడ 51 శాతం ముస్లింలే. సిట్టింగ్ ఎమ్మెల్యే, సమాజ్‌వాదీ పార్టీ 'ముస్లిం ఫేస్' ఆజంఖాన్ ఏకంగా పదిసార్లు ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నిజానికి ఇతడు సమాజ్‌వాదీ పార్టీకే కాదు, ఉత్తరప్రదేశ్‌లో నేర పూరిత రాజకీయాలకి కూడా ఫేస్ వంటివాడే. దాదాపు 80 కేసులు ఎదుర్కొంటున్నాడు. అలాగే మతోన్మాదం జీర్ణించుకున్నవాడు కూడా. హిందువుల మీద ద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన కేసులో మూడేళ్లు జైలు శిక్ష కూడా పడింది. క్రిమినల్ కేసులు, అరెస్టు తదితర కారణాలతో ఆజాంఖాన్ పదవి రద్దయింది. దీనితో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇప్పుడు సమాజ్‌వాది పార్టీ తరపున ఆజంఖాన్ సన్నిహితుడు అసీమ్ రజా బరిలో ఉండగా, బీజేపీ అభ్యర్థిగా ఆకాశ్ సక్సేనా నిలిచారు. ఆయన 33,000 భారీ ఆధిక్యంతో సమాజ్‌వాదీ అభ్యర్థిని ఓడించారు. సక్సేనా మీద ఎలాంటి కేసులు లేవు. ఇక్కడ నుంచి పోటీ చేయడం ఇదే మొదటిసారి. ఇలాంటి ప్రజా ప్రాతినిధ్యాలు ఇప్పటికీ ఈ దేశంలో ఉన్నాయి. ఏడ దశాబ్దాలుగా అక్కడ ముస్లింలే అభ్యర్థులుగా గెలుస్తుంటే, హిందువుల పరిస్థితి ఏమిటి?


సక్సేనా


హిమాచల్ ప్రదేశ్ ఓటర్లు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఈ విజయం ఆ పార్టీకి ప్రత్యేకం. నైతికబలాన్ని అందించే సందర్భం. ఎన్నికలలో గెలుపు, ఓటములు సహజమే అయినా, గెలుపు అలవాటుగా మారిన వాళ్లకు, అరుదుగా దాన్ని దక్కించుకునే వాళ్లకు దానిని ఆస్వాదించడంలో తేడా ఉంటుంది. విజయం అలవాటైన వారికి, అప్పుడప్పుడు ఎదురయ్యే వైఫల్యం పూర్తిగా కుంగిపోయేలా చేయదు. అదే సమయంలో ఏళ్ల తరబడి పరాజయాలు తరుముతున్నప్పుడు నాయకులు, కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం, నైతిక స్థైర్యం సన్నగిల్లుతాయి. సహజంగా ఏ పార్టీ అయినా బలహీనపడుతుంది. అలాంటి పరిస్థితుల్లో వచ్చే విజయం మెరుపులా నైరాశ్యాన్ని తరిమేస్తుంది. యంత్రాంగంలో జవజీవాలు నింపుతుంది. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఇప్పుడు ఆ ఆనందాన్ని అనుభవంలోకి తెచ్చుకుంది. దేశవ్యాప్తంగా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.



# ఓట్ల తేడా.. ఒక్క శాతం లోపే..

గత నాలుగేళ్లుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నో పరాజయాలను ఎదుర్కొంది. 2018లో రాజస్తాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో గెలిచిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ తన ఉనికిని చాటుకోలేదు. పంజాబ్‌లో అధికారాన్ని కోల్పోయింది. తను సవాలు విసరగలిగే స్థాయిలో ఉండే ఉత్తరాఖండ్, అసోంలలోనూ ప్రతికూల ఫలితాలే వచ్చాయి. మరోవైపు మోదీ నాయకత్వంలో బీజేపీ విజయాలతో తన జైత్ర యాత్రను కొనసాగిస్తోంది. బలమైన కేంద్ర నాయకత్వం, వ్యవస్థాగత యంత్రాంగం, పటిష్టమైన కార్యాచరణ ఆ పార్టీకి పెట్టని కోటలు. అలాంటప్పుడు హిమాచల్ ప్రదేశ్ ఎలా చేజారింది? అందులోనూ అది బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్వరాష్ట్ర మైనప్పుడు? ఈ విషయాన్ని పార్టీ లోతుగా సమీక్షించు కోవాలి. హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ పాలిత మూడో రాష్ట్రమైంది.

ఒకసారి ఒక పార్టీని గెలిపిస్తే, తదుపరి ఎన్నికల్లో మరో పార్టీకి అధికారం అప్పచెప్పటం ఇక్కడ రివాజు. మూడు దశాబ్దాలుగా బీజేపీ, కాంగ్రెస్ చెరో దఫా అధికారాన్ని పంచుకుంటూ వస్తున్నాయి. ఈసారి కాంగ్రెస్ వంతు వచ్చింది. 68 స్థానాలున్న హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 40, బీజేపీకి 25, ఇతరులకు 3 స్థానాలు దక్కాయి. ఓటు షేరు విషయానికొస్తే.. కాంగ్రెస్, బీజేపీ మధ్య పెద్దగా తేడా లేదు. కాంగ్రెస్‌కి 43.9 శాతం, బీజేపీకి 43 శాతం ఓట్లు లభించాయి. ఇతరులకు 13.1 శాతం దక్కాయి. గత ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్‌కు 19 సీట్లు పెరిగితే, బీజేపీకి ఆ మేరకు తగ్గాయి. 2017తో పోలిస్తే ఎక్కువ మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.




డాక్టర్ పార్థసారథి చిరువోలు
సీనియర్ జర్నలిస్ట్


**ఈ ఫలితాలు చెప్పేదేమిటి?**

ఇప్పుడు హిమాచల్ ప్రదేశ్‌లో లభించిన విజయం కాంగ్రెస్‌కు ఒక పాఠం. నాయకులు సమన్వయంతో కలిసికట్టుగా, పట్టుదలతో పనిచేస్తే బీజేపీని ఓడించటం అసాధ్యం కాదనే సత్యాన్ని అది చాటింది. కాంగ్రెస్ ప్రచారం మొత్తం స్థానిక అంశాలపైన (హైపర్ లోకలైజ్‌డ్ క్యాంపెయిన్) సాగింది. పాతపెన్షన్ స్కీం, యాపిల్-బెల్ట్ రైతుల సమస్యలు, నిరుద్యోగం అనే అంశాలకు పరిమిత మైంది. ప్రచార బాధ్యతలు తలకెత్తుకున్న ప్రియాంక కూడా స్థానిక నేతలకు మద్దతు ఇస్తూ కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపుతూ ముందుకు సాగారు. బీజేపీ సిద్ధాంతాలపై ధాటిగా విరుచుకుపడింది లేదు. ఇక కాంగ్రెస్ అగ్రనేత రాహులయితే, ఎన్నికలనేవి పరిగణనలోకి తీసుకోవలసినంత తీవ్రమైన విషయం కాదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. పంజాబ్ ఎన్నికల్లో వైఫల్యం తర్వాత 'భారత్ జోడో యాత్ర' ప్రారంభించారు. బీజేపీని ఎదుర్కోవడం అనేది ఎన్నికల మార్గంలో కాదని, సిద్ధాంతాల విధానంలో అని ప్రవచిస్తున్నారు. దీని దారుణమైన ప్రభావం ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబిస్తోంది. గుజరాత్‌లో ప్రత్యర్థిని సవాలు చేసే స్థాయిలో ఉన్న పార్టీ కాస్తా చావుతప్పి కన్నులొట్ట పోయిన చందంగా రెండో స్థానంలోనే ఉన్నా కనీసం ప్రతిపక్ష స్థానాన్ని కూడా దక్కించుకోలేక పోయింది. (2017లో 41.4 శాతం ఓట్లు, 77 సీట్లు; ఇప్పుడు 27.3 శాతం ఓట్లు, 17 సీట్లు)


మరోవైపు కాంగ్రెస్ స్థానాన్ని ఆప్ ఆక్రమిస్తూ వస్తోంది. ఢిల్లీ, పంజాబ్‌లలో అది కాంగ్రెస్ నుంచి అధికారాన్ని గుంజుకుంది. గుజరాత్, గోవాలలో కాంగ్రెస్‌ను దెబ్బతీసింది. బీజేపీని ఎదిరించి నిలబడగల సత్తా ఉన్న ప్రతిపక్షం తమదేనని చాటు కోవటానికి ఉవ్విళ్లూరుతోంది. దీనిని ఎదుర్కోవ టానికి కాంగ్రెస్ నుంచి తగిన సన్నద్ధత కనిపించటం లేదు. 2023లో ఎన్నికలు జరిగే.. రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్‌లలో అది అధికారంలో ఉంది. కర్ణాటక, మధ్యప్రదేశ్‌లలో ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. పరిస్థితి ఇలాగే ఉంటే, 2024 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీని ఎదుర్కోవటం ఆ పార్టీకి అంత సులువు కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**కాంగ్రెస్‌కు కలిసొచ్చిన అంశాలేమిటి?**

హిమాచల్‌లో బీజేపీ, కాంగ్రెస్.. రెండింటిలో గ్రూప్ తగాదాలున్నా, ఈసారి వాటివల్ల నష్ట

పోయింది బీజేపీనే. కాంగ్రెస్ సిట్టింగ్‌లందరికీ టిక్కెట్లు ఇచ్చింది. బీజేపీ 44 మందిలో 11 మందిని తప్పించి కొత్త వారికి ఇచ్చింది. దీంతో టిక్కెట్లు దక్కని వారు పోటీలో ఉండిపోయారు. స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ రెబెల్ నాయకులతో మాట్లాడవలసి వచ్చిందంటే, పరిస్థితి ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. కేవలం బీజేపీ తిరుగుబాటు అభ్యర్థుల వల్లనే కాంగ్రెస్ 12 చోట్ల విజయం సాధించిందని ఆ పార్టీ నేతలే అంచనా వేస్తున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జైరాం ఠాకూర్‌ల మధ్య సమన్వయం లోపం మరో ముఖ్యమైన అంశం. జైరాం ఠాకూర్ రికార్డు స్థాయిలో మెజార్టీని సాధించినా ప్రయోజనం లేకుండా పోయింది. ఏడుగురు మంత్రులు ఓటమి పాలయ్యారు. హిమాచల్ ప్రదేశ్‌లో విజయంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ, 'ఇది కాంగ్రెస్ అనుకూలంగా పడిన ఓటు కాదు. బీజేపీకి వ్యతిరేకంగా పడిన ఓటు' అని వ్యాఖ్యానించారు. పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని, ఏడో పే కమిషన్‌లో బకాయిలను అందిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రభుత్వ ఉద్యోగుల్లో సానుకూల ఫలితాన్నిచ్చింది. రాష్ట్రంలో రెండు లక్షల 50 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. మొత్తం ఓటర్లలో వారిది నాలుగు శాతం. పాత పెన్షన్ విధానంలో ఉద్యోగుల బాధ్యత అంతా ప్రభుత్వమే చూసుకుంటే, కొత్త పథకంలో ప్రభుత్వం, ఉద్యోగులు ఇద్దరి భాగస్వామ్యం ఉంటుంది.

భారత ఆర్మీలోకి ఎక్కువ మందిని పంపే రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ స్కీం పైన తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమైంది. భారీ స్థాయిలో ఆందోళనలు ఇక్కడ చోటుచేసుకున్నాయి. అది ఎన్నికల సమయంలో బీజేపీకి వ్యతిరేకంగా మారింది. ప్రతి ఎన్నికల్లో యాపిల్ రైతుల పాత్ర కీలకం. దాదాపు 17 అసెంబ్లీ స్థానాలున్న ప్రాంతాన్ని 'యాపిల్ బెల్ట్'గా వ్యవహరిస్తారు. రాష్ట్ర జీడీపీలో 13.5 శాతం, అంటే.. దాదాపు ఆరువేల కోట్లు యాపిల్ వాణిజ్యం ద్వారానే లభిస్తుంది. ఈ ఏడాది ఇరాన్ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున యాపిళ్లను దిగుమతి చేసుకోవటం వల్ల రాష్ట్రంలో ధరలు గణనీయంగా పడిపోయాయి. యాపిల్ కార్టన్ బాక్స్‌లు, కార్డ్ బోర్డులపైన ప్రభుత్వం విధించిన 18 శాతం జీఎస్టీ రైతులకు భారంగా మారింది. ఉద్యానవన శాఖ ద్వారా అందించే రసాయనాల సబ్సిడీని ఇవ్వటం మానేసింది. ఎన్ని ఆందోళనలు చేసినా ప్రభుత్వం యాపిల్ రైతుల గోడును పట్టించుకోలేదు. విదేశీ యాపిళ్లపైన నిషేధం విధించాలని, ప్యాకేజింగు మేటీరియల్‌పై జీఎస్టీ తగ్గించాలని, కశ్మీర్‌తో సమానంగా కనీసం అమ్మకం ధర అందించాలన్న వారి డిమాండ్లను పెడచెవిన



పెట్టింది. ఫలితంగా కాంగ్రెస్‌కు ఈ ప్రాంతంలో 12 స్థానాలు దక్కాయి.

ఇక కాంగ్రెస్ ప్రకటించిన మహిళలకు రూ. 1500, గ్యాస్ సిలిండర్ పైన రూ. 500 సబ్సిడీ ఇవ్వటం అనేది మహిళా ఓటర్లపైన సానుకూలమైన ప్రభావం చూపింది. 68 అసెంబ్లీ స్థానాల్లో, 42 చోట్ల పురుషుల కంటే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. వీరంతా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. ఎన్నికల ఫలితాలను తల్లకిందులు చేయగల స్థితి ఇక్కడున్న కాంగ్రా రీజియన్‌కు ఉంది. ఈ ప్రాంతం 15 మందిని అసెంబ్లీకి పంపుతుంది. 2017లో కేవలం మూడు సీట్లు సాధించిన కాంగ్రెస్ ఈసారి ఈ ప్రాంతంలో పది సీట్లు సాధించింది. బీజేపీ నాలుగు స్థానాలకు పరిమితమైంది. ఇక్కడ నుంచి పోటీ చేసిన ఇద్దరు మంత్రులూ ఓటమి పాలయ్యారు.

కాంగ్రెస్ ప్రచారంలో పూర్తిగా స్థానిక అంశాల పైన దృష్టి కేంద్రీకరిస్తే, ఎప్పటి మాదిరిగానే బీజేపీ జాతీయ స్థాయి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చింది. 'డబుల్ ఇంజన్ సర్కార్' అన్న నినాదం ప్రజల్లోకి అంతగా వెళ్లలేదు. 'హిమాచల్ ప్రదేశ్ చరిత్రను తిరగరాస్తాం. ఈసారి కూడా మేం అధికారాన్ని అందుకుంటాం' అని నేతలు ప్రచారం చేశారు. బీజేపీ హిందుత్వ నినాదానికి వ్యతిరేకంగా 'హిమాచల్.. హిమాచలియత్ ఔర్ హమ్' అనే స్థానిక నినాదాన్ని కాంగ్రెస్ అందిపుచ్చుకుంది. 'చాలా చోట్ల బీజేపీ అభ్యర్థులు స్వల్ప మెజార్టీతో ఓటమి పాలయ్యారు. కానీ ఓటర్లకు మా అభిప్రాయాలను సక్రమంగా చెప్పుకోలేకపోయాం. రెబెల్స్ వల్ల కూడా మాకు నష్టం సంభవించింది' అని మాజీ ముఖ్యమంత్రి జైరాం ఠాకూర్ పరిస్థితిని వివరించారు.

**కొత్త ముఖ్యమంత్రిగా సుఖ్విందర్ సింగ్**

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి కోసం ప్రతిభాసింగ్, సుఖ్విందర్‌సింగ్, ముకేశ్ అగ్నిహోత్రి ప్రధానంగా పోటీపడ్డారు. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ భార్య ప్రతిభాసింగ్ ప్రస్తుతం ఎంపీగా ఉన్నారు. వీరభద్ర సింగ్‌కు మంచి పేరుంది. ఆరు సార్లు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన ఆయనను అందరూ రాజాసాహెబ్ అని పిలుస్తారు. 2017లో బీజేపీ విజయం సాధించటంతో ఆయన స్థానంలో జైరాం ఠాకూర్ ముఖ్యమంత్రి అయ్యారు. ఈ ఏడాది జులైలో వీరభద్రసింగ్ కన్నుమూశారు. దాంతో ఆయన భార్య ప్రతిభా సింగ్‌కు అవకాశం లభించవచ్చన్న ప్రచారం సాగింది. ఇక సుఖ్విందర్ సింగ్ రాష్ట్ర పీసీసీ మాజీ అధ్యక్షుడు. హమీద్పూర్ జిల్లా నాదౌన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వృత్తిరీత్యా న్యాయవాది. సిమ్లాలోని హిమాచల్ ప్రదేశ్ యూనివర్సిటీలో చదువుతూ సామాజిక కార్యకర్తగా ఎదిగారు. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూకి 1980లో రాష్ట్ర అధ్యక్షునిగా వ్యవహరించారు. 2000లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. 2019 నుంచి ప్రతిభాసింగ్ వచ్చే వరకూ పీసీసీ చీఫ్ బాధ్యతలు చేపట్టారు. ఇక ముఖేశ్ అగ్నిహోత్రి మొన్నటి వరకూ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా వ్యవహరించిన అనుభవం ఉంది.

వీరభద్రసింగ్ కుటుంబ ప్రభావం నుంచి పార్టీని తప్పించాలని కాంగ్రెస్ అధిష్టానం యోచించింది. అందుకే సుఖ్విందర్ సింగ్‌ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టి, ముకేశ్ అగ్నిహోత్రికి ఉపముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. ప్రతిభాసింగ్ కుమారుడు, సిమ్లా ఎమ్మెల్యే విక్రమాదిత్య సింగ్‌కు మంత్రిగా అవకాశం ఇస్తామని నచ్చచెప్పి ఆమెను దారిలోకి తెచ్చుకున్నారు. ఆమె హుందాగా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరై రాహుల్ అభినందనలు అందుకున్నారు. రాబోయే రోజుల సంగతేమోగానీ, ప్రస్తుతానికి పార్టీలో అసమ్మతి ప్రభావం ఉండక పోవచ్చని అంచనా వేస్తున్నారు. ★



రాజేంద్ర

# ఢిల్లీ మేయర్ ఎవరు?

ఇటీవల జరిగిన ఢిల్లీ నగర పాలక సంస్థ ఎన్నికల్లో అధికార బీజేపీ పోరాడి ఓడిపోయిందని చెప్పవచ్చు. పోలింగ్ అనంతరం వెల్లడైన ఎగ్జిట్ పోల్ ఫలితాలు బీజేపీని మరీ తక్కువగా అంచనా వేశాయి. పార్టీ ఘోరంగా విఫలమవుతుందని అవి అంచనా వేశాయి. కానీ ఫలితాలు అందుకు భిన్నంగా వచ్చిన విషయాన్ని గమనించాలి. దీనిని బట్టి ప్రచార, ప్రసార మాధ్యమాలు బీజేపీ పట్ల ఎంత గుడ్డి వ్యతిరేకతను ప్రదర్శించాయో అర్థమవుతుంది.

మొత్తం 250 సీట్లు గల ఢిల్లీ నగర పాలక సంస్థకు జరిగిన ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ 134 సీట్లతో సంపూర్ణ మెజార్టీ సాధించింది. నిన్నటి దాకా అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ 104 సీట్లు కైవసం చేసుకుంది. హస్తం పార్టీ 9, స్వతంత్రులు 3 సీట్లు గెలుచుకున్నారు. ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయిన మాట వాస్తవమే. కానీ ఆ పార్టీ గౌరవప్రదమైన సీట్లు సాధించింది. మెజార్టీకి 22 సీట్లే తగ్గాయి. కానీ బీజేపీ తుడిచిపెట్టుకుపోతుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఫలితాల అనంతరం బీజేపీ హుందాగా వ్యవహరించింది. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించి నగర ప్రగతికి దోహదపడతామని స్పష్టం చేసింది. ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ నగర బీజేపీ అధ్యక్షుడు ఆదేశ్ గుప్తా రాజీనామా చేశారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పటేల్‌నగర్ నియోజక వర్గంలోని నాలుగు వార్డుల్లో పార్టీ ఓడిపోయింది.

ఎన్నికల ప్రకటన, ప్రచారం సందర్భంగా అధికార బీజేపీపై ఆప్ చేసిన ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయి. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలకు సమాంతరంగా ఢిల్లీ ఎన్నికలు ప్రకటించారని, తమను దెబ్బతీయడమే ఇందులోని ఆంతర్యమని ఆప్ ఆరోపించింది. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో తమ అధినేత కేజ్రీవాల్ బిజీగా ఉంటారని, ఇదే అదనుగా ఢిల్లీ ఎన్నికలు ప్రకటించారని పేర్కొంది. దీనివల్ల ఢిల్లీలో తమ అధినేత ప్రచారం చేసేందుకు అవకాశం ఉండదని అప్పట్లో పేర్కొంది. కానీ ఇది అహేతుక విమర్శన్నది కాస్తా ఆలోచిస్తే ఎవరికైనా అర్థమవుతుంది. కేజ్రీవాల్ మాదిరిగానే బీజేపీ నాయకులు కూడా గుజరాత్, హిమాచల్ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉంటారన్న విషయాన్ని ఉద్దేశపూర్వకంగానే విస్మరించింది ఆప్. అదే సమయంలో బీజేపీకి ఢిల్లీకన్నా గుజరాత్, హిమాచల్ ముఖ్యమన్న విషయాన్ని మరువరాదు. కానీ గుజరాత్, హిమాచల్ కన్నా ఆప్‌నకు ఢిల్లీ ముఖ్యమన్న విషయాన్ని విస్మరించ రాదు. వాస్తవాలు ఇలా ఉండగా ఏకపక్ష విమర్శలు, ఆరోపణలు చేయడం ఆప్‌కే చెల్లింది.

ఢిల్లీ నగర పాలక సంస్థ 1958లో ఏర్పాటైంది. 2012లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్ ఢిల్లీని మూడు కార్పొరేషన్లుగా విభజించారు. వాటిని ఈ ఏడాది విలీనం చేసి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీగా పునరుద్ధరించారు. గత పదిహేనేళ్లుగా ఢిల్లీ నగర పాలక సంస్థ బీజేపీ ఏలుబడిలో ఉంది. రాజధాని నగర ప్రగతికి అనేక కార్యక్రమాలు ఆ పార్టీ చేపట్టింది. వేలకోట్ల రూపాయలు వెచ్చించింది. నీటి వసతిని మెరుగుపరిచింది. నాలా వ్యవస్థను పకడ్బందీగా తీర్చిదిద్దింది. ప్రముఖ రహదారులతో పాటు మారుమూల బస్తీల రహదారులను బాగు చేసింది. విద్యుత్ సరఫరాను మెరుగుపరిచింది. అయినప్పటికీ మహానగరంలో ప్రజల అవసరాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. నగర జనాభా అంచనాలకు మించి ఏటేటా పెరిగిపోతోంది. పెరుగుతున్న ప్రజల అవసరాలను తీర్చడం నగర పాలక సంస్థకు శక్తికి మించిన పనిగా మారింది. ఇదే ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీపై ప్రభావం చూపిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఫలితాల అనంతరం బీజేపీపై ఆప్ చౌకబారు ఆరోపణలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేసింది. తమ కౌన్సిలర్లను ప్రలోభ పెట్టడానికి బీజేపీ బేరసారాలు చేస్తోందని ఆ పార్టీ అధినేత కేజ్రీవాల్ ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. తమ పార్టీ కౌన్సిలర్లను ఉద్దేశించి కేజ్రీవాల్ మాట్లాడుతూ ‘మిమ్మల్ని కొనడానికి బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఫోన్లు చేయడం ప్రారంభించారు. కొందరికి పది లక్షలు, మరికొందరికి 50 లక్షలు ఇస్తామని ఆశ చూపుతున్నారు. మీరు వారి ఉచ్చులో పడరని నాకు తెలుసు. కానీ వారి అసలు రంగును మీరు బయటపెట్టాలి. వారు ఫోన్లు చేసినప్పుడు రికార్డు చేయండి’ అని అన్నారు. సంపూర్ణ మెజార్టీ సాధించిన పార్టీ ఇలా బేలగా మాట్లాడటం తగదు. అధికారం కావాలంటే బీజేపీకి ఇంకా రెండు డజన్ల మంది కౌన్సిలర్లు అవసరం. అలాంటి ప్రయత్నాలకు పార్టీ ఆది నుంచి దూరంగా ఉంది. ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పూనావాలా ఆప్ ఆరోపణలను తిప్పికొట్టారు. కేజ్రీవాల్ ప్రతినిధి శిఖాగర్గ్ నాయకత్వంలోనే బేరసారాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అమ్ముడుపోయేందుకు ఎవరూ సిద్ధంగా లేరని, ఆప్ అలాంటి ప్రయత్నాలకు తెర దించాలని ఆయన సూచించారు. ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చినందున దానిని గౌరవించి మంచి పాలన అందించేందుకు, ఢిల్లీ ప్రగతికి దోహదపడాలని ఆయన కోరారు.

ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, దానిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన సూచించారు. వాస్తవానికి ఇలాంటి మాటలు గెలిచిన పార్టీ నుంచి రావాలి. అంతేతప్ప ఓడిపోయిన పార్టీ నుంచి కాదు. నిజానికి కేజ్రీవాల్ పార్టీనే ఇలాంటి ప్రయత్నాలు చేసి అభాసుపాలైంది. హస్తం పార్టీ నుంచి ఆప్‌లోకి చేరిన కొద్ది గంటలకే ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మెహదీ హసన్, ఇద్దరు మహిళా కౌన్సిలర్లు సబీలా బేగం, నాజియా ఖాతూన్ తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. చివరి వరకు తాము రాహుల్‌ను, కాంగ్రెస్‌ను వీడబోమని వారు స్పష్టం చేశారు. దీనిని బట్టి ఎవరు ప్రలోభ రాజకీయాలు చేస్తున్నది అర్థమవుతుంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



# అభివృద్ధికి కొండ

ఆ సంవత్సరం గుజరాత్‌లో ఘోర భూకంపం సంభవించింది. అది జరిగిన కొన్ని నెలలకు ఢిల్లీలో పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్న నరేంద్ర మోదీని బీజేపీ ఆయన స్వరాష్ట్రం గుజరాత్‌కు ముఖ్యమంత్రిగా పంపించింది. ఆ తరువాత భారత రాజకీయాలలో ఆయన భూకంపం సృష్టించారు. దాని ప్రకంపనలు ప్రపంచవ్యాప్తమయ్యాయంటే అతిశయోక్తి కాదు. మోదీ అభివృద్ధికి నమూనాగా, ప్రతీకగా మారారు. గుజరాత్ మోడల్ పేరుతో దేశంలో ఒక పంథా ఏర్పడింది. ఆయన అహమ్మదాబాద్ నుంచి ప్రధాని హోదాలో ఢిల్లీ వెళ్లే వరకు సాగిన యాత్ర చరిత్రాత్మకం. ఆయన ఢిల్లీ వెళ్లినా రాష్ట్రం ఆయన పథాన్ని వీడలేదు. అందుకు ప్రబల నిదర్శనం వరసగా ఏడోసారి కూడా అధికారం ఇచ్చింది. ఆయన హిందూత్వవాది అనేది జగమెరిగిన సత్యం. కానీ దానికి కనీవిని ఎరుగని రీతిలో సంక్షేమాన్ని జోడించారు. పురోగతికి మతకల్లోలాలు, అనిశ్చితికి ప్రబల శత్రువులని ఆయన నమ్మారు. వాటిని లేకుండా చూశారు. దీనికే మైనారిటీల అణచివేత అని విమర్శకులు పేరు పెట్టినా పట్టించుకోలేదు. పైగా మట్టిమీద ప్రేమను పెంచారు. సరికొత్త గుజరాత్‌ను నిర్మించారు. భౌగోళికంగా నవభారతాన్ని నిర్మించిన సర్దార్ పటేల్ విగ్రహాన్ని స్థాపించి తన గుజరాతీ వాదం ప్రాంతీయం కాదనీ, అది దేశం మొత్తం శ్రేయస్సును కోరుతుందని వెల్లడించగలిగారు. ఏ ప్రాంతం వృద్ధి చెందినా అది దేశానికే చెందుతుందని చాటారు.



ఆయన విమర్శలకు కుంగిపోరు. పొగడ్తలకు పొంగిపోరు. ఎన్ని ఆరోపణలు వచ్చినా వాటికి సమాధానం చెప్పే బాధ్యతను కాలానికి విడిచి పెడతారు. ఒకటి వాస్తవం. స్వతంత్ర భారత రాజకీయాలలో మోదీ ఎదుర్కొన్నంత ప్రతికూలత మరొక నేత ఎదుర్కొనలేదు. అదే సమయంలో ఆయన జాతి మొత్తానికి ఆమోదయోగ్యుడైన నాయకునిగా అవతరించడమూ తిరుగులేని సత్యం. మోదీ అంటే పురోగతి. మోదీ అంటే సాంస్కృతిక చిహ్నం. ఆధునిక ప్రపంచంలో నాయకత్వ సరళికి నమూనా.

అక్టోబర్ 1,2001న నరేంద్రమోదీ తొలిసారి గుజరాత్ ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆపై రాష్ట్రం ఆర్థికంగా చాలా వేగంగా పరుగులు పెట్టిందనేది తిరుగులేని వాస్తవం. మోదీ గుజరాత్ పగ్గాలు చేపట్టకముందే రాష్ట్రం 35% వరకు అభివృద్ధి సాధించిందనేదీ వాస్తవమే. 1960-90 మధ్యకాలంలో పారిశ్రామికంగా గుజరాత్ ఒక సుస్థిర స్థానంలో నిలిచింది. ఫార్మా స్యూటికల్స్, పెట్రోకెమి కల్స్, ఇంజినీరింగ్, టెక్స్‌టైల్స్, రసాయనాలు, డెయిరీ, సిమెంట్, సిరామిక్స్, రత్నాలు, ఆభరణాలు తదితర రంగాల్లో బాగా అభివృద్ధి సాధించింది. సరళీకృత ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టిన తర్వాత 1994-2002 మధ్యకాలంలో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి 14%ను అందుకుంది! ఎంతటి సమృద్ధ రాష్ట్రమైనా, సమర్థ నాయకత్వం లేకపోతే పురోభివృద్ధి మందగించడమే కాదు, తిరోగమనంలో పయనించే అవకాశాలు కూడా ఉంటాయి. అప్పటి ముఖ్యమంత్రి కేశూభాయ్ పటేల్ ఆరోగ్యం దెబ్బతినడంతో 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన నరేంద్రమోదీ రాష్ట్రానికి సమర్థ నాయకత్వం అందించారు. నిజానికి మొట్టమొదటిసారి గుజరాత్‌కు సారథ్యం వహించే సమయానికి నరేంద్రమోదీకి ఏవిధమైన పాలనానుభవం లేదు. తర్వాతి కాలంలో నిర్వహించిన అనేక సర్వేలు, దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రిగా పేర్కొనడం ఆయనలోని నిబద్ధత, పాలనా దక్షతకు నిదర్శనం.

**శ్రమయేవ జయతే**

ఏ పారిశ్రామికవేత్త అయినా పెట్టుబడులు పెట్టడానికి ముందుగా దృష్టి పెట్టేది గుజరాత్‌పైనే. రాష్ట్రం నేడు పారిశ్రామిక హబ్‌గా రూపొందడమే అందుకు కారణం. అందుకు నరేంద్రమోదీ ఎంతో శ్రమించి తీసుకున్న చర్యలు రాష్ట్రాన్ని ఈ స్థాయికి తెచ్చాయని వేరే చెప్పాల్సిన అవసరంలేదు. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్, సామాజిక కార్యకర్తలు టాటా నానో ప్రాజెక్టును పశ్చిమ బెంగాల్ నుంచి వెళ్లగొట్టినప్పుడు, ఆ ప్రాజెక్టుకు ఆహ్వానం పలికింది నరేంద్రమోదీ నేతృత్వంలోని గుజరాత్ మాత్రమే. రాష్ట్రంలో ఈ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు అవసరమైన అనుమతులు ఇతర



# గుర్తు గుజరాత్

విధివిధానాలను కేవలం మూడురోజుల్లోనే పూర్తి చేసిన ఘనత అప్పటి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వానిది! ప్రైవేటు పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా నరేంద్ర మోదీ నిబంధనలను సరళీకరించడంతో ఎంటర్‌ప్రెన్యూర్లు, పారిశ్రామికవేత్తల దృష్టి ఒక్కసారిగా గుజరాత్ వైపు మళ్లింది. మోదీ తమకు మంచి ప్రోత్సాకుడని, ఏవిధమైన అడ్డంకులు ఉండవన్న విశ్వాసం కలగడంతో, తమ వ్యాపార విస్తరణకు ఎటువంటి ఢోకా ఉండబోదన్న దృఢ నిర్ణయానికి వచ్చారు. గుజరాత్‌లో మోదీ అనుసరించిన పారిశ్రామిక పెట్టుబడుల అనుకూల విధానాలే వ్యాపార దిగ్గజాలు అనీల్ అంబానీ, సునీల్ మిత్తల్‌లు, వైబ్రెంట్ గుజరాత్ సందర్భంగా 2014 ప్రధానమంత్రి అభ్యర్థిగా నరేంద్రమోదీ పేరును ముందుకు తీసుకొని రావడానికి ప్రధాన కారణం.

2002 నాటి గోధ్రా అల్లర్లు గుజరాత్ ప్రాభవానికి ఏవిధమైన అడ్డంకి కాలేదు. సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం ఆయనకు క్లీన్ చీట్ ఇవ్వడంతో ఈ అల్లర్లకు ప్రధాన కారకుడంటూ మోదీపై చేసిన ఆరోపణలన్నీ అబద్ధమన్న సంగతి స్పష్టమైంది. 2014కు ముందు ఐదేళ్ల కాలంలో పెట్టుబడుల మొత్తం, సంఖ్యాపరంగా పరిశీలిస్తే దేశంలోని మిగిలిన రాష్ట్రాలన్నింటి కంటే గుజరాత్ మాత్రమే అగ్రస్థానంలో ఉన్నదని అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ నిర్వహించిన ఒక సర్వేలో స్పష్టం చేసింది. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ టేపిజం, బ్యూరోక్రసీ భారం తొలగిపోయి, గుజరాత్ వ్యాపారులకు ఆకర్షణ కేంద్రంగా మారిపోయింది. ముఖ్యంగా నరేంద్రమోదీ ప్రభుత్వం నిర్వహించిన ద్వైవార్షిక సదస్సులు ఇందుకు బాగా దోహదం చేశాయనే చెప్పాలి. గుజరాత్‌లో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఈ సదస్సులను 2003, 2005, 2007, 2009ల్లో నిర్వహించి గుజరాత్‌ను పెట్టుబడుల లక్ష్యంగా మలచారు. 2011లో వైబ్రెంట్ గుజరాత్ సదస్సుకు హాజరైన పెట్టుబడిదార్లపై అప్పటి యుపీఏ-2 ప్రభుత్వం ఆదాయపు పన్ను విచారణల పేరుతో



భయపెట్టడానికి యత్నించినా 2013లో జరిగిన వైబ్రెంట్ గుజరాత్ సదస్సులో పాల్గొనే పెట్టుబడిదార్ల సంఖ్య పెరగడం గమనార్హం. ఇదే నరేంద్రమోదీ నేతృత్వంలో చివరి ద్వివార్షిక సమావేశం. ఈ సందర్భంగా గుజరాత్‌ను పారిశ్రా మిక కేంద్రంగా మలిచేందుకు మోదీ చేస్తున్న కృషిని ముఖేష్ అంబానీ, రతన్ టాటాలు స్వయంగా ప్రశంసించారు లంచగొండితనం లేకుండా కఠిన చర్యలు, పరిశ్రమలకు వివాద రహిత భూముల కేటాయింపు, రెడ్ టేపిజంను అరికట్టడం వంటి మోదీ అమలు చేసిన విధానాలు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా మరింత ముందుకు తీసుకెళ్లాయని పారిశ్రామికవేత్తల అభిప్రాయం. కెనడా, జపాన్ దేశాలు 2013 వైబ్రెంట్ గుజరాత్ సదస్సులో పాల్గొనడం ఇక్కడ ముఖ్యంగా చెప్పుకోదగ్గ అంశం. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, వాణిజ్యవేత్తలు భవిష్యత్తులో తమ పెట్టుబడులకు సంబంధించిన బ్లూప్రింట్‌లు రూపొందించు కోవడానికి ఈ సదస్సు ఎంతో దోహదం చేసింది. ఈ విజయాన్ని చూసిన, దేశంలోని మిగిలిన రాష్ట్రాలు కూడా పెట్టుబడులను ఆహ్వానించడానికి వైబ్రెంట్ గుజరాత్ మార్గాన్నే ఎంచుకోవడం గమనార్హం. మోదీలోని వ్యాపార దృక్పథం, కార్యనిర్వాహక సామర్థ్యం, దూరదృష్టి, గుజరాత్‌ను ముందంజలో నిలపడానికి ఎంతగానో దోహదం చేశాయి. ఒడిశాతో పోల్చినప్పుడు గుజరాత్‌లో ప్రకృతివనరులు పరిమితం. వనరులు అధికంగా ఉన్న ప్రాంతాలపైనే విదేశీ పెట్టుబడిదార్ల దృష్టి ఉండటం సహజం. దీన్ని గమనించిన మోదీ, ఉన్న అతికొద్ది వనరులను పెట్టుబడులను ఆకర్షించడానికి మలచడంలో కృతకృత్యులు కావడం ఆయనలో దాగివున్న వ్యాపార దక్షతకు నిదర్శనం.

**మోదీ అమలు పరచిన పథకాలు**

**సుజలాం సుఫలాం**: నీటి పంపిణీకి సంబంధించిన సమగ్ర పథకం. రాష్ట్రంలో నీటి సంరక్షణ, జాగ్రత్తగా వినియోగించుకోవడానికి సంబంధించినది.

**చిరంజీవి యోజన**: శిశుమరణాల రేటును తగ్గించేందుకు ఉద్దేశించిన పథకం.

**కృషిమహోత్సవ్**: వ్యవసాయ సంస్కరణలకు అవసరమైన పరిశోధన, అభివృద్ధి.

**పంచామృత యోజన**: రాష్ట్ర సమగ్రాభివృద్ధికోసం చేపట్టిన ఐదు సూత్రాల కార్యక్రమం.

**బేటీ బచావో**: బాలికా భ్రూణహత్యలను నిరోధించేందుకు ఉద్దేశించిన పథకం ఇది. ముఖ్యంగా రాష్ట్రంలో ఆరోగ్యకరమైన లింగ నిష్పత్తి లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేసింది.

**కర్మయోగి అభియాన్**: ప్రభుత్వ ఉద్యోగులకు విస్తృత స్థాయిలో శిక్షణ ఇచ్చే కార్యక్రమం.

**బాలభోగ్ యోజన**: ఇది మధ్యాహ్న భోజన పథకం వంటిదే. నిరుపేద కుటుంబాలకు చెందిన బాలబాలికలు బడులకు వెళ్లేందుకు ప్రోత్సహించేందుకు ఉద్దేశించినది.

**మాతృవందన**: ప్రత్యుత్పత్తి, శిశు ఆరోగ్య పథకం కింద వైద్య సదుపాయాలు కల్పించే పథకం.

**కన్యా కేలవాణి యోజన**: స్త్రీలలో అక్షరాస్యతను పెంపొందించేందుకు, విద్యా విషయంగా వారు మరింత ముందుకు వెళ్లేవిధంగా ప్రోత్సహించడానికి ఉద్దేశించిన పథకం.

**జ్యోతిర్గ్రామ్ యోజన**: గ్రామీణ విద్యుదీకరణకు సంబంధించిన పథకం.

**సమస్యల స్వాగతం**


మోదీ మొట్టమొదటిసారి 2001లో ముఖ్యమంత్రి పదవి చేపట్టిననాటికి రాష్ట్రం ప్రకృతి విపత్తులతో సతమతమవుతోంది. అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు సర్వసాధారణమయ్యాయి. అన్నింటికీ మించి 2001, జనవరిలో భుజ్‌లో సంభవించిన భూకంపం కారణంగా నిరాశ్రయులైన వేలాది మంది అప్పటికి ఇంకా తాత్కాలిక శిబిరాల్లోనే తలదాచు




కుంటున్నారు. దీనికితోడు రాష్ట్రంలో నీటికరువు, మౌలిక సదుపాయాల లేమి, పెట్టుబడులు తగ్గిపోవడం... ఇవీ నాడు నెలకొన్న పరిస్థితులు. ఈ పరిస్థితులను గమనించిన మోదీ, ముందుగా పాలనా వ్యవస్థను ప్రక్షాళన చేశారు. ప్రజలకు పునరావాసం, విస్తృత ప్రాతిపదికన మౌలిక సదుపాయాల కల్పనకు ఉపక్రమించారు. అంతేకాదు గుజరాత్ ప్రజల్లో సంప్రదాయికంగా ఉండే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడం, వాణిజ్య వాతావరణాన్ని మళ్లీ కల్పించడం ఆయన ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకున్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఆయన 'పంచామృతాల'ను ముందుకు తెచ్చారు. అవి వరుసగా 1. **జలశక్తి:** జలవనరుల పరిరక్షణ, 2. **జ్ఞానశక్తి:** నాణ్యమైన విద్య, 3. **జనశక్తి:** మానవ వనరుల అభివృద్ధి, 4. **ఉర్జా శక్తి:** ఇంధన వనరులకు ప్రాధాన్యం, 5. **రక్షాశక్తి:** రాష్ట్ర ప్రజల భద్రత.

## కనిష్టస్థాయికి నిరుద్యోగ సమస్య

2009-10లో విడుదల చేసిన ఎన్ఎస్ఎస్ఓ నివేదిక, గుజరాత్‌లో నిరుద్యోగ సమస్య ఉన్నదనడం హాస్యాస్పదమని పేర్కొంది. 2012లో లేబర్ బ్యూరో ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం గుజరాత్‌లో నిరుద్యోగ సమస్య 1% మాత్రమే. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇదే అత్యంత కనిష్ఠం. అదే జాతీయ స్థాయిలో నిరుద్యోగం 3.8% ఉన్నదని ఇదే నివేదిక వెల్లడించింది. రాష్ట్రంలో ఎంజీఎన్ఆర్ఈజీఏను సమర్థవంతంగా అమలు చేయడం గ్రామీణ ప్రాంతాల్లో అతి స్వల్ప నిరుద్యోగం నమోదు కావడానికి ప్రధాన కారణం. అంతేకాదు ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు అత్యధిక మహిళలకు ఉపాధి కల్పించిన రాష్ట్రం కూడా గుజరాత్ మాత్రమే! ప్రణాళికా సంఘం సర్వే ప్రకారం గుజరాత్‌లో పేదరికం 2004- 05లో 31.46% నుంచి 2009-10 నాటికి 23%కు పడిపోయింది. ఇదే కాలంలో రాష్ట్రంలో గ్రామీణ పేదరికం 39.1% నుంచి 26.7%కు పడిపోయింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం గట్టి కృషి కారణంగానే ఇది సాధ్యమైందన్న సత్యాన్ని గుర్తించాలి. అంతేకాదు చిన్నపిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడం, విద్యాపరమైన మౌలిక సదుపాయాల విస్తరణకు మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. బాలికా విద్యకు, మహిళల సాధికారత కోసం నరేంద్ర మోదీ మొట్టమొదటి ప్రాధాన్యమిచ్చారు. అంతేకాదు మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల రాష్ట్రంలో లింగ నిష్పత్తిలో వ్యత్యాసం గణనీయంగా తగ్గింది. కాన్పుకు ముందు, కాన్పు తర్వాత తల్లులు, నవజాత శిశువుల సంరక్షణ కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల, శిశు మరణాలు గణనీయంగా తగ్గిపోయాయి.



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

## గుజరాత్‌లో పారిశ్రామికాభివృద్ధి

దేశం మొత్తం మీద పారిశ్రామిక ఉత్పత్తుల్లో గుజరాత్ వాటా 16 శాతం. దేశంలోనే ప్రముఖ పరిశ్రమలున్న రాష్ట్రంగా గుజరాత్ పేరుపొందింది. 2001, అక్టోబర్‌లో మోదీ తొలిసారి ముఖ్యమంత్రిగా పగ్గాలు స్వీకరించిన తర్వాత, అంతకుముందుతో పోలిస్తే రాష్ట్రం ఆర్థికంగా చాలా వేగంగా పరుగులు పెట్టింది. ప్రణాళికా సంఘం గణాంకాల ప్రకారం 2001-10 మధ్యకాలంలో గుజరాత్ స్థూల రాష్ట్ర జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) సగటున 16%. అదే 1980-90 మధ్యకాలంలో ఇది 5.1% ఉండగా, 1991-98 మధ్యకాలంలో ఇది 8.2%గా నమోదైంది. 2012లో దేశంలోనే అత్యంత తక్కువ నిరుద్యోగులు ఉన్న రాష్ట్రంగా అగ్రస్థానంలో నిలిచింది. విదేశీ పెట్టుబడులకు గుజరాత్‌ను ముఖద్వారంగా మార్చాలన్న లక్ష్యంతో మోదీ పనిచేశారు. ఆయన కృషి ఫలితంగా 2009-10లో రాష్ట్రంలో తయారీ, విద్యుత్, నిర్మాణ, కమ్యూనికేషన్ రంగాలు అద్భుతమైన పనితీరు ప్రదర్శించాయి. 2015-16లో గుజరాత్ స్థూల రాష్ట్ర జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) 158.2 బిలియన్ డాలర్లు. 2004-05 నుంచి 2015-16 మధ్యకాలంలో వార్షికంగా జీఎస్‌డీపీ వృద్ధి రేటు 11.56%. 2017 నాటికి గుజరాత్ విద్యుత్ ఉత్పత్తిలో వ్యవస్థాపక సామర్థ్యం 30,298.11 మెగావాట్లు. గుజరాత్‌ను భారత పెట్రోలియం రాజధానిగా పరిగణిస్తారు. 2015 డిసెంబర్ నాటికి మనదేశంలో ముడిచమురు ఉత్పత్తిలో (భూమిపై) రెండోస్థానంలో ఉంది. 2016-17లో రాష్ట్రం 4.61 మిలియన్ టన్నుల ముడి పెట్రోలియంను ఉత్పత్తి చేసింది. ప్రపంచంలో అతిపెద్ద శుద్ధి చేసిన వజ్రాల ఉత్పత్తి కేంద్రం గుజరాత్. ప్రపంచంలో 72% శుద్ధి చేసిన వజ్రాలు ఇక్కడే ఉత్పత్తి అవుతాయి. డెనిమ్ (దృఢమైన కాటన్ ఫ్యాబ్రిక్) తయారీలో దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. 45 పోర్టులు, 18 దేశీయ విమానాశ్రయాలు కలిగిన గుజరాత్‌కు 2000-2017 మధ్యకాలంలో వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 17.01 బిలియన్ డాలర్లు. దేశం మొత్తంమీద ఎఫ్‌డీఐల్లో గుజరాత్ వాటా 4.97%. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ టేపిజంను అరికట్టిన కారణంగా గుజరాత్‌లో ప్రముఖ ఆటోమోటివ్ సంస్థలు తమ కేంద్రాలను నెలకొల్పాయి. వాటిల్లో సుజికీ మోటార్ గుజరాత్ (అహమ్మదాబాద్ సమీపంలోని హన్సాల్ పూర్), టాటా మోటార్స్, ఫోర్డ్ ఇండియా (సనంద్), ఎం.జి. మోటార్, హీరో మోటో కార్పొరేషన్, జె.సి.జి. (హలోల్), హోండా మోటార్స్, స్కూటర్స్ ఇండియా (విఠలపూర్) ముఖ్యమైనవి. మోదీ సమర్థ నాయకత్వం, దార్శకనిత కారణంగా గుజరాత్ తన సంపదను మరింత వృద్ధి చేసుకోగలిగింది.

## వ్యవసాయానికి పెద్దపీట

గుజరాత్ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రకారం 2000-2012 మధ్యకాలంలో మూడువేల గ్రామీణ రోడ్ల ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టింది. 2004-12 మధ్యకాలంలో రాష్ట్రంలో సగటున ప్రతి వ్యక్తికి విద్యుత్ లభ్యత 41% పెరిగింది. రేటింగ్ సంస్థ క్రిసిల్ ప్రకారం ఇదే కాలంలో రాష్ట్రంలో తయారీరంగం బాగా అభివృద్ధి చెందింది. గుజరాత్‌ను మోడల్‌గా రూపుదిద్దేందుకు మోదీ ప్రభుత్వం ప్రధానంగా నాలుగు అంశాలపై దృష్టి కేంద్రీకరించింది. 1. వ్యవసాయం, పరిశ్రమల రంగాల్లో సమూల మార్పులు తేవడం, 2. ఆరోగ్యం, విద్యారంగాల్లో ప్రైవేట్ సంస్థలకు భాగస్వామ్యం కల్పించడం, 3. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంత



సదుపాయాల కల్పన, 4. అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు చేరేలా పాలన వికేంద్రీకరణ. ముఖ్యంగా ప్రభుత్వం రోడ్లు, విద్యుత్, ప్రతి ఒక్కరికీ తాగు నీటి సదుపాయం కల్పనపై కొన్ని నిర్ణయాలు తీసుకుంది. ఇందులో ముఖ్యంగా పేర్కొనదగింది 'జ్యోతిర్గ్రామ్ యోజన'. 2006లో గుజరాత్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకానికి అయిన ఖర్చు రూ.2వేల కోట్లు. దీని ప్రకారం రాష్ట్రంలోని 18వేల గ్రామాల్లోని రైతులకు రోజుకు ఎనిమిది గంటల విద్యుత్ సదుపాయం, గృహాలకు 24×7 నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడం లక్ష్యం. ఇది 97శాతం గ్రామాలకు అందుబాటులోకి వచ్చింది. సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను ప్రభుత్వం అమలు చేసింది. రాష్ట్రంలో పెద్దఎత్తున చెక్‌డ్యామ్‌లు, పొలాల్లో కుంటల నిర్మాణం, కృషి మహోత్సవ్ (వ్యవసాయ ఉత్సవాలు) వంటివి చేపట్టారు. ఇదే సమయంలో పంటల వైవిధ్యం, పాడి పరిశ్రమపై దృష్టి పెట్టింది. నీటిపారుదల రంగంలో నవకల్పనలకు ప్రాధాన్యం ఇచ్చింది. ముఖ్యంగా చెక్ డ్యామ్‌ల నిర్మాణం. దీని ఫలితంగా గుజరాత్‌లో వ్యవసాయం బాగా ఊపందుకొని 10.97% వృద్ధి నమోదు చేసింది. ఇందుకు వాలియా తహసిల్ ఒక ఉదాహరణ. రాష్ట్రంలోని ఉత్తర ప్రాంతానికే పరిమితమైన దానిమ్మ పంటను ఈ ప్రాంత రైతులు కూడా ఇప్పుడు పండిస్తున్నారు. దానిమ్మ ఏటా మూడుసార్లు కాపునకు వస్తుంది. ఈ ప్రాంతంలో బొప్పాయి, అరటి, చెరకు, సపోటా పంటలను విస్తారంగా పండిస్తారు. ఇప్పుడు వీటికి దానిమ్మ సాగు కూడా తోడైంది. పత్తి, పశుసంపద, గోధుమ, పండ్లు, కూరగాయలు వంటివి వృద్ధికి ప్రధానమన్న అంశాన్ని ప్రభుత్వం గుర్తించింది. దీంతో ఇప్పుడు వీటి ఉత్పత్తి, విలువ అనేక రెట్లు పెరగడం గమనార్హం. మోదీ ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల అప్పటి వరకు రాష్ట్రంలో రూ.9వేల కోట్లుగా ఉన్న వ్యవసాయ ఉత్పత్తి నాలుగింతలు పెరిగి రూ.34 వేల కోట్లకు చేరుకుంది. ఇదిలావుండగా 'ఈ-గ్రామ్ విశ్వగ్రామ్' ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని 18వేల గ్రామాలకు బ్రాడ్‌బ్యాండ్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. కన్యా కేవలాని పథకం కింద రాష్ట్రంలోని బాలికలందరికి విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషిచేసింది. వనబంధు కళ్యాణ్ (గిరిజన సంక్షేమం), సాగర్‌ఖేదు (తీరప్రాంతంలోని అమ్మకందార్ల అభివృద్ధి), గరీబ్ సమృద్ధి (నిరుపేదల అభ్యున్నతి) వంటి పథకాలు గుజరాత్‌లో ప్రస్తుతం అమల్లో ఉన్నాయి.

**వరించిన పురస్కారాలు**

మౌలిక సదుపాయాల కల్పనలో మోదీ ప్రైవేటు సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలని నిశ్చయించారు. మోదీ ప్రభుత్వం చేపట్టిన పోర్టులు, రైల్వేలు, రోడ్లు, ఎల్ఎన్‌జీ టెర్మినల్స్, గ్యాస్, నీటి సరఫరా ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా ప్రధాన చర్చాంశంగా మారాయి. జ్యోతిగ్రామ్, ఈవినింగ్ కోర్టులు, నదుల అనుసంధానం, స్వాగత్ ఆన్‌లైన్ కింద ప్రజల సమస్యల పరిష్కారం వంటివి మోదీ అమలుచేసిన ముఖ్యమైన వాటిల్లో కొన్ని. సమర్థ పాలనకు గుర్తుగా మోదీ ప్రభుత్వం దాదాపు 80 అవార్డులను గెలుచుకుంది. వీటిల్లో ఐక్యరాజ్య సమితి 'ససకవ' (UN Sasakawa award for disaster reduction) అవార్డు కూడా ఉండటం విశేషం. విపత్తును తగ్గించేందుకు తీసుకున్న చర్యలకు గుర్తింపుగా ఐక్యరాజ్య సమితి ఈ అవార్డును అందజేస్తుంది. దీంతో పాటు సమర్థ పాలనకు ఇచ్చే 'కాపమ్ గోల్డ్ అవార్డు', భూకంపం తర్వాత చేపట్టిన పునర్నిర్మాణ కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రపంచ బ్యాంకు "గ్రీన్ అవార్డు", యునెస్కో "ఆసియా పసిఫిక్ అవార్డు", సింగపూర్‌కు చెందిన గ్లోబల్ ఇంటర్‌పోలీస్ నుంచి అవార్డును మోదీ ప్రభుత్వం అందుకుంది.

**మోదీ ప్రస్థానం**

ఉత్తర గుజరాత్ ప్రాంతంలోని వాద్‌నగర్‌లో జన్మించిన మోదీ అక్కడే సెకండరీ స్థాయి విద్య వరకు పూర్తిచేశారు. స్కూల్ నుంచి వచ్చిన తర్వాత వాద్‌నగర్ రైల్వే స్టేషన్‌లో క్యాంటిన్ నడుపుతున్న తన తండ్రికి సహాయ పడేవారు. తన 8వ ఏట ఆర్ఎస్ఎస్‌లో చేరారు. 18వ ఏట యశోదా బెన్ చిమన్‌లాల్ మోదీని వివాహం చేసుకున్నా, వైవాహిక బంధాన్ని వదులు కొని, ఇంటినుంచి బయటకు వచ్చి రెండేళ్ల పాటు ఉత్తరభారత్‌లో విస్తృతంగా పర్యటించారు. వివిధ ప్రార్థనా స్థలాలను సందర్శించారు. 1971లో గుజరాత్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ పూర్తిస్థాయి కార్యకర్తగా చేరారు. 1975లో ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లిన నేతల్లో ఈయన కూడా ఒకరు. 1985లో ఆర్ఎస్ఎస్ ఆయనకు బీజేపీ బాధ్యతలు నిర్వర్తించాలని నిర్దేశించింది. 1988 నుంచి నరేంద్ర మోదీ బీజేపీ గుజరాత్ విభాగానికి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1995లో పార్టీ ఆయన్ను న్యూఢిల్లీలోని పార్టీ జాతీయ విభాగానికి కార్యదర్శిగా నియమించింది. 1998లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి పొంది 2001 వరకు కొనసాగారు. గుజరాత్ ముఖ్య మంత్రిగా పార్టీ ఆయన్ను ఎంపిక చేసింది. ఆయన జాతీయ యూనిట్ (ఢిల్లీ)లో పనిచేసినప్పుడు జమ్ము-కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు, హిమాచల్ ప్రదేశ్, హరియాణా వంటి సున్నితమైన రాష్ట్రాల బీజేపీ యూనిట్ల వ్యవహారాలను పర్య వేక్షించారు. వివిధ రాష్ట్రాల్లో పార్టీలో సమూల మార్పులు చేసి అభివృద్ధి చేయడంతో పార్టీలో మంచి పేరు సంపాదించారు. ఈ సమయంలోనే జాతీయ స్థాయి పార్టీ ప్రతినిధిగా వ్యవహరించడమే కాదు అవసరమైన పలు సందర్భాల్లో కీలక పాత్ర పోషించారు కూడా. పార్టీ నిర్దేశం మేరకు 2001లో గుజరాత్ పగ్గాలు చేపట్టిన నరేంద్రమోదీ, 2014 వరకు అదే పదవిలో కొనసాగారు. తర్వాత దేశ ప్రధాని పీఠాన్ని అధిష్టించారు.

నరేంద్రమోదీ గుజరాత్‌కు ఏం చేశారు? అన్న ప్రశ్నకు ఒక్కటే సమాధానం. నేటి గుజరాత్ విజయగాథ వెనుక ప్రధాన పాత్ర పోషించిన వ్యక్తి నరేంద్ర మోదీ మాత్రమే. మూడుసార్లు ఆయన గుజరాత్ పీఠాన్ని అధిష్టించారు. ఇన్నిసార్లు ఆయన అఖండ మెజారిటీతో విజయం సాధించారంటే, గుజరాత్ ప్రజల్లో ఆయన పట్ల తరగని విశ్వాసమే కారణమని వేరే చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన గుజరాత్ పారిశ్రామికాభివృద్ధికి మాత్రమే కాదు, అన్నిరంగాల్లో రాష్ట్రాభివృద్ధికి కృషిచేశారు. ఇంత జరిగినా గుజరాత్ అభివృద్ధి వెనుక "అల్లావుద్దీన్ అద్భుత దీపం" ఉందంటూ వాదించేవారెవరైనా ఉంటే వారి మానాన వారిని వదిలేయడమే ఉత్తమం.

**వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్**

# సీతజాడలో సంపాతి



సీతాన్వేషణలో శ్రీరామచంద్రుడికి సహకరించిన పక్షిజాలంలో జటాయువు సోదరుడు సంపాతి ఒకరు. సూర్యుడి రథసారథి రుణునికి సంపాతి, జటాయువు అని ఇద్దరు పుత్రులు. మహాబలవంతులైన ఈ పక్షిరాజ సోదరద్వయం ఒకరిని మించి ఒకరు బలశాలురు. సీతను అపహరించి లంకకు తీసుకు వెళుతున్న రావణుని ఎదిరించిన జటాయువు ఆతని కరవాలానికి బలై రెక్కలు కోల్పోయి కుప్పకూలి పోతుంది. సీతాపహరణం సమాచారాన్ని రామునికి తెలియచెప్పి సాయపడాలన్న తపనతో ఆ పక్షి ఆయన రాకకోసం కొనఊపిరితో నిరీక్షిస్తూంటుంది. చివరికి తాను అనుకున్న కార్యాన్ని సాధించి, రాముడి చేతులలో కన్నుమూస్తుంది.

సీతాన్వేషణలో విఫలమైన వానరులు అంగదుడి నాయకత్వంలో ఒక ప్రదేశానికి చేరి అన్నపానీయాలుమాని అసువులు బాయాలనుకుంటారు. అంగదుడు ఒక చోట దర్భలు పరిచి వాటి మీద పడుకుంటాడు. సరిగ్గా అప్పుడే సమీపంలోని కొండగుహ నుంచి భారంగా నడచివచ్చిన పక్షి తమను తీక్షణంగా చూడడాన్ని గమనించిన అతను, 'సీతాదేవి అచూకి తీయలేక విఫలమై శ్రీరాముడి కార్యాన్ని నెరవేర్చలేకపోయాం. రావణుడు చెరబట్టిన సీతాదేవికి మేలు చేయాలనుకున్న జటాయువుకు ఏం జరిగిందో తెలుసు కదా! ఇప్పుడు ఈ పక్షి వల్ల అలాంటి కీడే వాటిల్లబోతోంది' అని వానరులను ఉద్దేశించి అన్న మాటలను ఆలకించిన ఆ పక్షి (సంపాతి) మనసు చలించింది. 'నా తమ్ముడి పేరు ఎన్నాళ్లకు వినగలిగాను.! వాడు నాకు ప్రాణం కంటే మిన్న. మిక్కిలి బలశాలి. సుగుణాల రాశి. రావణునితో యుద్ధానికి కారణమేమిటి? నా సోదరుడు ఎలా మరణించాడు? ఈ వివరాలు చెబుతున్న నువ్వెవరు? రావణాసురుడికి, వాడికి యుద్ధం ఎందుకు జరిగింది? సూర్యకిరణాల వేడిమికి రెక్కలు కాలిపోయిన నేను కొండ దిగలేను. నన్ను మీ దగ్గరకు చేర్చుకోండి' అని అభ్యర్థించడంతో కొందరు వానరులు అలానే చేశారు. అప్పుడు అంగదుడు సంపాతితో జరిగినదంతా చెప్పి 'సీతమ్మ ఆచూకీ కోసం సుగ్రీవాజ్ఞ మేరకు దక్షిణ దిక్కు గాలించాం. అయినా ఆమె కనబడలేదు. కార్యం సాధించకుండా వెనుదిరగలేం. అందుకే ఆత్మాహత్యకు నిర్ణయించుకున్నాం. ఓ పక్షిరాజా! నేను చెప్పినదంతా విన్నావు కదా! రావణుడి ఆవాసం ఎక్కడో తెలిస్తే చెప్పగలవా?' అని అంగదుడు ప్రశ్నించగా, 'రావణాసురుడి విషయమే కాదు...ఆతను తీసుకుని వెళుతుంటే శరీరంపై గల

ఓం ఆధ్యాత్మికం

## ❄ 'మొక్క'బడి ❄

తెలుపు, ఎరుపురంగుల కలబోతతో గుత్తులుగుత్తులుగా పూసే అరుదైన తీగజాతి మొక్క రాధామనోహరం. నిజానికి తొలుత పువ్వులు తెల్లగా ఉంటాయి. ముదిరిన తరువాత ఎరుపు రంగులోకి మారిపోతాయి. పాదు చక్కగా పెరిగి వేసవి వెళ్లిన తరువాత నిండుగా గుబాళిస్తుంది. సాయంత్రం వేళల్లో వీటి సుగంధాలు చాలాదూరం వరకూ వ్యాపిస్తాయి. దీనిని రంగూన్‌మల్లి, రంగూన్ క్రీపర్ అని కూడా పిలుస్తారు. ఏదైనా చెట్టుకు దీని తీగలను అల్లిస్తే కంటికే కాదు..మనసుకు కూడా మనోహరంగా ఉంటుంది. ఒకప్పుడు ఇవి ఇంచుమించు పల్లెటూళ్లలో ప్రతి ఇంటిలోనూ ఉండేవి. వీటి పూలను గుత్తులు గుత్తులుగా దేవతాపటాలకు అలంకరించే వారు. ఇప్పటి తరానికి రాధా మనోహరం తీగను పరిచయం చేస్తే కృత్రిమమైన క్రోటన్ మొక్కల జోలికి వెళ్లరు. ఏళ్ల తరబడి పెరిగిన తరువాత కాయలు కాస్తుంది. ఈ పాదు అవశేషాలను ఆయుర్వేద వైద్యంలో చర్మ సంబంధ రోగాలకు ఉపయోగిస్తారు. ★



ఆభరణాలను ఒక్కొక్కటి వేరుచేస్తూ, 'రామా! లక్ష్మణా!' అని కన్నీటి పర్యంతమవుతున్న స్త్రీమూర్తిని కూడా చూశాను. ఆమె సీతాదేవి అని భావిస్తాను. ఇక్కడి నుంచి నూరామడల దూరంలో ద్వీపం వుంది. అదే రావణుడు ఉండే లంకాపురం. సముద్రాన్ని దాటే ఉపాయం వెతకండి. నా తమ్ముడికి సముద్రజలంతో తర్పణం వదలాలి కనుక నన్ను అక్కడికి దగ్గరికి తీసుకెళ్ళండి' అని కోరగా వానరవీరులు ఆతనికి సహకరించారు.

'దశరథ తనయులు రామలక్ష్మణులు తండ్రి మాట మేరకు వనవాసానికి వస్తారు. రామపత్ని జానకిని రావణాసురుడు అపహరిస్తాడు. రామదూతలైన వానరులు ఆమెను వెదకుతూ నీవు ఉండే ప్రదేశానికి వస్తారు. వారికి సీతాదేవి వృత్తాంతం తెలిపితే మాడిపోయిన రెక్కలు మళ్లీ మొలిచి నీకు మేలు జరుగుతుంది'

# సాయం

అని నిశాకరుడు అనే మునీశ్వరుడు చెప్పారు. అంతటి కీర్తి గల రామచంద్రుడిని చూడాలని ఆశగా ఉంది కాని, అంతకాలం బతక డానికి మనస్సంగీకరించడం లేదు. కాబట్టి దేహాన్ని వదులుతాను' అని చెప్పాడు సంపాతి. ఇలా చెబుతుండగానే సంపాతికి రెక్కలు మొలిచాయి. దాంతో సంతోషించిన సంపాతి, మునీశ్వరుడి మాట ఫలించినట్లే మీరు తలపెట్టిన సీతాన్వేషణ కూడ ఫలవంతమవు తుందంటూ వానరవీరుల ఆజ్ఞతో సెలవు తీసుకున్నాడు. ★




❄ తాత్వికత ❄

# నీకు నువ్వే ఆలోచించు!!



'డబ్బులు లేని భక్తుడికి దూరం నుంచీ, డబ్బున్న వారికీ దగ్గర నుంచీ దర్శనమిస్తుంటావుగా నువ్వు...ఇది న్యాయమేనా.....' అని ఒకడు ఏ మాత్రం వెరవకుండా దేవుడిని అడిగాడు..

అతని ప్రశ్నకు దేవుడు విరగబడి నవ్వుతూ...'అమ్మను మించిన దేవుడు లేడని చెప్పాను. కానీ నువ్వు మాత్రమే కాదు...చాలా మంది అసలు అమ్మను పట్టించుకోరు.

తండ్రిని మించిన మంత్రం లేదని చెప్పాను. కానీ నువ్వు వినిపించుకోలేదు. దేవుడు స్తంభంలోనూ, గోడలోనూ ఉంటాడు అని చెప్పాను కానీ నువ్వేకాదు... చాలా మంది నా మాట నమ్మరు.

'పేదలకు సాయం చేయండి. అది నాకు చేసినట్లే అవుతుంది. కానీ ఎక్కువ శాతం మంది పేదల వంక కన్నెత్తి కూడా చూడరు. మానవసేవే మాధవసేవ అనే మాట గుర్తు లేదా....

నాకైన సమయాన్ని, నాకైన చోటుని, నాకైన పండుగలను, నన్ను కొలిచే తీరు అంతటినీ మీకు మీరే నిర్ణయిస్తారు....

అటువంటప్పుడు నేను నిన్ను చూడటం లేదని అనుకోవడం ఎంత వరకు సబబో నీకు నువ్వే ఆలోచించు....

నన్ను చూడటానికి ఎంత డబ్బయినా ఖర్చు పెడుతుంటారు...ఇలా ఖర్చు పెట్టి చూస్తూ నన్నొక వస్తువులా మార్చేశారు.

ఈ స్థితిలో నన్ను నువ్వు ప్రశ్నించడం ఎంత వరకు సముచితమో ఆలోచించు'

దేవుని మాటలకు సిగ్గుతో తలదించుకున్నాడు అతను. ★




4

ఉత్తర వంగదేశం ముసల్మానుల చేజారి పోయింది. కాని వారు పైకి దీనిని యథాతథంగా అంగీకరించకుండా, అక్కడ ఏదో తిరుగుబాటులు చెలరేగుతున్నట్లూ, తాము ఆ తిరుగుబాటుదారులను, దేశద్రోహులను నాశనం చేస్తున్నట్లూ నటిస్తున్నారు. ఇంతలో వారన్ హేస్టింగ్స్ కలకత్తాకు గవర్నర్ జనరల్‌గా వచ్చాడు. అతడీ విషయాన్ని కూలం కషంగా తెలుసుకోదలిచాడు. ఎడ్వర్డ్ అనే సేనాపతిని తీసుకుని తానే స్వయంగా వచ్చాడు.

ఎడ్వర్డ్ పరిస్థితిని గమనించాడు. శత్రువులకు సేన లేదు. నగరం లేదు. రాజధాని లేదు. దుర్గం అంతకన్నా లేదు. కాని, ఇన్ని లేకపోయినా దేశమంతా వారి అధీనంలో ఉంది! ఒక ప్రదేశాన్ని ఇవాళ బ్రిటిష్ సేనలు ఆక్రమించుకున్నప్పటికి మరురోజు 'వందే మాతరం' అనేపాట దిగంతాలకు వ్యాపిస్తూ ఉంది. దేశీయ రాజ్యాన్ని బలపరుస్తూ ఉంది.

ఎడ్వర్డ్ విచారణకు సమాధానంగా పదచిహ్నమనే గ్రామంలో సంతానులకు కోట ఉన్నదనీ, అక్కడే కావలసిన అస్త్రశస్త్రాలు తయారవుతున్నాయనీ భోగట్టా తెలిసింది. కాబట్టి ఈ కోటను ముట్టడించ డమే తక్షణ కర్తవ్యమని ఎడ్వర్డ్ దొర భావించాడు.

గుప్తచారుల ద్వారా పదచిహ్నంలో ఎందరు సైనికులు ఉన్నారు, వారు ఏమేం చేస్తుంటారు వంటి సమాచారం సేకరిస్తూ పోయాడు ఎడ్వర్డ్. అతడి మనసులో అప్పుడే ఒక యుద్ధతంత్రం నిర్మాణ మవుతోంది.

మాఘ పూర్ణిమ రానున్నది. దీనికి, సంతానులు ఎన్నో వేడుకలు చేసుకుంటారు. దాదాపు లక్షమంది జనాభా ఒకచోట చేరుతారు. ఈ వేడుకలకు. ఈమారు వైష్ణవరాజ్యం స్థాపితం అయింది గనుక, మరింత కన్నుల పండువగా, ఉత్సాహంగా వేడుకలు జరుపుకోవాలని సంతానులు భావిస్తున్నారు.

సంతానులు ఈ వేడుకలలో నిమగ్నులై ఉండగా, తాను పదచిహ్నంలో కోటను ముట్టడించాలని ఎడ్వర్డ్ సంకల్పించుకున్నాడు. ఉత్సవాలు జరగకుండా అటకాయిస్తామని ఎడ్వర్డ్ ప్రకటన కూడా చేశాడు.

ఇవన్నీ జరగడానికి ముందే జీవానందుడు, శాంతి పదచిహ్నం నుండి బయటకు వచ్చారు. వారికి యుద్ధాన్ని గురించి ఎటువంటి ఆలోచన లేదు. మాఘ పౌర్ణమి వేడుకలు ఎలా, ఎంత అందంగా జరుపు కోవాలా అనే వారు యోచిస్తున్నారు. కాని ఈ యుద్ధప్రకటన విని జీవానందుడు కృత నిశ్చయుడు అయినాడు.

కొండ మీద నుండి చూస్తే, ఆంగ్లేయుల శిబిరాలు కనిపిస్తున్నాయి. సంతానులు అందరూ 'వందేమాతరమ్' పాడుకుంటున్నారు.

5

శాంతి, జీవానందులు ఏదో ఆలోచిస్తున్నారు. జీవానందుడు ఒకదారి గుండా అరణ్యంలోనికి వెళ్లాడు. శాంతి మరోమార్గం గుండా వెళ్లింది.

శాంతి తాను మరణించబోతున్నాననీ, అందుచేత ఇప్పుడు సహజమైన స్త్రీ వేషంలోనే వుండాలనీ అనుకుంది.

శాంతి వైష్ణవి వలె వేషం వేసుకుని ఆంగ్లేయుల శిబిరాల చుట్టూ తిరుగుతోంది.

కొందరు సిపాయిలు ఆమె వెంట నడుస్తున్నారు. వారిలో కొందరు "అప్పుడప్పుడూ ఇక్కడికి వస్తూ ఉండు" అన్నారు.

వైష్ణవి "మా ఇల్లు చాలదూరం" అంది. "ఎంతదూరం?" అన్నారు ఇంగ్లీషు సిపాయిలు.

"పదచిహ్నంలో ఉంది."

పదచిహ్నం అనే మాట వినబడడంతోటే ఈ కబురు సేనాపతి దగ్గరకు వెళ్లింది.

సేనాపతి దగ్గరకు వెళ్లి వైష్ణవి ఒక మధుర కటాక్ష వీక్షణం విసిరింది. సేనాపతి ఉక్కిరిబిక్కిరి అయినాడు. "ఏమి బీబీ! నీదేవూరు?" అని అడిగాడు. "నేను బీబీని కాదు, వైష్ణవిని! నా ఊరు పదచిహ్నంలో ఉంది." "పదచిహ్నంలో ఇల్లు ఉందా?"

"చాల ఇళ్లు ఉన్నాయి."

"మామూలు ఇళ్లు కాదు కోట, యుద్ధం సామగ్రులు దాచుకునే పెద్ద కోట ఉంది."

"అక్కడ ఎంతమంది ఉన్నారు?"

"ఇరవై ఇరవయైదు వేలమంది ఉంటారు."

"నీ ముఖం! కోటలో రెండు మూడు వేలకంటె ఉండలేరు. ఇప్పుడు వారంతా అక్కడే ఉన్నారా?"

"ఇంకెక్కడికి వెడతారు?"

"ఉత్సవానికి."

"నీవు ఉత్సవానికి ఎప్పుడు వచ్చావు?" "నిన్న!"

"అయితే వాళ్లు ఇవాళ వెళ్లిపోయారేమో!"

శాంతి మనసులో 'నీ తండ్రి శ్రాద్ధానికి ఎసరు పెట్టకపోతే నావేషం అంతా వృథా అయిపోదూ!' అనుకుంది. పైకి "అయ్యా! అలా జరిగినా జరగ వచ్చును. ఇవాల్టి మాట నాకు తెలియదు. మీరు చూచి రమ్మంటే అక్కడికి వెళ్లి, ఎల్లుండి మీకు ఏ



కబురూ తెస్తాను" అంది.

"ఎల్లుండిదాకా ఆగలేను."

"చాలదూరం."

"ఇవాళ రాత్రికే నాకు కబురు చేరాలి! నీకు వందరూపాయలు బహుమానం ఇస్తాను."

"నడవలేను."

"గుర్రం మీద వెళ్లు."

"సవారీ రాదు.

"నేను ఎక్కించుకు వెడతాను."

"నాకు సిగ్గు!"

"నూరు రూపాయలు బహుమానం!"

"ఎవరు వస్తారు? నీవేనా?"

సేనాపతి ఎదురుగా 'లిండ్లేను చూపి "ఇతడు!" అన్నాడు.

"పద" అంది శాంతి.

కొంతదూరం లిండ్లే గుర్రం మీద వెళ్లాడు. శాంతి పరుగు తీస్తోంది వెనకనే. నగరవీధులు దాటాక గుర్రం ఎక్కింది. అశ్రద్ధగా, బేఫరవాగా సవారీచేస్తున్న లిండ్లేను గుర్రం మీదనుంచి కిందికి దొర్లించి తను గుర్రాన్ని అతి వేగంగా పరుగెత్తించింది.

జీవానందుడిని కలుసుకుని సమాచారమంతా నివేదించింది. అతడు సత్యానందుని వద్దకు పరుగెత్తాడు.

ఇలా ఇద్దరూ రెండు దారులతో వెళ్లారు మళ్లీ. ఈమారు శాంతి నవీనానందుని రూపం ధరించింది.

**6**

ఎడ్వర్డ్ పక్కా ఆంగ్ల జనరల్. లిండ్లీ వెనక పరిశీలకులను పంపాడు. వారు వచ్చి శాంతి చేసిన మోసాన్ని ఆయనకు నివేదించారు.

"శిబిరాలు కొల్లగొట్టండి. సంతానులను చంపి వేయండి" అని ఆజ్ఞ ఇచ్చాడు సేనాపతి ఎడ్వర్డ్.

సంతానులు ఉత్సవాల ఏర్పాటులో మునిగి తేలుతున్నారు. మహేంద్రుడు వారినందరినీ ఉత్సవ మార్గంలో నడిపించుకు వెడుతున్నాడు. వారు విశ్రాంతి తీసుకుంటూ ఉండగా జీవానందుడు వచ్చి "ఆ గుట్ట ఎక్కి చూడండి" అన్నాడు.

కొందరు చూశారు. ఆంగ్లేయుల సేన, యుద్ధ సన్నాహం అగుపించాయి.

"ఈ గుట్ట ఎక్కి ఈ చంద్రకాంతిలో శత్రుసేనతో తలపడాలి మనం" అన్నాడు జీవానందుడు.



బంకించంద్ర చటర్జీ

సంతానులంతా ఆయుధాలు చేతబూనారు.

'హరే మురారే' పాట దిగంతాల వ్యాపించింది.

జీవానందుడు మహేంద్రునకు ఎదురుగా నిలిచి "ఈ రోజు అంతిమదినం అనుకుంటున్నాను. ఇక్కడే చనిపోతాను" అన్నాడు. .

"చావుతోనే విజయం సంభవించేట్లయితే అలాగే చేద్దాం. అనవసరంగా మరణించడం వీరధర్మం కాదు."

"నేను వ్యర్థంగానే మరణిస్తాను. అయితే యుద్ధం చేస్తూ చనిపోతాను" అంటూ జీవానందుడు "సోదరులారా! భగవంతుని పేరిట చెప్పండి, మృత్యువును కౌగలించుకుందుకు ఎవరు సిద్ధంగా ఉన్నారు?" అన్నాడు.

అనేకమంది సంతానులు ముందుకు వచ్చారు. జీవానందుడు "బొందిలో ప్రాణం వుండగా వెను దిరగబోమని ఈశ్వరుని ఎదుట ప్రమాణం చేయండి."

ఎవరూ ముందుకు రాలేదు. వెనక్కు తగ్గారు.

"ఎవరూ రారా? అయితే నేను ఒక్కడినే వెడుతున్నాను."

జీవానందుడు గుర్రంపైని కూర్చుని ముఖం వెనక్కు తిప్పి మహేంద్రునితో "సోదరా! నవీనానందుని కలుసుకోవడం తటస్థిస్తే నేను చనిపోయినాననీ, పర లోకంలో కలుసుకుంటానని చెప్పు" అన్నాడు.

"హరే మురారే! హరే మురారే!" అంటూ జీవానందుడు శత్రుసేనలో ప్రవేశించాడు.

ఘోరమైన రణం జరిగింది. సంతానులు జయం పొందారు. 'హరే మురారే! హరే మురారే!' అంటూ లక్షమంది సంతానులు ఆంగ్ల సైనికులందరినీ చంపి వేశారు.



ఆఖరుకు తిరిగి వెళ్లి వారన్ హేస్టింగ్స్‌కు కబురు చెప్పటానికి్కూడా ఒక్క ఆంగ్ల సిపాయి మిగలలేదు.

పూర్ణిమ నాటి రాత్రి. రణరంగంలో యుద్ధం ముగిసింది. విగతజీవులు గుట్టలుగుట్టలుగా పడివున్నారు.

అర్ధరాత్రి సమయంలో ఒక స్త్రీ ఈ శవాలను పరిశీలిస్తూ తిరుగుతోంది ఆమె శాంతి! జీవానందుని శవం కోసం వెదుకుతోంది.

ఆమెకు ఎక్కడా అగుపించలేదు.

ఏడుస్తూ నేలమీద కూర్చుండిపోయింది.

ఎవరో పలుకరించారు. ''ఎందుకమ్మా ఏడుస్తావు? రా, నేనుకూడా సహాయం చేస్తాను.''

ఇలా అని ఆ మహాపురుషుడు శాంతితోపాటు రణక్షేత్రంలోని శవాలను పరిశీలించాడు.

ఒక గుట్టలో నుంచి అట్టడుగు శవాన్ని వెలికి తీశాడు. జీవానందుని శవాన్ని గుర్తించింది శాంతి.



సత్యానందస్వామి రణక్షేత్రం నుండి ఎవరికీ ఏమీ చెప్పకుండా ఆనంద మఠానికి చేరుకున్నాడు. ఆ గంభీరమైన పౌర్ణమిరాత్రి విష్ణు మండపంలో కూర్చుని ధ్యానమగ్నుడయి నాడు. ఆ సమయంలో జీవానందునకు చికిత్స చేసిన మహా పురుషుడు అక్కడకు వచ్చి ఆయనకు దర్శనమిచ్చాడు. సత్యానందుడు ఆయనకు సాష్టాంగ దండ ప్రణామం చేశాడు. “సత్యానందా! నేడు మాఘపౌర్ణమి!”

శాంతి సాధారణ స్త్రీలాగ రోదించడం మొదలు పెట్టింది.

“ఏడవకమ్మా! జీవానందుడు చనిపోయాడా? చూడు, శాంతంగా అతని శరీరం పరికించి చూడు. నాడి పరీక్షించు” అన్నాడు ఆ మహాపురుషుడు.

శాంతి నాడి పరీక్షించింది. ఎక్కడా జాడలేదు.

“గుండె కొట్టుకుంటోందేమో చూడు.”

శాంతి హృదయంపై చేయివేసి చూచింది. చల్లగా ఉంది. ఏమీ కదలిక లేదు.

“ముక్కు దగ్గర వేలు పెట్టి చూడు. ఏమైనా శ్వాస ఆడుతోందేమో!”

ఆడడంలేదు.

మహాపురుషుడు తిరిగి ఇలా అన్నాడు : “ముఖంలో ముఖం పెట్టి చూడు. కొద్దిగానైనా వేడిగా ఉందేమో!”

శాంతి అలాగే చేసింది. ఏమీ అగుపించలేదు.

మహాపురుషుడు తనచేతితో శవాన్ని నిమిరాడు. “నీవు గాబరాపడి హతాశురాలవై చూచావు కాని ఇప్పుడు చూడు. శరీరం వెచ్చగా ఉంది.”

శాంతి నాడి పరిశీలించింది. ఆశ్చర్యం! సన్నగా నాడి ఆడుతోంది. గుండె నీరసంగా కొట్టుకుంటోంది. శాంతి విస్మితురాలై “ప్రాణం ఉన్నదా? లేక పోయి వచ్చిందా?” అని అడిగింది.

“అదీ జరుగుతుందిగాని అమ్మా! ఇతడిని చెరువు దగ్గరకు మోసుకురా. శవాన్ని కడిగివుంచు. నేను చికిత్స చేస్తాను” అన్నాడు ఆ మహాపురుషుడు.

శాంతి అలానే చేసింది.

మహాపురుషుడు కొన్ని లతల రసం పిండి దానిని జీవానందుని శరీరానికి పులిమాడు.

జీవానందుడు కొన్ని క్షణాలలో లేచి కూర్చున్నాడు. శాంతిముఖం చూచీ చూడడంతోటే “యుద్ధంలో విజయం ఎవరిది?” అని ప్రశ్నించాడు.

“మీదే! ముందు ఈ మహాత్మునకు ప్రణామం చేయండి.”

కాని అక్కడ ఎవరూలేరు. ఎవరికి ప్రణామం చేయాలి? ఆ మహాపురుషుడు అప్పుడే అంతర్ధానం అయినాడు.

సమీపంలో సంతాన సేన విజయోల్లాసం విని పిస్తోంది. జీవానందుడు, శాంతి, ఇద్దరిలో ఎవరూ లేచి నిలబడలేదు. ఇద్దరూ విమలజ్యోత్స్నలో పుష్కరిణి ఒడ్డున కూర్చున్నారు. జీవానందుని శరీరం అద్భుత సేవనం వల్ల యథాతథంగా తయారయింది. కనీసం అలసట అయినా అనిపించడం లేదు అతడికి.

“శాంతీ! ఇక మనం సంతానుల వేడుకలో పాల్గొందాం” అన్నాడు జీవానందుడు.

“ఇప్పుడు అక్కడికి పోనక్కరలేదు. మాత కార్యోధరణ అయిపోయింది. ఇప్పుడు దేశమంతా సంతానుల స్వాధీనంలో ఉంది. మనం ఇప్పుడు అక్కడకు వెళ్లి ఏం చేయాలి?” అంది శాంతి.

“మన బాహుబలంతో జయించుకున్నదానిని పరిరక్షణ చేసుకోనవసరం లేదా ?”

“ఆ పని చేయడానికి మహేంద్రుడు ఉండనే ఉ న్నాడు. మీరు ప్రాయశ్చిత్తం చేసి సంతాన ధర్మంకోసం ప్రాణత్యాగం చేశారు. ఇప్పుడు తిరిగి ప్రాప్తించిన ఈ ప్రాణంపైన సంతానుల అధికారం ఏమీలేదు. మనం సంతానుల కోసం చనిపోవడం జరిగి పోయింది. సంతానులు ఇప్పుడు మనను చూచినా, ప్రాయశ్చిత్తం అంటే భయంచేత ఇలా పారిపోయి వచ్చారు అనుకుంటారు. ఇప్పుడు విజయం చేకూరింది గనుక రాజ్యంలో వాటాకోసం వచ్చారు అనుకుంటారు.”

“ఇదంతా ఏమిటి శాంతీ! లోకులు ఏదో అనుకుంటారని మన కర్తవ్యం మనం మానుకుం టామా? నా పని మాతృసేవ. నేను మాతృసేవలోనే నిమగ్నుడనై ఉంటాను. ఇతరం ఏమీ చేయను.”

“మాతృసేవలో మీరు ప్రాణత్యాగం చేశారు. ఇప్పుడు మీకు తిరిగి వచ్చిన ప్రాణం మీదికాదు. మీరు తిరిగి మాతృసేవ చేయాలనుకుంటే, చేసుకున్న ప్రాయశ్చిత్తం యేమయిపోతుంది?”

“నీవు చెప్పింది బాగానే ఉంది. కాని నాడు సంతాన ధర్మాన్ని అనుసరించ దంలోనే సుఖం ఉంది. మాతృసేవ వదలి ఇంటికి వెళ్లి సుఖభోగాలు అనుభవిస్తూ కూర్చోలేను.”

“నేను చెప్పేది అదికాదు. ఇప్పుడు గృహస్థుల మయిపోదామని నేను అనడంలేదు. మనమిద్దరమూ సన్యాసులంగానే ఉండిపోదాం. బ్రహ్మచర్య వ్రతాన్నే అనుసరిద్దాం. దేశ పర్యటన చేస్తూ పుణ్యక్షేత్రాలను దర్శించుకుందాం”

“తరువాత?”

“హిమాలయాలలో ఒక కుటీరం నిర్మించుకొని, ఇద్దరమూ దేవతారాధనలో నిమగ్నులమవుదాం. మాతృదేవతకు మంగళం పాడే వరం పొందుదాం”

ఇద్దరూ లేచి చెట్టపట్టాలు వేసుకుని నడుస్తూ జ్యోత్స్నామయమయిన ఆ చీకటి రాత్రిలో మాయ మయిపోయినారు.

హా మాతా! నీ కడుపున జీవానందుని వంటి కుమారుడు, శాంతి వంటి కుమార్తె తిరిగి ఎప్పుడు ఉద్భవిస్తారు?

సత్యానందస్వామి రణక్షేత్రం నుండి ఎవరికీ ఏమీ చెప్పకుండా ఆనంద మఠానికి చేరుకున్నాడు. ఆ గంభీరమైన పౌర్ణమిరాత్రి విష్ణు మండపంలో కూర్చుని ధ్యానమగ్నుడయినాడు. ఆ సమయంలో జీవానందు నకు చికిత్స చేసిన మహా పురుషుడు అక్కడకు వచ్చి ఆయనకు దర్శనమిచ్చాడు. సత్యానందుడు ఆయనకు సాష్టాంగ దండ ప్రణామం చేశాడు. “సత్యానందా! నేడు మాఘపౌర్ణమి!”

“నేను సంసిద్ధంగానే ఉన్నాను. కాని మహాత్మా! నాకు ఒక సందేహం మాత్రం తీరకుండా ఉంది. సంతాన ధ్వజం స్థాపించవలసిన ఈ సమయంలోనే నాకు ప్రాణత్యాగం ఎందుకు ప్రాప్తిస్తోంది?”

**7**

‘నీవు చేయవలసిన పని పూర్తి అయింది సత్యానందా! నీవిక ఇక్కడ చేయవలసింది లేదు.

ఆంగ్ల రాజ్యం ఇక్కడ సుస్థాపితమయిపోయింది.”

సత్యానందుడు కన్నీరు కారుస్తున్నాడు.

జన్మభూమిని తలుచుకుని “ఆహా! మాతా! ఉద్ధరణ మార్గం చూపలేక పోయినాను. నీవు తిరిగి మ్లేచ్ఛులపాలిట పడినావా? సంతానుల అపరాధాలను క్షమించమ్మా! రణక్షేత్రంలోనే నాకు చావు ఎందుకు రాలేదు?” అన్నాడు సత్యానందుడు.

మహాత్ముడు ఇలా చెప్పాడు : “సత్యానందా! నీవేమీ చింతపడకు. నీవు బుద్ధి విభ్రమం చేత, దస్యువృత్తివల్ల ధనార్జనచేసి రణంలో విజయం సాధించావు. పాపానికి ఎప్పుడూ పుణ్యఫలితం రాదు. అందుచేత నీ మనుష్యులు ఎన్నటికీ దేశాన్ని ఉద్ధరించలేరు. ఇప్పుడు జరిగిన పని బాగానే ఉంది. ఆంగ్లేయుల రాజ్యం వస్తే తప్ప, సనాతన ధర్మం యిక్కడ పునః స్థాపితం కాదు. ముప్పది మూడు కోట్ల దేవతలను పూజిస్తూ ఉండడమే సంతాన ధర్మం కాదు. హిందూ ధర్మం అనేది లుప్తమయింది. ప్రాకృత హిందూధర్మం జ్ఞానాత్మకమైనది. కార్యాత్మకమైనది కాదు. అంతర్విషయకమయిన జ్ఞానం, సనాతన ధర్మానికి ప్రధానమయినది. ముందు బహిర్విషయముల జ్ఞానం కలిగితే తప్ప అంతర్విషయముల జ్ఞానం సిద్ధించదు. సనాతన ధర్మం ప్రచారానికి రావాలంటే ముందు బహిర్విషయమైన జ్ఞానం ప్రచారం కావాలి. ఆంగ్లేయులు ఈ జ్ఞానంలో ప్రకాండ పండితులు. వీరు లోకశిక్షా పటిష్ఠులు. అందుచేత ఆంగ్లేయుల రాజ్యం వచ్చేట్లయితే, హిందువులు జ్ఞానవంతులు, గుణవంతులు, వీర్యవంతులు అవుతారు. అప్పుడు సనాతన ధర్మం తనంతట తానే వికసించుతుంది. అందుచేత నీవింక ఏమీ సందేహం పెట్టుకోక నాతో రా!”

సత్యానందుడు “మహాత్మా! ఆంగ్లేయులను రాజులు చేసేట్లయితే, ఈ నరహింసా కార్యక్రమంలో మమ్మల్ని ఎందుకు నియుక్తులను చేశావు?” అని అడిగాడు.

“ఆంగ్లేయులు ఇప్పుడు కేవలం వర్తక వ్యాపారాలలోనే మునిగివున్నారు. వారికి రాజ్యకాంక్ష కలిగించటానికి మిమ్ము నియుక్తులను చేశాం. రాజదండం ఆంగ్లేయులకు రావడం కోసం సంతానులు ఇన్నాళ్లు పనిముట్లుగా ఉండి పోరాడారు. నీకు దివ్యచక్షువులు ప్రసాదిస్తున్నాను. వీటితో చూచి ఇంకా అనేక సంగతులు తెలుసుకో!”

“జ్ఞానప్రాప్తిలో నాకు ఇంకేమీ కోరికలు లేవు. నేను ఏ వ్రతాన్ని స్వీకరించానో దానినే పాలిస్తాను. నా మాతృభక్తి అచలంగా ఉండేటట్లు నన్ను ఆశీర్వదించండి.”

“అది సఫలం అయిపోయింది. నీవు మాతృసేవకు మంగళకరమైన సేవచేశావు. ఆంగ్ల రాజ్యం నీవల్ల స్థాపితమయింది. యుద్ధ విగ్రహాలను విడిచిపెట్టు. కృషిలో నియుక్తుడవవు. పృధ్వి సస్యశ్యామలం అవుతుంది. జనుల ఐశ్వర్యం వృద్ధి అవుతుంది.” ,

సత్యానందుడు కళ్లనీళ్లు తుడుచుకుంటూ “శత్రురక్తంతో నిండిపోయింది మాతృదేశం” అన్నాడు.

“ఇప్పుడు శత్రువులు ఎవరు? శత్రువులు అంటూ ఎవరూ లేరు. ఆంగ్లేయులు మిత్రులు. ఆంగ్లేయులతో యుద్ధం చేసి విజయం సాధించడం ఇప్పటి పరిస్థితులలో సాధ్యం అయేపని కాదు. ఆ శక్తి భవిష్యత్తులో సంప్రాప్తం అవుతుంది.”

“ఇక్కడ మాత విగ్రహం ముందే బలిదానం చేసుకుంటాను.”

“నీవు అజ్ఞానవశుడవు. పద, ముందు జ్ఞానం పొందు. హిమాలయ శిఖరం మీద మాతృమందిరం వుంది. అక్కడ నీ మాతృమూర్తి ప్రత్యక్షం అవుతుంది.”

ఈ మాటలు అని మహాపురుషుడు సత్యానందుని చేయి పట్టుకున్నాడు. ఎంత అపూర్వ శోభ! ఆ గంభీర నిస్తబ్ధ రాత్రియందు చతుర్భుజ విష్ణు ప్రతిమ ముందు ఇద్దరు మహాపురుషులు చేతులు జోడించి నిలువబడ్డారు. ఎవరు ఎవరిని పట్టుకున్నారు?

జ్ఞానమువచ్చి భక్తిచేతిని పట్టుకు నడిపిస్తోంది. విసర్జన ప్రతిష్ఠచేతిని పట్టుకుంది. ధర్మం వచ్చి కర్మచేతిని పట్టుకుంది.

సత్యానందుడే శాంతి. మహాపురుషుడే కళ్యాణి. సత్యానందుడు ప్రతిష్ఠ. మహాపురుషుడు విసర్జన. విసర్జన వచ్చి, ప్రతిష్ఠచేతిని తన చేతులలోనికి తీసుకుంది.

*(అయిపోయింది)*

# పునరుజ్జీవన సాహిత్యోద్యమ ద్రష్ట

విదేశీయులు, లేదా మత దురహంకారంతో, జాత్యహంకారంతో సాగే పాలన, అందులోని హింస ఎంత ఘోరమైనవో గొప్పగా గుర్తించిన నవలాకారుడు బంకించంద్ర చటర్జీ(1838–1894). మనవైన విద్య, కళ, తాత్త్వికత ఎలా లుప్తమైపోతున్నాయో చూసి స్పందించిన రచయిత. ముస్లింల పాలన ఎంత దుర్భరమో, మొదట దాని నుంచి విముక్తం కావడమెలాగో రచయిత కల్పన చేశారు. చరిత్ర ప్రకారం చూసినా ముస్లింలకు సరైన సమాధానం చెప్పగలిగిన వారు, అణచి ఉంచగలిగినవారు ఆంగ్లేయులేనని భారతజాతి నమ్మినట్టుకనిపిస్తుంది. అందుకే మొదట ముస్లింల పాలనను, ఇంకొంత జ్ఞానం సముపార్జించిన తరువాత ఆంగ్లేయుల నుంచి దేశాన్ని విముక్తం చేయాలనే ఆనందమఠం నవల ఆశయంలో బంకించంద్ర చటర్జీ దానిని ప్రతిబింబించారని చెప్పవచ్చు. ఈ నవలలోని ఇతివృత్తం ఆ రెండు పార్శ్వాలలో కనిపిస్తుంది.

ఇది ఆధునిక వంగ సాహిత్యంలో కలికితురాయి. భారత స్వాతంత్ర్య సమరాన్ని నడిపించిన వందేమాతర గేయం ఇందులోనిదే. కాబట్టి భారతీయులు ఆధునికులైన తరువాత తప్పనిసరిగా ఆంగ్లేయుల పాలన మీద కూడా తిరగబడతారని ఆయన నవలాంతంలో సూచించడం రుషి భావనకు తక్కువదేమీ కాదనే అనుకోవాలి. కథకుడు, నవలాకర్త, పత్రికా రచయిత కూడా అయిన బంకించంద్ర 14 నవలలు రాశారు. ముస్లిం పాలన తరువాత, ఆంగ్లేయులు బలపడడానికి ముందు భారత గడ్డ మీద ప్రభవించిన సాహిత్య పునరుజ్జీవనోద్యమంలో ఆయన పాత్ర కీలకమైనదిగా విమర్శలు చెబుతారు. వంగదేశంలో మొదలయిన ఈ సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమానికి ఆయనను ప్రతీకగా కూడా కీర్తిస్తారు. ఆ గడ్డ నుంచి వచ్చిన మహోన్నత రచయితలు రవీంద్రనాథ్ టాగోర్, శరత్‌చంద్ర చటర్జీ కూడా ఆయన రచనల నుంచి ప్రేరణ పొందారు.

ఆధునిక విద్యనభ్యసించిన తొలితరం భారతీయులలో బంకింబాబు ఒకరు. 'బంగదర్శన్' అనే పత్రిక ఆయన సంపాదకత్వంలో వెలువడింది. తన పత్రిక అక్షరాస్యులకూ, నిరక్షరాస్యులకూ నడుమ ఒక మాధ్యమిక వారధిగా ఉండాలని ఆయన ఆశించడమే ఒక అద్భుతం. సమకాలికులకు ఆయన రచనలు వేదవాక్యాలై భాసిల్లాయి. ఆయన రచనలలో కనిపించే హిందువులైన అకళంక మాతృదేశ భక్తిపరులు నాటి సమాజానికి ప్రేరణ ఇచ్చారు. ఇందులో కనిపించే సన్యాసుల తిరుగబాటు వాస్తవ గాథ. ఇస్లాం పాలనలో, అణచివేతలో మరుగున పడిన జాతీయ భావన లేదా భారతీయులమన్న స్పృహ ఆ సన్యాసులలో ఉదయించింది. బంకించంద్ర దృష్టిలో జాతీయత, హిందూధర్మం వేర్వేరుగా చూడవలసినవి కావు. ఆయన మహోన్నత గీతం 'వందేమాతరం' లోని తాత్త్వికత అంతా ఇదే. ఆ మహాగీతం నేటికీ ప్రతి భారతీయుని గుండెను తాకుతూనే ఉంది. అందుకే ఈ నవలను పదే పదే చదవడం ఒక చారిత్రక అవసరమని అనిపిస్తుంది. ఈ నవలను ఆదరించినందుకు పాఠకులకులందరికీ హృదయపూర్వక వందనాలు. ★




భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ)అందరికీ చిరపరిచితం. దేశ రాజధాని నగరం ఢిల్లీలో కొలువుతీరిన ఒలింపిక్ భవన్‌కి మకుటాయమానం. అథ్లెటిక్స్ సహా ప్రధానంగా 32 క్రీడాంశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మహాసంస్థ. ఇంకా మరెన్నో విభిన్న అంశాలకు ఉత్సాహప్రోత్సాహాలనందిస్తున్న అతి పెద్ద వ్యవస్థ. దేశంలోనే కాక ప్రపంచ వ్యాప్తంగా వివిధ విభాగాలను కూడగట్టుకుని తనవంతు కర్తవ్యాలను నెరవేరుస్తోంది. దీనికి 32 మంది ప్రతినిధులతో కూడిన కార్యనిర్వాహకమండలి ఉంది. నాలుగేళ్లకు ఒకసారి దీనికి ఎన్నిక జరుగుతుంటుంది. మరో అయిదేళ్లలో శతవసంతోత్సవం (1927లో స్థాపితం) చేసుకోబోతోంది. ఒలింపిక్, ఏషియన్ క్రీడలు; ఇతర అంతర్జాతీయ అథ్లెటిక్ మీట్‌లకు క్రీడాకారులను పంపించడమే ముఖ్య బాధ్యత.

# ఒలింపిక్స్‌తో 'ఉషో'దయం

ఇంతటి చరిత్రాత్మక రీతి నిండిన సంఘానికి అధ్యక్షులు పీటీ ఉష. మనందరికీ ఎంతగానో తెలిసిన, రికార్డుల పరంపర సృష్టించిన పరుగుల రాణి! అప్పుడెప్పుడో దరిదాపు నాలుగున్నర దశాబ్దాల క్రితమే మన దేశం తరపున అథ్లెటిక్స్ ఆడి వినువీధిన కీర్తిపతాకను ఎగరేసిన మహిళా యోధ. ఆ సూపర్ ఎక్స్‌ప్రెస్... సంఘ చరిత్రలోనే సరికొత్త శకానికి తాజాగా నాంది పలికారు. ఐఓఏకు మొట్టమొదటి వనితా నేతగా ఏకగ్రీవంగా ఎన్నికై



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

'అహో' అని పించారు. చెక్కుచెదరని ఘనతకు తానే ఒక పర్యాయ పదంగా మారి ప్రతి ఒక్కరికీ రోల్‌మోడల్‌గా నిలుస్తున్నారు. ఇదే ప్రస్థానం క్రీడాకారులతో పాటు సగటు పౌరులందరికీ ఎటువంటి సందేశం అందిస్తోంది? ఏం చెప్తోంది... ఏ విధమైన అనంతర ఫలితాలను ఆశిస్తోంది? ప్రస్తుతం 58వ పడిలో ఉన్న ఆమె చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు దేశ ప్రతిష్ఠను ఇంకెంతగా ఇనుమడింపచేస్తాయి? ఇవన్నీ ఇప్పుడు మరెన్నెన్నో ఆశా జ్యోతులను వెలిగిస్తున్నాయి.

'పయోలీ' పేరు విన్నారు కదూ! అది కేరళలోని మలబార్ ప్రాంతంలోని పట్టణం. కోజికోడ్ జిల్లాలోని చిన్నపాటి ఊరు. అదే ఉష స్వస్థలం. అక్కడే బడి చదువు. మొదటి నుంచీ ఆటలంటే ప్రాణం. అందుకే తన జిల్లా తరపున ఆడి, పన్నెండేళ్లకే క్రీడా పాఠశాలలో చేరింది. మరో మూడేళ్ల లోపునే జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌లో పాల్గొంది. ట్రాక్‌పైన పరుగులు చేస్తుంటే...ఆ వేగం ఒడుపూ చూసి సహ క్రీడాకారులంతా ఎంతో ముచ్చటపడేవారు. మాస్కో ఒలింపిక్స్ (1980)లో ఆడినప్పుడు ఆమె వయస్సు కేవలం పదహారు! ఒక అంతర్జాతీయ మీట్‌లో సాధించిందేమిటో ఊహించగలరా? ఒకటో రెండూ మూడో కాదు. ఏకంగా నాలుగు బంగారు పతకాలు! అంతటితో ఆగి ఉంటే తాను ఉష ఎందుకవుతుందీ? ఆ మరుసటి ఏడాదే మరో మూడు ప్రపంచ స్థాయి క్రీడోత్సవాల్లో ఇంకో ఐదు స్వర్ణాలను సొంతం చేసేసుకుంది. తదుపరి వత్సరంలోనే వరల్డ్ జూనియర్ మీట్‌లో, ఢిల్లీ ఏషియన్ క్రీడల్లో ఇంకా కొన్ని పతకాలు అందుకున్నారు. కువైట్ వేదికగా ఏర్పాటైన ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో, మన దేశ రాజధానిలో జరిగిన పోటీల్లో విజృంభించింది. ఈసారి అమెరికా పయనం. సింగపూర్‌లోను వరస సువర్ణాల స్వీకరణం. చెక్ రిపబ్లిక్‌కీ వెళ్లి వచ్చింది. అదైతే రైల్వే క్రీడల మహోత్సవం. అందులో ఉత్తమ అథ్లెట్ తానే! స్వర్ణాలు, రజతాలు సమంగా సాధించి ప్రత్యేకత సంతరించుకున్న తొలి రైల్వే క్రీడాకారిణి. సియోల్‌లో కూడా వరసబెట్టి

నాలుగు బంగారు పతకాల, బీజింగ్, హిరోషిమా, ఖాట్మాండు, ఇంకెన్నెన్నో చోట్ల లెక్కకు పతకాల అందుకున్నారు. తన ఇరవై ఏళ్ల వయసు లోనే అర్జున అవార్డు విజేత అయ్యారు. భారత ప్రభుత్వ సమున్నత పౌరపురస్కారాన్ని స్వీకరించారు. అంతెందుకు – ఒలింపిక్ అథ్లెటిక్స్‌లో తుదిపోటీకి చేరిన మొట్టమొదటి వనితాజ్యోతి. ఇక పదో ఆసియా క్రీడల్లో నైతే నాలుగు స్వర్ణాలు, అన్నింటా ఆసియా రికార్డులూ ఉషవే! జకార్తాలో అధిక సంఖ్యలో పతకాలు కైవసం చేసుకుంది. ఇలా శతాధిక స్వర్ణ పతకాలు సముపార్జించిన క్రీడాకిరణం – మహోత్తమ తేజం ఆమె. పాతికేళ్ల ప్రాయంలో నే అపూర్వ అపురూప బహూకృతులతో 'ఆసాంతం బంగారం'గా జన నీరాజనాలు అందుకున్న ది గ్రేటర్ గ్రేటెస్ట్ ఉష!

**పొంగక, కుంగక...**

అథ్లెట్‌గా అత్యుత్తమ శక్తి సామర్థ్యాలు చాటిన ఉషకు పలు పదుల సంఖ్యలో పురస్కారాలు లభించాయి. అన్నీ ఘన విజయాలేనే అనుకుంటే, క్షణాల తేడాలో పతకాలు కోల్పోయిన సందర్భాలూ ఉన్నాయి. తొలిదశలో రష్యాలోని పోటీల్లో తన కంటూ కలిసి వచ్చిందేమీ లేదు. అమెరికాలో జరిగిన నాటి క్రీడల్లోనూ సెమీస్‌లో అగ్రస్థానం పొందినా, తుదిపోటీల్లో మెడల్ చేజారింది. ఒలింపిక్స్‌కి సంబంధించి, మన దేశం 120 ఏళ్లనాటే తొలిగా పాల్గొంది. శతాబ్దాల క్రితమే మొట్టమొదటిసారిగా భారత బృందం వెళ్లి, అప్పటి నుంచీ ప్రతిసారి ప్రతినిధిగా వ్యవహరిస్తోంది. వేసవి, శీతాకాలంలో సైతం ప్రాతినిధ్యం వహిస్తూ వస్తోంది. అనేక సందర్భాల్లో ఉష తానేమిటో నిరూపించుకుంది. దశాబ్దాల తరబడి రన్నింగ్ ట్రాక్‌ను శాసిస్తూనే వచ్చింది. పేద కుటుంబంలో పుట్టిన తాను అప్పట్లో అనారోగ్య బాధలనూ ఎదుర్కొంది. ఎన్ని సమస్యలు చుట్టు ముట్టినా ఎదిరించి నిలిచింది. ఆసక్తి, ఆ శక్తి ఆమె జీవితానికి బంగారుబాటలు వేశాయి. చిన్నప్పుడు, ప్రభుత్వం అందించిన కొద్దిపాటి ఉపకారవేతనమే ఆధారం. కన్నూర్‌లోని స్పోర్ట్స్ స్కూల్‌కి వెళ్లిన తర్వాతే, స్థితిగతుల్లో కొన్ని మార్పు చేర్పులు సంభవించాయి. అలనాడు ప్రథమంగా రష్యాకు వెళ్లిన భారతీయ క్రీడాకారిణి తాను. సియోల్ క్రీడోత్సవాల్లో ఏషియన్ స్ప్రింట్ క్వీన్‌గా నిలిచింది. అనంతర కాలంలో బృందం తరపున రిలేలో జాతీయ రికార్డులనూ నెలకొల్పింది. బాలికలకు తగినంత శిక్షణ ఇవ్వడానికి అథ్లెటిక్ క్రీడాలయాన్ని ప్రారంభించడమే ఉష జీవితంలోని అత్యంత ముఖ్యాంశం. ఆసియా ఖండంలోనే తిరుగులేని అథ్లెట్‌గా అవతరించి, ఇతరులందరికీ ఆదర్శప్రాయ అయిందామె. సహజ సిద్ధ నైపుణ్యానికి పదునుపెట్టి, అతివల లోకానికి స్ఫూర్తిదాయనిగా ప్రభవించింది. ప్రధానంగా 1984 నుంచీ ఏటేటా పురస్కృతులు వరిస్తూ వచ్చాయి. ఎక్కడో మారుమూల ప్రాంతం నుంచి వచ్చి, పార్లమెంటు సభ్యురాలిగా ఎదిగింది. దేశానికి తాను అందించిన సేవ అమూల్యమని సాక్షాత్తు ప్రధాని నరేంద్రమోదీ నుంచే ప్రశంస పొందింది. ఆమె ప్రత్యేకతలు రెండు. ఒకటి – విజయాలకు పొంగకపోవడం, రెండు – అపజయాలకు కుంగకపోవడం. క్రీడారంగం అన్నాక, బరిలోకి దిగాక అన్నీ ఒత్తిళ్లే ఉంటాయి. విజేతలకు సత్కారాలు, పరాజితులకు తిరస్కృతులూ ఎదురవుతూనే ఉంటుంటాయి. ఏవి ఎలా ఉన్నా, అన్నింటినీ సరిసమానంగా స్వీకరించడమే ఆ రాణి విశిష్టత. ఒలింపిక్స్‌లో పాల్గొంటానని ఊహించని ఆమె ఆ సంఘానికి అధ్యక్షురాలు కావడం విశేషం.

**అనుభవాలే ఉపాధ్యాయులు**

ఒలింపిక్ సంఘ అగ్రనేతగా ఉష సాధించాల్సినవి ఎన్నెన్నో. ఎంపీగా ఉంటుండగానే పలు క్రీడాంశాలపై దృష్టి కేంద్రీకరించి ఆమె, ప్రత్యేకంగా అథ్లెటిక్స్‌లో సాధించిన, సాధించాల్సిన వాటిపైన ఆలోచనలను,ఆచరణలను సమీకరించారు.

పారిస్ వేదికగా తదుపరి (2024) ఒలింపిక్స్ జరుగుతాయి. అటు తర్వాత వేదికలు లాస్ ఏంజెల్స్, బ్రిస్బేన్. అనంతరమూ, ఆతిథ్యమిచ్చేందుకు ఇంకా పలు దేశాలు పోటీపడుతున్నాయి. పతకాన్ని సాధించాలనేదే క్రీడాకారులందరి ఏకైక కోరిక. తన దేశాన్ని పతకాల జాబితాలో చూసుకోవాలన్నదే ఆశ, ఆశయం. విశ్వక్రీడల నిర్వహణ దేశంగా వెలుగులీనాలని మన భారత దేశమూ ఉవ్విళ్లూరుతోంది. ఇదే అంశాన్ని అంతర్జాతీయ ఒలింపిక్స్ సమాఖ్య ఇదివరకే స్పష్టం చేసింది. ఒలింపిక్ నిర్వహణ భారీ వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. అదే సమయంలో కీర్తి పతాకాన్ని సగర్వంగా ప్రపంచమంతటా ఆవిష్కరించేది ఆతిథ్య దేశమే. భారత్ సైతం అదే అభిలషిస్తోంది. వీటన్నింటినీ గమనంలోకి తీసుకున్నప్పుడు, భారత ఒలింపిక్ సంఘం అధినేత్రిగా ఉష తీసుకునే నిర్ణయాల మీద



భవిష్యత్ క్రీడా భారతం ఆధారపడి ఉంటుంది. ఆర్థిక, పాలన, నిర్వహణ, పర్యవేక్షణ, సమన్వయ విభాగాలను దృఢతరం చేయగలిగితేనే భారత్ అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతుంది. ప్రతిసారి ఒలింపిక్ క్రీడోత్సవాల తరుణాన, మనదేశం తరపున ఆడటానికి వెళ్లే వారి సంఖ్యను తగినంత పరిమితం చేయాల్సిన అవసరమైతే ఉంది. విధి విధానాలను తు.చ. తప్పక అనుసరించేలా చేయగలిగితేనే మనకు క్రీడారంగంలో సమున్నత భవిష్యత్తు. వీటిన్నింటి నేపథ్యంలో ఉషకు ఇప్పటికీ ఒక క్రియాత్మక ఆలోచన విధానం ఉందనాలి. అందుకు కారణం ఆమె ఇంత కాలంగా పొందిన క్రీడానుభవాలే తన హయాంలో అద్భుత ఫలితాలనే మనమంతా మనసారా ఆశించవచ్చు.

ఆమె విజయ వర్తమానానికి భావికీ అన్వయించవచ్చు. ఈ రీత్యా చూసినప్పుడు, అధ్యక్షురాలిగా ఆమె ఎన్నిక నిస్సందేహంగా ఆశాజనకమే. వేచి చూద్దాం... ఎటువంటి సానుకుల ఫలితాలు భారత్ ఖాతాలో చేరి సువార్ణక్షరాలుగా ధగధగలాడతాయో! ★

**గమనిక:** నవంబర్ 28 – డిసెంబర్ 04 సంచిక ముఖపత్ర కథనంలో ఇండోనేసియా రాజధాని జకార్తాకి బదులు బాలి అని ప్రచురితమయింది. అలాగే 'నాలుగో స్తంభమూ కూలిపోయింది!' అన్న శీర్షికన ప్రచురించిన వ్యాసంలో 'తేనె మనసులు' చూసి రామ్మోహన్‌ను ఆంధ్రా దేవానంద్ అన్న ప్రేక్షకులే 'గూఢచారి 116' చూసి కృష్ణను ఆంధ్రా జేమ్స్‌బాండ్ అంటూ కీర్తించారని చదువుకోగలరు. పొరపాట్లకు చింతిస్తున్నాం.

# గోవా విముక్తి.

**భారతదేశం బ్రిటిష్ పాలనలో రెండు శతాబ్దాల పాటు ఉంటే, పోర్చుగీసువారు నాలుగున్నర శతాబ్దాలు కొనసాగారు. ఆగస్ట్ 15, 1947న బ్రిటిష్ పాలన నుంచి భారత్ స్వాతంత్ర్యం పొందినా, కొన్ని భాగాలు పోర్చుగీస్, ఫ్రెంచ్ పాలనలో మగ్గిపోయాయి. ఇందులో గోవా ఒకటి. గోవా ప్రజలు భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో పోర్చుగీసు పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. ఆర్ఎస్ఎస్, జనసంఘ్ కార్యకర్తలతో పాటు ఎందరో సత్యాగ్రహులు భాగస్వాములయ్యారు. డిసెంబర్ 19,1961న గోవా భారతదేశంలో విలీనమైంది.**



భారతదేశంలో వలస పాలనకి, సాంస్కృతిక ముద్రను తుడిచివేయడానికి, మతమార్పిడులకి, సంపద కొల్లగొట్టడానికి మార్గం ఏర్పరచిన యూరోపియన్లలో మొదటివారు పోర్చుగీసువారు. పోర్చుగీసు నావికుడు వాస్కోడిగామా 1498లో తాను కొత్తగా కనిపెట్టానని చెప్పుకున్న సముద్ర మార్గంలో కేరళలోని కాలికట్ (నేటి కోజికోడ్)లో అడుగుపెట్టాడు. అప్పటికే ఈ ప్రాంత పాలకులు సముద్రమార్గంలో దేశ విదేశాలతో సుగంధద్రవ్యాల వ్యాపారం చేస్తున్నారు.

వాస్కోడిగామా రెండోసారి 1502లో 25 ఓడలు, వేలాదిమంది సైన్యం, పెద్ద ఫిరంగులతో వచ్చి కాలికట్ తీరం సమీపం నుంచి, ఆ రాజ్యంపై తుపాకులతో దాడి చేసాడు. రాజు జామోరిన్ పంపించిన దూత చెవులు, పెదవులు కోసి, కుక్క చెవులు అతికించి అవమానించి పంపించాడు. అలా భారతీయులపై పోర్చుగీస్ క్రూరత్వం ప్రారంభమైంది. అక్కడి నుంచి గోవాకు సాగింది.

**పరశురామ క్షేత్రం గోవాపురి**

పోర్చుగీసువారి రాకకు ముందు నుంచే గోవా వైభవ స్థితిలో ఉంది. శ్రీ మహావిష్ణువు అవతారమైన పరశురాముడు కన్యాకుమారి నుంచి సప్తకొంకణ వరకు గల భూమిని, సముద్రం నుంచి వెలికితీశాడని సహ్యాద్రిఖండం పురాణగాథ చెబుతోంది. గోవాను యాత్రికులు -'స్వర్ణ గోవా' అని అభివర్ణిం చారు. పశ్చిమ దేశాలకు, దినుసులు, సుగంధ ద్రవ్యాల ఎగుమతులకు గోవా ముఖ్య రేవు పట్టణం.

**పోర్చుగీసు క్రూరత్వం, మత మార్పిడులు**

పోర్చుగీసు పాలన మొదలైన తర్వాత గోవా ప్రజలకు కష్టాలు మొదలయ్యాయి. గోవా విలువైన విదేశీ స్థావరమైనది. పోర్చుగీసు నుండి వచ్చినవారు ఇక్కడ స్థిరపడి, స్థానికులను పెళ్లి చేసుకున్నారు. ఇక్కడి ప్రజలంతా అప్పటి వరకూ హిందువులే. ఫ్రాన్సిస్ జేవియర్ (సెయింట్ జేవియర్) ఆధ్వర్యంలో మతమార్పిడిలు ప్రారంభమయ్యాయి. 1560–1812 మధ్య గోవా ఇంక్విజిషన్ క్రింద స్థానికులను బలవంతంగా క్రైస్తవంలోకి మార్చారు. 1534నాటికి 14 చర్చ్‌లు నిర్మించారు. గోవా క్రైస్తవమవుతుందని పోప్ ఐదో నికోలస్‌కి, 1546లో బిషప్ ఆల్బుకర్క్ హామీ ఇచ్చాడు. 1549 నాటికి వందలాది దేవాలయాలను ధ్వంసం చేసి, వాటి సామగ్రిని, దేవాలయ ఆస్తులను అక్కడ కట్టిన చర్చ్‌లకు అప్పగించారు.

హిందూ వస్త్రధారణ, సంప్రదాయాలు, కళలు, శిల్పాలు, గ్రంథాలు, ఆహార నియమాలు అన్నీ నిషేధించారు. కొంకణి, సంస్కృతం, మరాఠి భాషల గ్రంథాలు తగలబెట్టేవారు. ఎవరు మతం మారుతారో వారికి కుటుంబ ఉమ్మడి ఆస్తి, భూములు లభిస్తాయని రాజు ఆజ్ఞ జారీ చేయడంతో, కొందరు దురాశతో మతం మారారు. అనాథ పిల్లలు, లేక తల్లిదండ్రుల్లో ఒకరు లేకపోయినా, వారిని క్రైస్తవులుగా మార్చాలని 1659లో పోర్చుగీస్ రాజు ఆదేశాలు జారీ చేసాడు. క్రైస్తవంలోకి స్వచ్ఛందంగా మారుతున్న హిందువులకు 15 ఏళ్లపాటు భూమి పన్ను నుంచి మినహాయింపు ఇచ్చారు. హిందువులు ప్రభుత్వ పదవిలో ఉండకుండా ఆంక్షలు విధించారు.

హిందువులను అణచివేయడానికి, శిక్షించడానికి పోర్చుగీస్ వారు–మత విచారణలు–శిక్షలు (Inquisition)' మొదలుపెట్టారు. హిందువులకు అత్యంత క్రూరమైన శిక్షలు వేసి, చిత్రహింసలకు గురిచేసి చంపేవారు–నాలుకలు కోసేయడం, మండుతున్న ఇనుప చువ్వలతో కళ్లు పొడవడం, శరీర భాగాలను కాల్చి చర్మం ఒలిచేయడం, సజీవ దహనం, పేగులు పొడిచి బయటకి లాగడం, మనిషి శరీరాన్ని కొయ్యకు మేకులతో కొట్టడంలాంటి శిక్షలుండేవి. ఇటువంటి శిక్షలకు గురైన వారి సంఖ్య 16,712. వాస్తవానికి ఇంతకన్నా ఎన్నో రెట్లు జరిగాయని అంచనా. మతం మారేందుకు ఇష్టపడని వేలాది మంది ఇరుగుపొరుగు ప్రాంతాలకు తరలిపోయారు. 1560 సమయంలో, కొంకణీలు దాదాపు 20 వేల కుటుంబాలు, కర్ణాటక, కేరళ తీరప్రాంతాలకు తరలి వెళ్లాయి.

1583లో కొందరు హిందువులు బలవంతపు మతమార్పిడులు, దేవాలయాల విధ్వంసానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ఇది ప్రపంచంలో తెల్లదొరలకి వ్యతిరేకంగా జరిగిన తొలి తిరుగుబాటు. ఇదే కంకోలిమ్ తిరుగుబాటు. పోర్చుగీస్ ప్రభుత్వం దీన్ని క్రూరంగా అణచివేసింది. ఎంత క్రూరంగా హింసించి ఊచకోత కోసినా, గోవా హిందువులు ప్రతిఘటించి తమ ధర్మాన్ని, సంస్కృతిని కొంతవరకు నిలబెట్టుకున్నారు. ఈనాటికి కూడా కాథలిక్ చర్చ్, భారతదేశాన్ని, హిందువులని ఆ దురాగతాలకు క్షమాపణ కోరలేదు. ఏకే ప్రియోల్కర్ వ్రాసిన 'ది గోవా ఇన్క్విసిషన్', ఇతర పుస్తకాలలో ఈ వివరాలు ఉన్నాయి.

**భారత స్వాతంత్ర్యంతో గోవాలో కుదుపు**

ఆగస్ట్ 15,1947న భారత్ స్వాతంత్ర్యం పొందింది. కానీ తమ అధీనంలోని ప్రాంతాలను విడిచి పెట్టేందుకు పోర్చుగీసువారు, ఫ్రెంచ్‌వారు ఒప్పుకోలేదు. 1932లో ఆంటోనియో డి ఒలివేరా సలాజర్ నియంతృత్వం క్రిందకు గోవా వచ్చిన తర్వాత, పరిస్థితులు మరింత దిగజారాయి. ప్రజలకు ప్రాథమిక హక్కులు కరవయ్యాయి. సభలు, సమావేశాలు, పత్రికా స్వాతంత్ర్య హక్కులను తొలగించడమే కాదు, శుభలేఖలను కూడా సెన్సార్ చేశారు. భారత స్వాతంత్ర్యోద్యమ ప్రభావంతో పోర్చుగీసు పాలనకు చరమగీతం పాడి తాము కూడా భారతదేశంలో విలీనం కావాలని స్థానికులు భావించారు. ఇతర ప్రాంతాల ప్రజలు కూడా మద్దతు పలికారు. పాలకులు అప్రమత్తమై, అనేకమంది ఆందోళనకారులను, విప్లవకారులను అరెస్టు చేసి జైళ్లలో పెట్టారు. 1946 నుంచి 1961 మధ్య కాలంలో గోవా విముక్తి కోసం వేలాది మంది భారతీయులు ప్రాణాలు అర్పించారు.

**బ్రిటిష్‌వారి కన్నా దారుణం**

డాక్టర్ రామ మనోహర్ లోహియా అనారోగ్య కారణంగా కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాలను



# .. ఓ వీరగాథ

కున్నారు. తన స్నేహితుడు డాక్టర్ జూలియో మెనెజెస్ ఆహ్వానం మేరకు గోవా వెళ్లారు. అక్కడకు వెళ్లాక లోహియాకు అర్థమైన విషయం ఏమిటంటే బ్రిటిష్ పాలనకన్నా పోర్చుగీసు పాలన చాలా ఘోరంగా, క్రూరంగా ఉంది. తన విశ్రాంతి సంగతి పక్కన పెట్టి గోవాలో పౌర హక్కుల కోసం ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. జూన్ 18, 1946న లోహియా 200 మందిని సమావేశపరిచి పోర్చుగీస్ పాలనకు, అణచివేతకు వ్యతిరేకంగా గొంతు విప్పారు. పోలీసులు ఆయన్ని నిర్బంధించి మార్మగోవా జైల్లో పెట్టారు. విషయం తెలుసుకున్న మహాత్మాగాంధీ తన 'హరిజన్' పత్రికలో పోర్చుగీస్ ప్రభుత్వ తీరును విమర్శించారు. లోహియాను జైల్లో పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆ తర్వాత పోర్చుగీసు పోలీసులు లోహియాను గోవా సరిహద్దుల బయట విడిచి, గోవా రాకుండా ఐదేళ్ల నిషేధం విధించారు. ఈ ఘటన గోవా స్వాతంత్ర్య పోరాటంలో ఒక మలుపు. లోహియా మళ్లీ గోవా వెళ్లారు. ఆయన్ని రైల్వే స్టేషన్‌లోనే అరెస్ట్ చేసారు. పదిరోజులు జైల్లో ఉంచి, సరిహద్దుల్లో విడిచిపెట్టారు. డాక్టర్ లోహియా ప్రేరణతో 1954లో 'గోవా విమోచన సహాయక సమితి' ఏర్పడింది. ఈ సమితి సభ్యులు సత్యాగ్రహం, శాసనోల్లంఘన పాటిస్తూ ఉద్యమాన్ని నడిపించారు. ఆ విముక్తి పోరాటంలో గాంధీజీ, ఆచార్య నరేంద్ర దేవ్ స్థాపించిన ప్రజా సోషలిస్ట్ పార్టీ సభ్యులు మాత్రమే లోహియాకు మద్దతుగా నిలిచారు. గోవా వైపు దృష్టి సారిస్తే బ్రిటిష్‌వారితో చేస్తున్న ప్రధాన పోరాటం దెబ్బ తింటుందని నెహ్రూ భావించారు.

లోహియా ముంబయిలో నివసిస్తున్న గోవా ప్రజలను సంఘటితం చేసి, ఉద్యమానికి సన్నాహాలు చేసారు. కానీ గోమంతక్ ప్రజలు తమ పోరాటాన్ని తామే చెయ్యాలని గాంధీ భావించారు. తరువాత గోవా పోరాటం క్షీణించింది.

**ఆజాద్ గోమంతక్ దళ్**

గోవాను విముక్తి చేసేందుకు ఆజాద్ గోమంత్ దళ్ అనే విప్లవ పార్టీ ప్రారంభమైంది. విశ్వనాథ్ లవాండే, నారాయణ్ హరి నాయక్, దత్తాత్రేయ్ దేశ్‌పాండే, ప్రభాకర్ సినారి కలిసి ఈ పార్టీని స్థాపించారు. ఆజాద్ గోమంత్ దళ్ కార్యకర్తలను పోర్చుగీసు ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టింది. కొందరిని ఆఫ్రికా ఖండంలోని అంగోలా జైల్లో నిర్బంధించారు. విశ్వనాథ్ లవాండే, ప్రభాకర్ సినారి జైలునుంచీ తప్పించుకోగలిగారు. సుదీర్ఘ కాలం పాటూ వారు తమ విప్లవోద్యమాన్ని కొనసాగించారు. ఆజాద్ గోమంతక్ దళ్ గోవా విముక్తి పోరాటానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సహకారం కూడా తీసుకుంది. పుణేకు చెందిన మల్లయోధుడు నానా కాజ్రేకర్, బొంబాయికి చెందిన సంగీత దర్శకుడు, ప్రముఖ జాతీయవాది సుధీర్ ఫడ్కేతో పాటు మరి కొందరు యునైటెడ్ ఫ్రంట్ ఆఫ్ లిబరేషన్ అనే కూటమిని ఏర్పాటు చేశారు.

**ఎందరో యోధుల పోరాటం**

రామనోహర్ లోహియా శిష్యుడు మధులిమాయే గోవా పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారు. జూలై 1955లో పెద్ద సత్యాగ్రహానికి నాయకత్వం వహించి గోవాలోకి ప్రవేశించారు. పోర్చుగీసు ప్రభుత్వం ఆయన్ని అరెస్టు చేసి రెండేళ్లపాటు పోర్చుగల్ జైలులో పెట్టింది. అక్కడ మధులిమాయే చాలా కష్టాలు ఎదుర్కొన్నాడు. కానీ పోరాటాన్ని వదిలిపెట్టలేదు.

గోవా విముక్తి ఉద్యమ నాయకుడు మోహన్ రానడే వీర సావర్కర్ బోధనలతో ప్రభావితుడై గోవా విముక్తి పోరాటంలోకి దిగారు. పోర్చుగీసు పోలీస్ అవుట్ పోస్టులపై దాడి చేశారు. దీంతో రానడేను అరెస్టు చేసి పోర్చుగల్‌లోని లిస్బన్ సమీపంలోని కాక్సియాస్ కోటలో బంధించారు. 1961లో గోవా విముక్తి పొందిన తర్వాత కూడా ఆయన జైలు జీవితాన్ని అనుభవించాడు. గోవా స్వాతంత్ర్యం కోసం తొలి ప్రాణత్యాగం చేసిన యోధుడు బాలారాయ మపారి. ఆజాద్ గోమంతక్ దళ్ సభ్యుడు. గోవా, దాద్రా, నగర్ హవేలీలను విముక్తి చేయడానికి విప్లవకారులకు ఆయుధాలు కొనుగోలు చేయడానికి డబ్బును సేకరించడానికి ప్రముఖ నేపథ్య గాయని లతా మంగేష్కర్ పుణేలో సంగీత కచేరీ చేశారు.

**స్వయంసేవకుల పాత్ర**

1955లో గోవా రాజధాని పనాజీ సచివాలయం మీద తొలిసారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన వ్యక్తి ఒక స్వయంసేవక్. ఆయనే జగన్నాథ్ జోషి. గోవాలో అధ్యాపకునిగా పనిచేసిన జగన్నాథ్ జోషి 1961లో గోవా విముక్తమైన తరువాత కూడా 17 ఏళ్లు లిస్బన్ జైలులో ఉన్నాడు. గోవాను భారత్‌లో విలీనం చేసే విషయంలో ప్రధాని నెహ్రూ ప్రభుత్వం వెనుకాడుతున్న సమయంలో అక్కడ సత్యాగ్రహ ఉద్యమం ప్రారంభించి, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడంలో ఈ రెండు సంస్థలు నిర్ణయాత్మక పాత్ర వహించాయి. ఇతర పార్టీల సత్యాగ్రహులకన్నా జనసంఘ్, ఆర్ఎస్ఎస్‌లకు చెందిన సత్యాగ్రహులు నాలుగు రెట్లు అధికం. ఆగస్టు 2, 1954న దాద్రా, నగార్ హవేలీలలోనికి వందమంది స్వయం సేవకులు జొరబడ్డారు. పుణే సంఘచాలక్ వినాయక రావు ఆప్టే నేతృత్వంలో ఈ దాడి జరిగింది. గొరిల్లా వ్యూహాన్ని రూపొందించి, సెల్వాసాలోని ప్రధాన పోలీసు కేంద్రకార్యాలయంపై దాడి చేసి, అక్కడి175 మంది సైనికులు బేషరతుగా లొంగిపోయేటట్లు చేశారు. త్రివర్ణ పతాకం ఎగరవేశారు. ఆ ప్రాంతాన్ని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించారు. ఈ పోరాటం గోవా విముక్తి దిశగా మరింత స్ఫూర్తిని నింపింది.

**ప్రతిపక్షాలకు జనసంఘ్ లేఖలు**

గోవా విముక్తికి పోలీస్ చర్య లేదా సత్యాగ్రహమే మార్గమని జనసంఘ్ స్పష్టం చేయగా, ఆ రెండింటికి నెహ్రూ సిద్ధంగా లేరు. జనసంఘ్ అధ్యక్షుడు ప్రేమనాథ్ డోగ్రా సత్యాగ్రహంలో పాల్గొనాలని కోరుతూ అన్ని పార్టీలకు పలు లేఖలు రాసారు. అయితే జనసంఘ్‌తో కలిసి పోరాడేందుకు చాలా పార్టీలు విముఖత వ్యక్తం చేశాయి. అఖిల పక్ష కమిటీ ఏర్పాటు చేయాలని జనసంఘ్ డిమాండ్ చేసింది. సత్యాగ్రహంలో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొన్నా, కాంగ్రెస్ దూరంగానే ఉండిపోయింది. పైగా జులై 23,1955న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై గోవా ప్రజలు మాత్రమే ఉద్యమంలో పాల్గొనాలని, భారత దేశ ప్రజలు పాల్గొనరాదని తీర్మానం చేయడం ద్వారా, విముక్తి పోరాటానికి ద్రోహం చేసింది. కాంగ్రెస్ ధోరణిని ఎండగట్టిన జనసంఘ్ గోవా భారత్‌లో అంతర్భాగమే అని స్పష్టం చేసింది. దేశ స్వతంత్ర పోరాటంలో గోవా ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని గుర్తు చేసింది. కమ్యూనిస్ట్ పార్టీ గోవాలో పోలీస్ చర్యకు డిమాండ్ చేసినా కాంగ్రెస్ తీర్మానాన్ని బలపరిచింది. చివరకు ప్రజల మనోభావాలు గ్రహించిన నెహ్రూ ఆగష్టు 8, 1955 నుండి భారత్‌లో పోర్చుగీస్ రాయబార కార్యాలయం మూసేస్తున్నట్లు ప్రకటించారు.

**నెహ్రూకు గురూజీ హితవు**

గోవాలో పోలీస్ చర్య తీసుకొని, విముక్తం చేసేందుకు ఇంతకంటే మంచి అవకాశం మరొకటి ఉండదని ఆర్ఎస్ఎస్ రెండో సర్ సంఘచాలక్

మాధవరావు సదాశివరావు గోళ్వల్కర్ (గురుజీ) నెహ్రూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి చర్య అంతర్జాతీయంగా మన ప్రతిష్టను పెంచుతుందని, మనల్ని బెదిరిస్తున్న పొరుగు దేశాలకు పాఠాలు అందిస్తుందని హితవు చెప్పారు. “గోవా విముక్తి ఉద్యమానికి మద్దతు ఇవ్వబోమని ప్రకటించడం ద్వారా విమోచన ఉద్యమానికి భారత ప్రభుత్వం వెన్నుపోటు పొడిచింది. భారత పౌరులపై జరుగుతున్న ఈ అమానవీయ కాల్పులపై స్పందించి ఇప్పటికైనా విదేశీ బానిసత్వం నుంచి మన మాతృభూమిలో విలీనం చేసే చర్యలు తీసుకోవాలి” అంటూ గురుజీ ఒక ప్రకటన విడుదల చేశారు.

**సత్యాగ్రహులపై కాల్పులు**

జూన్ 13, 1955న, కర్ణాటకకు చెందిన సీనియర్ అఖిల భారత జనసంఘ్ కార్యదర్శి జగన్నాథరావు జోషి గోవా ముక్తి విమోచన సమితి పేరుతో వేలాది మందితో గోవా సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. వీరంతా స్వయంసేవకులే. ఈ యాత్ర గోవా సరిహద్దుకు చేరుకోగానే, పోర్చుగీస్ పోలీసులు సత్యాగ్రహులపై లాఠీచార్జ్, కాల్పులు జరిపారు. జగన్నాథరావు జోషిని నిర్బంధించారు. జోషి 'కర్ణాటక కేసరి'గా గుర్తింపు పొందారు. పోర్చుగీస్ పోలీసుల చిత్రహింసలతో జగన్నాథరావు జోషి, మహారాష్ట్ర జనసంఘ్ ఉపాధ్యక్షుడు అన్నా సాహెబ్ కావడిల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. జోషి నేతృత్వంలోని జనసంఘ్‌కు చెందిన ఇద్దరు సత్యాగ్రహులు మరణించారు. వారిలో ఒకరు మధురకు చెందిన అమీర్‌చంద్ గుప్తా. దేశం నలుమూలల నుండి వెల్లువలా వస్తున్న సత్యాగ్రహులకు గోవా సరిహద్దు వెంబడి భోజన వసతి సమకూర్చే కార్యాన్ని స్వయంసేవకులు తమ భుజస్కంధాలపై వేసుకున్నారు.




సరస్వతి ఆప్టే 'తాయ్' నేతృత్వంలోని రాష్ట్ర సేవిక సమితి కూడా ఉద్యమంలో పాల్గొంది. పూణేలో సత్యాగ్రహులకు ఆహారం మొదలైనవి ఏర్పాటు చేసింది. ఆగష్టు 15, 1955న, గోవాలో మోహ రించిన పోర్చుగీసు సైన్యం సత్యాగ్రహులపై కాల్పులు జరిపింది. దాదాపు 51 మందిని చంపింది.

సరస్వతి ఆప్టే 'తాయి' నేతృత్వంలోని రాష్ట్ర సేవిక సమితి కూడా ఉద్యమంలో పాల్గొంది. పూణేలో సత్యాగ్రహులకు ఆహారం మొదలైనవి ఏర్పాటు చేసింది. ఆగష్టు 15, 1955న, గోవాలో మోహరించిన పోర్చుగీసు సైన్యం సత్యాగ్రహులపై కాల్పులు జరిపింది. దాదాపు 51 మందిని చంపింది. సత్యాగ్రహ బృందాలకు నాయకత్వం వహించిన స్వయంసేవకులలో మధ్యభారత్ బృందానికి నాయకత్వం వహించిన ఉజ్జయినికి చెందిన రాజాభావు మహంకాళ్ ఒకరు. రాజాభావు గోవా సరిహద్దువైపు చేరేలోగానే సత్యాగ్రహుల మొదటి మూడు వరుసలపై కాల్పులు జరిగాయి. వారు గాయపడి నేలకూలారు. సాగర్‌కు చెందిన సాహసి సహోదరాదేవి గాయపడి క్రింద పడగానే రాజాభావు ఆమె చేతిలోని త్రివర్ణ పతాకాన్ని తానందుకుని 'భారత్ మాతాకీ జై' అని గర్జిస్తూ ముందుకు దూకారు. అంతలోనే దూసుకు వచ్చిన ఒక బుల్లెట్ వారి కంటిని చీల్చుకుపోగా వారు నేలకూలారు. స్పృహలో ఉన్న కొద్దిక్షణాల్లోనే పతాకాన్ని, గాయపడిన సత్యగ్రహులను జాగ్రత్తగా చూసుకోమని ఆదేశాలు ఇచ్చారు. 40 ఏళ్ల సుభద్ర బాయి ధైర్యం ఝాన్సీ రాణిని గుర్తు చేసింది. ఆమె ఒక సత్యాగ్రహి నుండి జెండాను తీసుకొని తన ఛాతీపై బుల్లెట్ తగిలినా లెక్క చేయకుండా ముందుకు సాగింది. ఢిల్లీలో జనసంఘ్ ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభలో త్యాగధనులకు నివాళులు అర్పిస్తూ పోలీసు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

**తెలుగు యువకుడు సూరి త్యాగం**

కృష్ణాజిల్లా ఉయ్యూరుకి చెందిన సూరి సీతారాం అనే 18 ఏళ్ల యువ కిశోరం తన మిత్రులు 15 మందితో గోవా సత్యాగ్రహానికి బయలుదేరాడు. ఏ ఒక్కరూ తల్లితండ్రులకు సమాచారం ఇవ్వలేదు. రైలులో దేశభక్తి గీతాలు పాడుకుంటూ బయలు దేరారు. కానీ గోవా చేరకుండానే వీరిని దించేశారు. రైలు పట్టాల వెంటే నడుస్తూ ఆగస్ట్ 15కి గోవా దగ్గరకు చేరుకున్నారు. కాళ్లు పగిలి, అలసిపోయిన వీరు పోర్చుగీస్ సైన్యం కంటపడ్డారు. వెంటనే తుపాకులతో కాల్చడం మొదలు పెట్టారు. సూరి సీతారాం తన ఛాతిని చూపిస్తూ ముందుకు సాగాడు. కాల్పుల్లో గాయపడి నేలకొరిగాడు. అప్పటికే గోవాలో కనీసం 150 మంది పోర్చుగీస్ వాళ్ల చేతిలో హతమయ్యారు. కానీ పోర్చుగీస్ వారు కేవలం 20 మంది మాత్రమే చనిపోయారని చెప్పారు.

పోర్చుగీసు పోలీసులు సూరి సీతారాం బలిదానాన్ని బయటకు రాకుండా దాచేందుకు ఆయన శవాన్ని కిరోసిన్‌తో కాల్చివేశారు. ఇది చూసిన సీతారాం మిత్రులు తండ్రి సూరి శోభనాచలపతికి, గోవా స్వాతంత్ర్య విముక్తి సమితికి వెల్లడించారు. ఉయ్యూరులో సూరి జ్ఞాపకార్థం ట్రస్టు స్థాపించి ఆయన విగ్రహం ఆవిష్కరించారు. గోవా స్వాతంత్ర్య వీరుల మ్యూజియంలో, ఎర్రకోటలో కూడా సూరి చిత్రపటం ఉంది.

**ఆపరేషన్ విజయ్‌తో విముక్తి**

దాద్రా, నగర్ హవేలీ విముక్తి తర్వాత, గోవాను విడిపించేందుకు భారత ప్రభుత్వం సైన్యాన్ని ఉపయోగిస్తుందని అందరూ భావించారు. కానీ ప్రధాని నెహ్రూ అందుకు సిద్ధంగా లేరు. ఇందుకు కారణం పోర్చుగల్ నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో)లో సభ్య దేశం. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన భారత్ నాటోతో ప్రత్యక్ష వివాదం కొని తెచ్చుకోవడానికి సిద్ధంగా లేదు. మరోవైపు 1961లో ఢిల్లీలో జరిగిన ఆఫ్రో–ఆసియన్ సదస్సులో కొన్ని దేశాలు గోవాపై భారతదేశ ద్వంద్వ వైఖరిని ప్రశ్నించాయి.


అయినప్పటికీ పోర్చుగీసువారు గోవాను విడిచిపెట్టడానికి సిద్ధంగా లేరు. తర్వాత కాలంలో పరిణామాలు వేగంగా మారిపోయాయి. 1961 నవంబర్‌లో పోర్చుగీస్ సైన్యం గోవా మత్స్యకారులపై కాల్పులు జరిపింది. ఒకరు మరణించారు. దీంతో వాతావరణం పూర్తిగా మారింది. భారత రక్షణ మంత్రి వీకే కృష్ణమీనన్, నెహ్రూ కలిసి ఒక అత్యవసర సమావేశం ఏర్పాటు చేసారు. గోవాను పోర్చుగీసు పాలన నుంచి విముక్తం చేసేందుకు నిర్ణయించక తప్పలేదు. ఇదే ఆపరేషన్ విజయ్. దీని కోసం డిసెంబర్ 17న 30వేల మంది సైనికులను గోవా పంపించాలని నిర్ణయించారు. జనరల్ జె.ఎన్.చౌదరి నాయకత్వం వహించారు. వాయుసేన, నౌకాదళం కూడా ఇందులో పాల్గొన్నాయి. భారత సైన్యాన్ని అడ్డుకోవడానికి, పోర్చుగీసు సైనికులు వాస్కో దగ్గర ఉన్న వంతెనను పేల్చి వేసారు. అయితే, ఆ ఆపరేషన్ ప్రారంభించిన 36 గంటల్లోనే పోర్చుగీసు ప్రభుత్వం లొంగిపోయింది. పోర్చుగీస్ జనరల్ మాన్యుయేల్ ఆంటోనియో వసాలో ఎ సెల్వా లొంగుబాటు పత్రం మీద సంతకం పెట్టేసారు. ఈ యుద్ధంలో 22మంది భారతీయ జవానులు అమరులయ్యారు 31 మంది పోర్చుగీసు సైనికులు మరణించగా.. 4,668 మంది పోర్చుగీసు సైనికులను బందీలుగా పట్టుకున్నారు. భారతదేశంలో 451 ఏళ్ల పోర్చుగీసు పాలనకు డిసెంబర్ 19, 1961న తెర పడింది. కానీ 1974 వరకు పోర్చుగీసు ప్రభుత్వం గోవాను భారతదేశంలో అంతర్భాగంగా అంగీకరించలేదు. మే 30, 1987న గోవాను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరిచారు. అది దేశంలో 25వ రాష్ట్రం అయ్యింది. గోవాను స్వతంత్రంగా చూడాలనుకున్న లోహియా కల, జనసంఘ్ ఆశయం నెరవేరాయి. కానీ అంతిమంగా పోలీసు చర్యతోనే గోవా విముక్తి సాధ్యపడింది. ★

# మనిషిని మరో కోణం నుంచి చూసినప్పుడు...

కాలం కథా రచనను ప్రభావితం చేస్తూనే ఉంటుంది. ఇందుకు ఏ రచన, దాని రచయితా మినహాయింపు కాదు. కథ లేదా మరొక ప్రక్రియ పదునెక్కుతుంది. లేదా పలచబడుతూ ఉంటుంది. ప్రముఖ కథకుడు, నవలాకర్త, విమర్శకుడు వి. రాజారామమోహనరావు కథల విషయంలోను ఇది వర్తిస్తుంది. 1966లో 'కృష్ణాపత్రిక' ప్రచురించిన తన తొలి కథ 'ఒక్కక్షణం' మొదలు, 1975లో 'కేకలు' వారపత్రికలో వెలువడిన 'నలిగిన కోరిక' వరకు సాగిన కథా ప్రస్థానమే 'మనసుకు మరోవేపు' సంకలనం. మనసుకు బాగా దగ్గరైన వారిని పదేళ్ల తరువాత చూడబోతుంటే ఆ భావన వేరుగా ఉంటుంది. ఆ సమయంలో కాలం మనుషుల మీద వేసే ముద్రను మరచిపోతాం.పదేళ్లనాటి చిత్రమే మానసం మీద ఉంటుంది. 'నలిగిన కోరిక' అనే చిన్న కథలో ఇంత పెద్ద కాన్వాస్‌ను రచయిత చిత్రించారు. తన కథలలోను ఇలాంటి మార్పును మీరు చూసి ఉంటారని రచయిత చెప్పినట్టయింది. ఏదో కొనుక్కురమ్మని కూతురు ఇచ్చిన రూపాయి ఆ వృద్ధుడి చేతి నుంచి పడిపోయింది. అందుకు కూతురు ఒక్క క్షణం నిష్ఠురమాడుతుంది. ఇంట్లోంచి వెళ్లిపోవాలన్నంత ఆవేశం వస్తుందతడికి. అలాగే మంచం మీద పడి నిద్రపోతాడు. కొద్దిసేపటి తరువాతే మళ్లీ ఆ కూతురే వచ్చి లేపితే నేను తిననంటాడు. నువ్వు తినకపోతే నేనూ తినను అని కూర్చుంటుంది కూతురు. లేచి వెళతాడు. ఏదైన ఒక్క క్షణమే కదా! తాత్కాలిక కలతలతోనే జీవితాలు చెదిరిపోకూడదని చెప్పే ఈ కథ 'ఒక్క క్షణం' ఇవాళ్టి తరానికి వినిపిస్తే మంచిది.

శ్రమజీవుల కంటే, పరాన్నజీవులకే బతుకు భరోసా ఎక్కువ కాబోలు. నిజంగా కష్టపడి పంట పండించే రైతు కంటే, దళారీ బతుకే బాగుంటోందని ఇప్పుడు అంతా అంగీకరించే వాస్తవం. 'ఎగరటానికి రెక్కలఖ్ఖర్లేదు' కథ ఇదే చెబుతుంది. దోపిడీ మనస్తత్వం మనిషికి సహజంగా ఉండదు. పరిస్థితులు నేర్పిస్తాయంతే. ఇందులో వెంకటి అనే పదమూడేళ్ల కుర్రాడు కాయకష్టం చేయాలన్న ఆలోచనలోనే ఉంటాడు. ఏవేవో పనులు చేస్తాడు ముందు. ఎల్లమ్మ అనే మహిళ తన చీకటి వృత్తికి ఇతడిని ఆసరా చేసుకోవాలని చూసినా లొంగడు కూడా. రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల బ్యాగులూ, బరువులూ మోసే పనికోసం చాటుగా వస్తాడు. అతడు లైసెన్సు ఉన్న పోర్టర్ కాదు. నడి వేసవిలో జేబులో పది పైసలు, ఒంట్లో కావలసినంత నిస్సత్తువ తప్ప ఏమీ లేని సమయంలో అతడు ముప్పయ్ పైసలకి బ్యాగులు ఎత్తుకుంటాడు. మరొక పోర్టర్ వచ్చి దాడి చేస్తాడు. వెంకటి మరొక అవతారం ఎత్తాడు. తన కంటే చిన్న వాడైన నర్సిగాడిని తెచ్చి తను చిడతలు వాయిస్తూ తువ్వాలు పరుస్తాడు. జనం మూగారు. డబ్బులు రాలాయి. చిడతలు ఆపి చుట్టూ చూశాడు. అక్కడ మళ్లీ ఎల్లమ్మ ప్రత్యక్షమయింది. ఈసారి ఆమెను చూసి వెంకటి ఈసడించుకోలేదు. ఇలా కథ ముగుస్తుంది. అధో జగత్తు మీద కొత్త చూపునకు అవకాశం ఇచ్చే కథ ఇది.

'చిరిగిన తెరచాప' మరొక కథ. నాలుగు దశాబ్దాల క్రితం ఒక చిరుద్యోగి భార్య ఎలా ఉండేది? ఆమె ఈ కథలో లీలామాత్రంగా మనకు జానకి




**మనసుకు మరోవేపు (కథలు)**
**రచన:** వి. రాజారామమోహనరావు,
**ప్రతులకు:** అనల్ప బుక్ కంపెనీ,
35-69/1, సెకెండ్ ఫ్లోర్, జీకే కాలనీ బస్టాప్,
సికింద్రాబాద్, తెలంగాణ.
సెల్: 709 3800 303.
**పేజీలు:** 240, **వెల:** రూ.275/-

రూపంలో కనిపిస్తుంది. సత్యమనే చిరుద్యోగి భార్యకు లోదుస్తు కొనివ్వడానికి పడిన కష్టం ఈ కథలో ఉంది. అయినా సర్దుకుపోతూ, భర్తని రేపటి జీవితానికి ఆమె ఎలా సిద్ధం చేసిందో ఈ కథలో చెప్పారు. జానకి పాత్ర చిత్రణ హృద్యంగా ఉంది. ఈ సంకలనానికి శీర్షికగా ఉంచిన 'మనసుకు మరోవేపు' కథ ఎంతో విశిష్టమైనది. నారాయుడు పాడుతుంటే, చంటి (చిన్నపిల్లవాడు) ఆడుతూ ఉంటాడు. నారాయుడికి దగ్గరైన స్త్రీ సావిత్రి. చంటి కాళ్ల నొప్పులు, తిమ్మిర్లు, ఆఖరికి జ్వరం కూడా నారాయుడిని కదిలించవు. ఒకరోజు సావిత్రి చంటిని వదిలించుకుంటే మనం మరింత స్వేచ్ఛగా ఉండొచ్చునని హితబోధ చేస్తుంది. చంటి లేకుండా బతకడం సాధ్యం కాదని తెలిసినా సావిత్రి మీద మోజుతో జ్వరంతో బాధపడుతున్న చంటిని వదిలిపెట్టి ఆమెను తీసుకుని వెళ్లిపోతాడు. నిజానికి అక్కా అని పిలిచే చంటి మీద ప్రేమతో సావిత్రి ఈ ఎత్తు వేస్తుంది. చంటి లేకపోతే బతకలేనిది నారాయుడే. కానీ లోకంపోకడ పూర్తిగా తెలియని చంటికి ఆ విషయం తెలియదు. నారాయుడి నుంచి దూరం చేయడం ద్వారా ఆ విషయం చంటికి తెలియచెబుతుందామె. అదే మనసుకు మరోవేపు.

మానవత్వం ఎక్కడ గాయపడినా సానుభూతి ఉండాలి. అది చాలీచాలని జీతంతో బతికే చిరుద్యోగి విషయంలో కావచ్చు. భిక్షకుల జీవితంలోనూ కావచ్చు. వెలియాలి విషయంలో కావచ్చు. దాని పట్ల స్పందించడం, ఆ జీవితాలకు కథా రూపం ఇవ్వడం రచయితలు బాధ్యతగానే స్వీకరిస్తారు. కానీ వీరి సంఖ్య తక్కువ. జీవితం ఎవరిదైనా అది గాయపడితే స్పందించడం మనిషి బాధ్యత అన్న స్పృహతో రామమోహనరావు రచనలు చేశారు. 'రక్షణ' అన్న కథ ఒక ప్రశ్నతో ముగుస్తుంది. ఇందులో ఒక నిరుద్యోగి, మతిస్థిమితం లేని ఒక యువతి ప్రధాన పాత్రలు. తను ఉన్న వీధిలోనే పిల్లలు ఆమెను రాళ్లతో, కర్రలతో కొడుతుంటే వెళ్లి ఆపాడు. అక్కడ మనిషిగా కనిపిస్తాడు. కానీ రాత్రి ఆమెకు అనుకోకుండా అన్నం పెట్టి తరువాత మృగ మయ్యాడు. అన్నీ సక్రమంగా ఉన్న మనుషులకే రక్షణ లేని వ్యవస్థలో అలాంటి వాళ్ల రక్షణకి దిక్కెవరు? అంటూ కథ ముగించారు రచయిత. ఏదైనా జరిగితే అలాంటి జీవితాలు ఏమైపోతాయి? అది మిగిలిన సమాజం వేసుకోవలసిన ప్రశ్న కూడా. ఇలాంటి ఇతివృత్తాలను ఎంచుకోవడం మనిషి బలహీనతల మీద స్వారీ చేయడానికి కాదు. మానవతకు సంబంధించి మనుషులందరికీ ఉండవలసిన స్పృహకు పరిధులు ఉండకూడదని చెప్పడానికే. ప్రఖ్యాత ఉర్దూ రచయిత మంటో వలెనే మన రామమోహన రావు సాధారణ సమాజానికి తెలియని సమాజంలోని, అంటే అధో జగత్తులోని వ్యక్తుల విషాదాలు, వికృతాలు, లైంగిక సంబంధాలు, వాటిలోని కన్నీళ్లు, వాటి మధ్యనే ఇంకా తడి ఆరని మనిషితనాన్ని పట్టించుకున్నారు. కథ చాలా సరళంగా రాసినా కొన్ని చోట్ల కవితాత్మకత తొంగిచూస్తూనే ఉంటుంది. 'ఊహలకి గడచిపోయిన రోజుల్లోని కొన్ని రంగుల్ని సాయంగా తెచ్చుకుంటుంది' (చిరిగిన తెరచాప) 'నువ్వు నా సుఖానివి. నా సుఖాన్ని కష్టపడనిస్తానా' (మనసుకు మరోవేపు) వంటి వాక్యాలు ఇందుకు ఉదాహరణ. ఇది ముప్పయ్ ఐదు కథల సంకలనం. ★

## డిసెంబర్ 22 జాతీయ గణిత దినోత్సవం

*'యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత।*
*అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం॥'*

అని భగవానుడు భగవద్గీతలో చెప్పినట్లుగా....

అవైదిక మతాలు సనాతన హిందూ ధర్మానికి విఘాతం కల్గించే సమయంలో అద్వైత సిద్ధాంతాన్ని ప్రవచించి 32 ఏళ్లు మాత్రమే జీవించి భారతదేశాన్ని ధర్మభూమిగా ప్రతిష్టించినవారు ఆదిశంకరులు.

ఆంగ్లేయుల పాలనలో ఆత్మవిస్మృతిలో కొట్టుమిట్టాడుతూ అనుకరణే నాగరికతగా మారిన తరుణంలో 'దరిద్ర దేవోభవ' అని నినదించి కేవలం 39 సంవత్సరాలే జీవించి భారతదేశాన్ని కర్మభూమి అని నినదించినవారు స్వామి వివేకానంద.

ఆర్యభట్ట నుండి భాస్కరాచార్య వరకు 800 ఏళ్లు అప్రతిహతంగా సాగి మహోన్నతంగా పరవళ్లు తొక్కిన హిందూ గణితగంగ ఇక ఇంకిపోతున్న తరుణంలో భారతీయ గణిత పతాకాన్ని ప్రపంచ విజ్ఞానశాస్త్ర శిఖరాలపై ఎగరేసి, అంకెలే శ్వాసగా, సమీకరణాలే ధ్యాసగా కేవలం 32 ఏళ్లు జీవించి భారతదేశాన్ని విజ్ఞాన భూమిగా అవతరింపచేసిన జన్మ శ్రీనివాసరామానుజన్‌ది.


# అంకెలతో సాగిన


ప్రపంచ గణిత యవనికపై అనంతం తెలిసిన వ్యక్తిగా (The Man Who Knew Infinity) మాక్ తీటా ఫంక్షన్స్ పార్టీషన్స్ అనంతశ్రేణి, సంఖ్యా సిద్ధాంతం.. ఎన్నో ఎన్నో నూతన గణిత ఆవిష్కరణల ద్వారా భారతదేశాన్ని మరోమారు గణితానికీ చిరునామాగా మార్చాడు. సున్నాని సున్నాతో భాగహరిస్తే ఒకటి వస్తుందా? అని 3వ తరగతిలోనే మొదలైన ప్రశ్నతో రామానుజన్ జ్ఞానతృష్ణ మరణ శయ్యపై చివరి క్షణాలు లెక్కిస్తున్నప్పుడు కూడా 1729 సంఖ్య ప్రత్యేకతను Taxicab సంఖ్యలుగా మలిచేదాకా కొనసాగుతూనే ఉంది. సనాతన హిందూ ధార్మిక జీవనానికి బద్ధుడై, ఎల్లవేళలా తన కిష్టమయిన కుటుంబ దేవత నామగిరి తాయారు ప్రభావం తప్ప తన ఘనత ఏం లేదని, అంకెలనీ సమీకరణాలనీ భగవత్ స్వరూపంగా దర్శించిన కర్మయోగి రామానుజన్.

ఎస్.ఎల్.లోనీ రాసిన అడ్వాన్స్‌డ్ ట్రిగోనోమెట్రి (Advanced Trigonometry) పుస్తకాన్ని పదకొండు సంవత్సరాల వయసులో పూర్తిగా చదివి దాని ఆధారంగా ఎన్నో నూతన సమీకరణాలు, వాటికి సమస్యలను నోట్స్‌లో రాసుకునేవాడు. అలా దాదాపు 3,900 సమీకరణాలను వివరణతో నోట్స్ తయారు చేసుకొన్నాడు. తన పై తరగతి వారికి లెక్కలు చెప్పడం, పాఠశాల సమయసారిణి (Time Table)ను నిమిషాల్లోనే తయారు చేయడం ద్వారా ఎటువంటి అధికారక శిక్షణ లేకుండానే తన ప్రతిభతో ఎందరినో ప్రభావితం చేయడం మొదలు పెట్టాడు. ఆ రోజుల్లో కాగితాలు కొనడం చాలా ఖరీదైన విషయం. తన మెదడులోని గణిత ఆలోచనలకు అక్షరరూపం ఇవ్వడానికి కాగితాలు కూడా లేని కడు బీదరికం. రామానుజన్ మట్టి పలకపై అదే పనిగా ఎన్నో గణిత సూత్రాలను రాసి సాధన చేసి వాటిని చేతితో తుడవడంవల్ల చేతికి కాయలు కాయడంతో ఇబ్బంది పడేవారు. ఆయన రాసిన అన్ని సిద్ధాంతాలూ, సమీకరణాలూ యథాతథంగా కాగితాలపై లభ్యమై ఉంటే భారతీయ గణిత ప్రపంచం వేరే విధంగా ఉండేదేమో?

కనీస వసతుల లేమి, బీదరికం ఆర్థిక స్తోమత ప్రతిభకు అడ్డు కాదని, ఏదో చేయాలనే తపన విద్యార్థులను ఉన్న స్థానం నుండి ఉన్నత స్థానానికి తీసుకు వెళ్తుందని రామానుజన్ ఆనాడే నిరూపించాడు. జార్జి ఫోర్‌బ్రిడ్జ్ కార్ రాసిన 'ఎ సినాప్సిస్ ఆఫ్ ఎలిమెంటరి రిజల్ట్స్ ఫ్యూజర్ అండ్ అప్లైడ్ మాథమాటిక్స్ ' అనే పుస్తకం పదిహేనేళ్ల రామానుజన్‌ను ఎంతో ప్రభావితం చేసింది. ఆ పుస్తకాన్ని సమూలంగా సాధన చేసి ఆ సమాచారంతో సొంతంగా సంఖ్యా సిద్ధాంతం, అనంతశ్రేణి, మిశ్రమ సంఖ్యలు లాంటి ఎన్నో పరిశోధనాత్మక గణిత విషయాలపై నోట్స్ తయారు చేసుకొన్నాడు.

1903లో మద్రాస్ విశ్వవిద్యాలయంలో విద్యార్థి వేతనంతో ప్రవేశం లభించింది. కాని గణితశాస్త్రమే జీవితంగా, భగవంతుడు అంటే అంకెలు, సమీకరణాలే తప్ప ఇంకెం లేవు అన్నట్లుగా జీవిస్తున్న రామానుజన్‌కు జీవశాస్త్రం, సాంఖికశాస్త్రం లాంటి ఇతర సబ్జెక్టులు నిస్సారంగా కనబడినాయి. గణితం తప్ప ఇతర పాఠ్యాంశాలలో ఉత్తీర్ణత సాధించలేక పోయాడు. ఫలితం విద్యార్థి వేతనం ఆగిపోయింది. అదే సమయంలో 1909లో 9 ఏళ్ల వయసున్న జానకీ అమ్మాళ్‌తో వివాహం అయింది. కుటుంబ పోషణార్థం ఉద్యోగం చేయవలసిన పరిస్థితి. భారతీయ గణితశాస్త్ర సంఘం కార్యదర్శి రామచంద్ర రావు సహకారంతో మద్రాస్ పోర్ట్ ట్రస్ట్‌లో గుమాస్తాగా చేరాడు. కార్యాలయంలో పని వేగంగా పూర్తి చేసుకొని మరల గణిత సాధనలతో సమీకరణాలతో నోట్స్ తయారు చేసుకునేవాడు. అతనికి ఆధునిక గణితశాస్త్ర పద్ధతులు నేర్పితే ఇంకా ఎన్నో ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని భావిం






# 'అనంత' జీవితయాత్ర

చిన పోర్ట్ ట్రస్ట్ అధికారి నారాయణ అయ్యర్ ప్రముఖ గణితశాస్త్రవేత్త జి. హెచ్. హార్డీకి పరిచయం చేశారు.

మార్చి 17,1914న రామానుజన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి వెళ్లాడు. ఓ సనాతన సంప్రదాయ శాకాహార హిందూ యువకునికి అది పూర్తిగా కొత్త వాతావరణం. అయినా తన పద్ధతులను, వ్యవహార శైలిని, ఆహారపు అలవాట్లు మార్చుకోకుండా తదేక దీక్షగా పనిచేశాడు. అక్కడే లిటిల్ ఉడ్ అనే ప్రొఫెసర్ రామానుజన్‌ను ట్రినిటీ కాలేజీలో చేర్చాడు. సరైన ఆహారం లేక దుర్భరమైన చలిలో పగలనక రాత్రనక అనన్య సామాన్యమైన ఏకాగ్రతతో గణితశాస్త్ర సాధనలో గడిపేవాడు. హార్డీ సలహాల మేరకు ప్రతి రోజు గణిత నిరూపణా పద్ధతులతో కొత్త సిద్ధాంతాలను ఆవిష్కరిస్తూ ఉండేవాడు. అలా ఆరేళ్లు శ్రమించి 32 పరిశోధనా పత్రాలు సమర్పించాడు.

'ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ, ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజీ' గౌరవం పొందిన మొదటి భారతీయుడుగా రామానుజన్ చరిత్ర కెక్కాడు. జి. హెచ్. హార్డీ ఎన్నో ఏళ్లుగా పరిశోధన చేస్తున్న పార్టిషన్స్‌కు సూత్రాన్ని రామానుజన్ కనుగొన్నాడు. ఒక సంఖ్యను కొన్ని పాజిటివ్ ఇంటిజర్స్ మొత్తంగా ఎన్ని రకాలుగా రాయవచ్చో చెప్పే సిద్ధాంతమే పార్టిషన్స్.




**ఉపద్రష్ట లక్ష్మణసూరి**

**భారతీయ విజ్ఞాన మండలి సభ్యులు, ఏపీ**


ఉదాహరణకు 4 అనే సంఖ్యను 5 రకాలుగా రాయవచ్చు.

P (4) 5

= 4+1 =

3+1+1=2+2=1+1+1+1=0+4

P (100) = 19,05,69,277 అంటే 100 అనే సంఖ్యను ఇన్ని రకాలుగా రాయవచ్చు.

రామానుజన్ దీనికి –

$$P(n) = \frac{1}{4n\sqrt{3}} \exp\left(\pi\sqrt{\frac{2n}{3}}\right)$$

ఇక్కడ n అనగా ఏ సంఖ్య అయినా అని అర్థం.

ఇక రామానుజన్ అనగానే అందరికి గుర్తుకొచ్చే సంఖ్య 1729. ఏమిటి ఈ సంఖ్య ప్రాధాన్యం? ఇంగ్లండ్‌లో రామానుజన్ తీవ్ర అనారోగ్యానికి గురైనపుడు హార్డీ ఓ టాక్సీలో పరామర్శకు వచ్చారు. 'నేను వచ్చిన టాక్సీ నెంబర్ 1729. ఈ సంఖ్య చాలా డల్ నంబర్‌గా, ఏ ప్రాధాన్యం లేనిది కదా' అన్నారు. దానికి రామానుజన్ కొన్నినిమిషాలు కళ్లు మూసుకొని వెంటనే విభిన్న ఘనాల మొత్తంగా రెండు విధాలుగా రాయడానికి వీలైన సంఖ్యలలో ఇదే అతి చిన్న సంఖ్య అన్నారు. ఆశ్చర్యపోయిన హార్డీ ఎలా? అని ప్రశ్నించగా,

$1729= 10^3+9^3= 12^3+1^3$ అని ఎటువంటి పెన్ను కాగితం సహాయం లేకుండా చెప్పి, వ్యాధి శరీరానికే కాని మేధస్సుకు కాదని నిరూపించాడు.

ఇవే టాక్సీక్యాబ్ నెంబర్‌గా హార్డీ – రామానుజన్ నంబర్‌గా స్థిరపడ్డాయి. ఉదాహరణగా

Ta (1) $=2 = 1^3+1^3$

Ta (2) $1729=1^3+12^3= 9^3+10^3$

ఇంగ్లండ్‌లో ఏ మాత్రం ఆరోగ్యం కుదుటపడక పోవడంతో క్షయవ్యాధి సోకి 1919 మార్చిలో భారతదేశానికి తిరిగి వచ్చాడు రామానుజన్. ఆ మరుసటి సంవత్సరం ఏప్రిల్‌లో గణితశాస్త్రంలో సమున్నత సంఖ్య చెరిగిపోయింది.

రామానుజన్ మాజిక్ స్క్వేర్స్, థియరీ ఆఫ్ నెంబర్స్, మాక్ తీటా ఫంక్షన్స్ ఇప్పటికీ ఎన్నో రంగాలను ప్రభావితం చేస్తున్నాయి. ఆధునికంగా పరిశోధనలు చేస్తున్న స్ట్రింగ్ థియరి, బ్లాక్‌హోల్స్, కేన్సర్ పరిశోధనలలో విస్తృతంగా ఉపయోగపడుతున్నాయి. కానీ రామానుజన్ కనుగొన్న కొన్ని సత్యాలు నేటికీ అపరిష్కృతంగా వున్నాయి.

రామానుజన్ గురించి ఇంకా తెలుసుకోవాలంటే రాబర్ట్ రాసిన The Man Who Knew Infinity పుస్తకం చదవవలసిందే. లేదా 2016లో Mathew Brown తీసిన చలన చిత్రం 'ది మ్యాన్ హూ న్యూ ఇన్ఫినిటీ' చూడాల్సిందే. రామానుజన్ పాత్రలో దేవ్ పటేల్ పరమాద్భుతంగా నటించారు.

రామానుజన్ నాటి వైష్ణవ కుటుంబాలలోని సంస్కృతిని దర్శకుడు చిరస్మరణీయంగా ఆవిష్కరించారు. చెన్నైలో పి.కె.శ్రీనివాసన్ స్థాపించిన (1993లో) రామానుజన్ మ్యూజియం సందర్శించవలసిందే.

అంకెల రూపంతో సమీకరణాల రూపంలో ఆ దివ్యాత్మ మన మధ్య తిరుగాడుతూనే ఉంటుంది.

మన గ్రంథాలలో చెప్పినట్లు...

***యధాశిఖా మయూరాణాం***
***నాగానాం మణయో యథా।***
***తద్వద్ వేదాంగ శాస్త్రాణాం***
***గణితం మూర్ధని స్థితమ్॥***

నెమలికి ఫింఛంలాగా పాము తలపై మణిలాగా సమస్త వేద, లేదా విజ్ఞానశాస్త్రాలకు గణితశాస్త్రమే తలమానికంగా ఉంది.

అటువంటి గణితశాస్త్రానికి మన భారతదేశం అప్పుడు ఇప్పుడు, ఎప్పుడు తలమానికంగా ఉండాలి. విద్యార్థులు గణితశాస్త్రాన్ని జీవికగా (Career) మార్చుకోడమే రామానుజన్‌కు మనం సమర్పించే నివాళి. ★

**అవును! గడప దాటి అడుగు బయట పెట్టింది మొదలు, మనం మోస పోతూనే ఉంటాం. అడుగడుగునా మోసాలు ఎదురవుతూనే ఉంటాయి. ఉప్పు, పప్పు మొదలు ప్రతి కొనుగోలులో మోసం ఎదురవుతుంది. ధర విషయంలోనో, నాణ్యత పరంగానో, తూకం కొలతల విషయంలోనో, కల్తీల విషయంలోనో మరో విధంగానో మోసపోతూనే ఉంటాం... మోస పోతూనే ఉన్నాం.**



# నీ హక్కులకు

ఒక్క వస్తువుల కొనుగోలు విషయంలోనే కాదు, వైద్యం, బీమా సేవలు మొదలు ప్రభుత్వసేవల వరకు అనేక విధాల మోసపోతున్నాం. మార్కెట్ మోసాల కారణంగా వినియోగదారులు కేవలం ఆర్థికంగానే కాదు, ఆరోగ్యపరంగానూ నష్టపోతున్నారు. కొన్ని సందర్భాలలో ప్రాణాలే కోల్పోతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కల్తీ మందులు, ఆహార పదార్థాలు, పానీయాలు ప్రాణాలు తీసిన సంఘటనలు అనేకం చూస్తూనే ఉన్నాం, వింటూనే ఉన్నాం. ఇక మద్యం కల్తీ గురించి చెప్పనే అక్కరలేదు. కల్తీ విత్తనాలు, పురుగుల మందులు, ఎరువుల బ్లాక్ మార్కెట్ రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్నాయి. ఒక్క మన దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్ మోసాలు మహమ్మారిని మించిన విషాదాలను సృష్టించాయి... సృష్టిస్తున్నాయి.

ఈ మోసాలను కట్టడి చేసేందుకు, వినియోగదారుల హక్కులను రక్షించేందుకు, జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఉద్యమాలు నడిచాయి. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అంతర్జాతీయ స్థాయిలో ప్రతి సంవత్సరం మార్చి 15వ తేదీన అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినం, జాతీయ స్థాయిలో డిసెంబర్ 24 జాతీయ వినియోగ దారుల హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నాం.

**ఎందుకంటే...**

వినియోగదారులకు హక్కులున్నాయి. వాటిని పరిరక్షించే చట్టాలున్నాయి. నిజానికి, వినియోగదారుల హక్కుల పరిరక్షణకు జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిషన్ వంటి వ్యవస్థలున్నాయి. మోసాలకు పాల్పడిన వ్యాపార, వాణిజ్య, ఉత్పాదక సంస్థలపై చర్యలు తీసుకుంటున్నాయి. అన్ని సందర్భాలలో కాకున్నా కొన్ని సందర్భాల్లో అయినా కఠినంగా శిక్షిస్తున్నాయి. అయినా, మార్కెట్ శక్తుల మోసాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇందుకు, ఇంకా ఇతర కారణాలున్నా, వినియోగదారులకు తమకున్న హక్కులు, చట్టాల గురించి అవగాహన లేకపోవడం ఒక ప్రధాన కారణం. అందుకే, వినియోగదారులకు తమ హక్కులు, బాధ్యతల గురించి అవగాహన కల్పించేందుకే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వినియోగదారుల హక్కుల దినోత్సవాలను జరుపుకుంటున్నారు.

**అందుకే.. ఆ రోజు**

మన దేశంలో డిసెంబర్ 24, 1986న వినియోగదారుల హక్కుల చట్టానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది. పార్లమెంట్ ఆమోదించిన చట్టానికి, రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఆరోజు నుంచి ప్రతి సంవత్సరం అదే రోజున దేశ వ్యాప్తంగా జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నాము.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక అంశాన్ని ఇతివృత్తంగా (థీమ్) తీసుకుని డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటున్నాయి. అవినీతి, అక్రమ వ్యాపారాలను అరికట్టేందుకు, ప్రభుత్వం తెచ్చిన, తెస్తున్న సంస్కరణలు, దేశంలో డిజిటల్ ఆర్థిక లావాదేవీలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఏడాది 'ఫెయిర్ డిజిటల్ ఫైనాన్స్' అంశాన్ని ప్రధాన ఇతివృత్తంగా (థీమ్)గా తీసుకుని జాతీయ వినియోగదారుల దినోత్సవం పాటిస్తున్నాం.

**డిజిటల్ యుగంలో..**

సుస్థిర స్వచ్ఛ అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తెస్తున్న సంస్కరణల కారణంగా, ఆర్థికవ్యవస్థలో, వ్యాపార కార్యకలాపాలలో, వ్యాపార సేవా కార్యకలాపాల స్వరూప, స్వభావాలలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కొవిడ్ మహమ్మారి కారణంగానూ 'ఆన్‌లైన్' లావాదేవీలకు ప్రాధాన్యం పెరిగింది. అదే సమయంలో 'ఆన్‌లైన్' మోసాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 1986 నుంచి అమలులో ఉన్న నియోగదారుల హక్కుల రక్షణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం డిజిటల్ యుగానికి తగిన విధంగా సవరించింది. 1991,1993లోనూ చట్ట సవరణలు జరిగినా జూలై 20, 2020 నుంచి అమలులోకి వచ్చిన 2019 వినియోగదారుల చట్టం, వినియోగదారుల హక్కుల పరిధిని విస్తృతపరిచింది. ఒక విధంగా నూతన చట్టం... పాత మోసాలకు పగ్గాలు బిగిస్తూనే, డిజిటల్ మోసాలకు కళ్లెం వేసేందుకు ఉద్దేశించిన చట్టంగా పేర్కొనవచ్చు.

అందుకే, 2019 వినియోగదారుల హక్కుల



## డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం


చట్టాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు, 'ఫెయిర్ డిజిటల్ ఫైనాన్స్' అంశాన్ని ఇతివృత్తంగా ఎంచుకున్నారు. నిజానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల విభాగం 'కొవిడ్' కాలంలోనూ ఈ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నాలు చేస్తూనే వుంది. అందులో భాగంగానే గత సంవత్సరం (2021లో) వర్చువల్‌గా నిర్వహించిన జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం, 'వినియోగదారుడా! తెలుసుకో నీ హక్కులు' అనే అంశంపై ప్రచారం కల్పించింది.

**ఇవీ మార్పులు**

కొత్తగా 1986 హక్కుల చట్టానికి తెచ్చిన సవరణలలో 'సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఏర్పాటు ప్రధానమైనది. అలాగే, కాంట్రాక్టుల్లో అక్రమాలను అరికట్టేందుకు పొందుపరిచిన నిబంధన అసంబద్ధ నిబంధనలకు అడ్డుకట్ట వేస్తుంది. కొత్త చట్టంలో

# నీవే రక్ష..

వినియోగదారుల ఫోరంను 'వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్'గా మార్చారు. అలాగే, ఇంతకుముందు చట్టం పరిధిలో లేని, ఆన్‌లైన్ ప్రకటనల మోసాలను చట్టం పరిధిలోకి తీసుకు వచ్చారు. వినియోగదారులను పక్కదారి పట్టించే అలాంటి ప్రకటనలపైన 2019 చట్టం కొరడా ఝుళిపించింది. అంతేకాదు, పక్కదారి పట్టించే వాణిజ్య ప్రకటనలకు సవరణ చట్టం చక్కని నిర్వచనం కూడా ఇచ్చింది. వస్తుసేవల తప్పుడు వర్ణన, ఒక ఉత్పత్తి లేదా సేవలకు సంబంధించి తప్పుడు హామీ, తప్పుడు గ్యారెంటీ ఇవ్వడం, వస్తుసేవల మౌలిక సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టడం... వాటిని శిక్షార్హమైన నేరాలుగా పరిగణిస్తారు. వాణిజ్య ప్రకటనల మోసాలపై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) చర్యలు తీసుకుంటుంది. ఎలక్ట్రానిక్, టెలీషాపింగ్, ప్రత్యక్ష అమ్మకం, బహుళస్థాయి మార్కెటింగ్ వివాదాలు సీసీపీఏ పరిధిలోకి వస్తాయి. వాణిజ్య ప్రకటనల ద్వారా తప్పుదోవ పట్టిస్తే రూ.10 లక్షల జరిమానా, రెండేళ్ల జైలు, రెండోసారి నేరం రుజువైతే రూ.50 లక్షల జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే అధికారం సీసీపీఏకు ఉంటుంది.




**రాజనాల బాలకృష్ణ**

సీనియర్ జర్నలిస్ట్


**అవగాహన లేకనే...**

గతంలో గానీ, వర్తమానంలో గానీ వినియోగదారుల హక్కుల రక్షణకు చట్టాలు లేకపోవడం కంటే, ఉన్న చట్టాల గురించి వినియోగదారులకు సరైన అవగాహన లేకపోవడం వల్లనే మరింతగా దోపిడీకి గురవుతున్నారు. ముఖ్యంగా చట్టాలు కల్పిస్తున్న హక్కులు, బాధ్యతలు గురించి తెలియక పోవడం, తెలిసినా చిన్నమొత్తాల కోసం, సమయం 'వృథా' చేసుకోవడం ఎందుకని ఎవరికి వారు చట్టం తలుపులు తట్టకపోవడం వలన, మార్కెట్‌శక్తులు వినియోగదారులను తేలిగ్గా మోసం చేస్తున్నాయని, వినియోగదారుల హక్కుల ఉద్యమ కార్యకర్తలు చెపుతున్నారు.



ఉదాహరణకు, 'డి మార్ట్' క్యారీ బ్యాగుల కేసునే తీసుకుంటే, ఆ సంస్థ ముద్రిత లోగో ఉన్నా లేకున్నా వినియోగదారులకు ఉచితంగానే చేతి సంచులు (క్యారీ బ్యాగ్స్) ఇవ్వాలంటూ హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పు వెలువరించింది.

వినియోగదారుల వద్ద చేతి సంచి కోసం వసూలు చేసిన రూ.3.50 తిరిగి చెల్లించడంతో పాటు, పరిహారంగా రూ.1,000, న్యాయ సేవా కేంద్రానికి రూ.1,000 చెల్లించాలని హైదర్‌నగర్ డీమార్ట్ శాఖను ఆదేశించింది. అయితే, ఒక్క డిమార్ట్ అనే కాదు... ప్రతి షాపింగ్ మాల్ 'క్యారీ బ్యాగ్'కు ఛార్జి చేస్తూనే ఉన్నాయి. ఎవరికివారు 'మూడు రూపాయలే కదా' అని ఉపేక్షించడం వల్లనే, షాపింగ్‌మాల్స్ కోట్లలో దోపిడీకి పాల్పడుతున్నాయని వినియోగదారుల ఉద్యమ కార్యకర్తలు చెపుతున్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణలో మొదటి అడుగు, వినియోగదారులదే కావాలని, వినియోగదారులు కళ్లు తెరిస్తేనే హక్కుల రక్షణ సాధ్యమవుతుందని అంటున్నారు. ముఖ్యంగా, 2019 చట్టం ద్వారా సీసీపీఏ ఏర్పాటు వలన ఫిర్యాదులు చేయడం మరింత సులభం అయిందని, దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ వంటి సూచిస్తున్నారు. అయితే, సీసీపీఏ పరిధి మరింత పెరిగి, అందరికీ అందుబాటులో ఉండవలసిన అవసరం ఉందని అంటున్నారు. షాపింగ్‌మాల్స్ సముదాయం ఉన్నచోట వినియోగదారుల ఫిర్యాదులు స్వీకరణకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని అంటున్నారు.

అందుకే, కేంద్ర ప్రభుత్వం వినియోగదారుల హక్కులకు సంబంధించి సమాచారం అందించేందుకు, 18004250033తో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసింది. ఒక వస్తువును ఏ ప్రదేశంలో కొనుగోలు చేసినా, తాము నివాసముంటున్న ప్రాంత న్యాయస్థానంలో ఫిర్యాదు చేసుకునే వెసులుబాటును నూతన చట్టం కల్పించింది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వినియోగదారుల కమిషన్ తోడుగా కేంద్ర వినియోగదారుల పరిరక్షణ సంస్థ చట్టంలో ఉన్న ముఖ్యమైన భాగం ఆన్‌లైన్, ఇ-మెయిల్ ద్వారా నేరుగా సంస్థలో ఫిర్యాదు చేసుకునే వెసులుబాటు కల్పించింది.

జిల్లా, రాష్ట్ర, జాతీయ కమిషన్లతో సంబంధం లేకుండా సంస్థలో ఫిర్యాదుకు ఏర్పాట్లు చేశారు. 18004252233, 7330774444 టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటుచేసింది. అయితే, వినియోగదారుల హక్కుల పరిరక్షణలో అన్నిటికన్నా ముఖ్యం, వినియోగదారుల జాగృతి. అందుకే, 'వినియోగదారుల హక్కుల దినోత్సవం' అంటున్నారు. ★

విలక్షణ వ్యక్తిత్వం ఆయన సొంతం. పార్టీలకు అతీతంగా అందరూ అభిమానించే నేత ఆయన. దేశానికి మూడు సార్లు ప్రధాన మంత్రిగా సేవలందించి.. నిస్వార్థ రాజకీయ నాయకుడిగా అందరి మన్ననలు పొందారు. తన నాయకత్వ లక్షణాలతో భారత విదేశాంగ విధానాన్ని కొత్త పుంతలు తొక్కించి నవభారత నిర్మాణానికి బాటలు వేసిన నాయకుడూ ఆయనే. ఆయన మొదటిసారి లోక్‌సభకు ఎన్నికైనప్పుడే ఆ ప్రసంగ ధోరణిని గమనించిన అప్పటి లోక్‌సభ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్ 'హిందీ ప్రసంగాలకు అద్వితీయుడు' అని వ్యాఖ్యానించారంటే ఆ వాగ్ధాటి ఏ పాటిదో అర్థంచేసుకోవచ్చు. అవును.. మనం మాట్లాడుకుంటున్నది భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి గురించే..

# రాజకీయాలకే విలువలు



దీనదయాళ్ ఉపాధ్యాయ, శ్యామాప్రసాద్ ముఖర్జీ అనుచరుడిగా రాజకీయ ప్రస్థానం కొనసాగించిన వాజపేయి.. బీజేపీకి మారు పేరుగా మారిపోయారు. ఆయన రాజకీయ రంగం నుంచి నిష్క్రమించే దాకా మేటి రాజకీయవేత్తగా చెరగని ముద్ర వేశారు. రాజకీయాల్లో ఆయనది విశిష్ట శైలి. తన రాజకీయ అభిప్రాయాలతో విభేదించే వారితోనూ సఖ్యతగా ఉండడం ఆయన వ్యక్తిత్వంలోని ప్రత్యేకత.

పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి ఏ పని చేపట్టినా అందరి మన్ననలు పొందుతూ.. దేశ కీర్తి ప్రతిష్టలు పెంచిన వారిలో వాజపేయిని ఒకరిగా చెప్పుకోవచ్చు. 1996లో 13 రోజులు, 1998-99లో 13 నెలలు, 1999 నుంచి 2004 వరకు ఐదేళ్ల పాటు పూర్తికాలం ప్రధాన మంత్రిగా సేవలందించారు.


మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని జనతా ప్రభుత్వంలో భారత విదేశాంగ శాఖ మంత్రిగా వాజపేయి పనిచేశారు. జనతా ప్రభుత్వం కూలిపోయినప్పుడు, భారతీయ జనసంఘ్‌లోని ఇతర సభ్యులతో కలిసి భారతీయ జనతా పార్టీ పేరుతో కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ఆ తర్వాత 15 ఏళ్ల పాటు దేశమంతా పర్యటించి పార్టీ విస్తరణలో కీలక భూమిక పోషించారు వాజపేయి. తన రాజకీయ జీవితంలో 10 సార్లు లోక్‌సభ, 2 సార్లు రాజ్యసభకు అటల్ ఎన్నికయ్యారు. 1957లో బలరాంపూర్ నియోజకవర్గం నుంచి తొలిసారిగా ఆయన లోక్‌సభకు ఎన్నికయ్యారు.

విదేశాంగ విధానం మీద వాజపేయికి ముందు నుంచి అపారమైన ఆసక్తి ఉండేది. ఎమర్జెన్సీ తర్వాత 1977లో జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే ఆయనే విదేశాంగశాఖ మంత్రి. పాకిస్తాన్‌తో సంబంధాలు మెరుగుపరచడానికి ఆయన అనేక ప్రయత్నాలు చేశారు. ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు లాహోర్ బస్ యాత్ర చేపడితే ఆయన సొంత పార్టీవారే వ్యతిరేకించినా వాజపేయి వెనుకాడలేదు. 'పాకిస్తాన్ అస్తిత్వాన్నే అంగీకరించని భారత్‌తో చర్చించి ఏం లాభం' అని నసిగేవారిని కూడా 1999 ఫిబ్రవరి 21న లాహోర్‌లోని మినార్-ఎ-పాకిస్తాన్ వద్ద ప్రసంగించి నిరుత్తురలను చేశారు. పాకిస్తాన్ అస్తిత్వాన్ని అంగీకరించడంలోనే ఆయన రాజనీతిజ్ఞత ఇమిడి ఉంది. వాజపేయి ప్రసంగం తర్వాత జమాత్-ఎ-ఇస్లామి వారు ఆ మినార్‌ను గులాబీ నీళ్లతో శుద్ధి చేయడం ఓ వైపరీత్యం. లాహోర్ బస్ యాత్ర ద్వారా వాజపేయి సాధించిన ఫలితాన్ని కార్గిల్ యుద్ధానికి తలపడడం ద్వారా పాకిస్తాన్ వమ్ము చేసింది. అయినా వాజపేయి పాకిస్తాన్‌తో శాంతి కోసం కృషి చేసి జనరల్ ముషరఫ్‌ను ఆగ్రా చర్చలకు ఆహ్వానించారు. ఈ చర్చలు కడకు బెడిసిపోయినా ఆ ప్రయత్నం అటల్జీ చిత్తశుద్ధికి నిదర్శనం.

వాజపేయి రాజకీయంగా ఎవర్నీ నిలదీయడానికి జంకలేదు. నెహ్రూ వాజపేయిని అభిమానించేవారు. అటల్జీకి నెహ్రూ మీద గౌరవం ఉండేది. కాని నెహ్రూని నిలదీయాల్సి వచ్చినప్పుడు వాజపేయి తన ధర్మాన్ని నిర్మొహమాటంగా నిర్వహించారు. అంతే కాదు, ఇందిరా గాంధీ స్వర్ణ దేవాలయం మీద సైనిక చర్యకు పాల్పడడానికి ముందు వాజపేయిని సలహా అడిగారు. ఆయన ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఇందిరాగాంధీ ఆ సలహాను చెవికెక్కించుకోలేదు. ఆ సైనిక చర్యే చివరకు ఇందిరాగాంధీ ప్రాణాలనే కబళించిందన్నది చరిత్ర. ఇందిర మరణం తర్వాత

ఢిల్లీలో సిక్కుల మీద ఉద్ధృతంగా దాడులు జరిగినప్పుడు తన ఇంటి సమీపంలోని సిక్కుల మీద దాడి చేయడానికి వచ్చిన అల్లరి మూకను వాజపేయి స్వయంగా నివారించడమే కాదు, వారు నిష్క్రమించే దాకా అక్కడే నిలబడ్డారు కూడా.

ప్రత్యర్థులను కూడా గౌరవించడం వాజపేయి సంస్కారం. కాని ప్రతిపక్షాల వారు హద్దు మీరి మాట్లాడిన సందర్భంలో దీటుగానే సమాధానం చెప్పేవారు. 'మీరు ఆర్.ఎస్.ఎస్. ఒత్తిడికి లొంగి వ్యవహరిస్తున్నారు' అని సోనియా గాంధీ పార్లమెంటులో



పోఖ్రాన్-2 అణుపరీక్ష సమయంలో వాజపేయి, అబ్దుల్ కలాం

# నేర్పిన నేత

ఆరోపించినప్పుడు వాజపేయి ఇచ్చిన సమాధానాన్ని కింగ్షుక్ నాగ్ 'అటల్ బిహారి వాజపేయి: ఎ మ్యాన్ ఫర్ ఆల్ సీజన్స్' గ్రంథంలో కళ్లకు కట్టినట్టు వివరించారు. 'నేను ఎవరి ఒత్తిడికీ లొంగి పని చేయను. ఒత్తిడికి లొంగి అణు పరీక్షలను వాయిదా వేసింది మీ పార్టీయే. అణుపరీక్షలకు తేదీలు ఖరారై సర్వం సిద్ధమైన తర్వాత విదేశీ ఒత్తిడికి లొంగి వాయిదా వేసింది మీరే. సంఘ్ పరివార్ గురించి నాకు చెప్పడానికి మీరెవరు? అది మా అంతర్గత వ్యవహారం. ఈ విషయంలో జోక్యం చేసుకోకండి' అని మందలించే స్థాయిలో మాట్లాడగలిగిన దిట్ట వాజపేయి.

వాజపేయి భావుకుడు, కవి, గొప్ప వక్త. ఈ లక్షణం ఆయనకు వారసత్వంగా అబ్బినట్టుంది. ఆయన తాత శ్యాంలాల్ సంస్కృత పండితుడు. కవిత్వాభిమాని. ఆయన మాటల్లో సంస్కృత శ్లోకాలు అలవోకగా దొర్లేవి. తండ్రి కృష్ణ బిహారి ఖడీ బోలీలో కవితలు రాసేవారు. ఇక వాజపేయి ప్రసంగం ఒక ఉప్పెనలా సాగేది. ఆయన మాట్లాడుతూంటే నిఘంటువుల్లో దొరకని ఎన్నో కొత్త కొత్త పదాలు పుట్టుకొచ్చేవి. పిట్టకథలు, సామెతలతో రాజకీయ ప్రత్యర్థులపై వ్యంగ్య బాణాలు సంధించడంలో అటల్జీ దిట్ట. ఆయన ఉపన్యాసాల్లో దొర్లే కవిత్వం సభికులను ఎంతగానో ఆకట్టుకునేది. ఈ వివరాలన్నీ నాగ్ తన పుస్తకంలో పొందు పరిచారు.

ఆర్థిక మంత్రిగా ఉన్న మన్మోహన్ను పార్లమెంటులో ఒక సందర్భంలో వాజపేయి రాజకీయంగా తీవ్రంగా విమర్శించారు. దీనికి మనస్తాపం చెందిన మన్మోహన్ రాజీనామా చేయడానికి సిద్ధపడ్డారని, అయితే అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు వాజపేయికి ఫోన్ చేసి మన్మోహన్ను శాంతింప చేయాలని కోరితే ఏ మాత్రం భేషజం లేకుండా ఆయన తన ఔదార్యాన్ని ప్రదర్శించారని నాగ్ వివరించారు.

వాజపేయికి భారతరత్న ఇవ్వాలని బీజేపీ మొట్టమొదటి సారి 2008లో కోరిందని, ఆ తర్వాత 2010లో మళ్లీ ఈ విషయం అడిగిందని, అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అనుకూలంగానే ఉన్నా సోనియా గాంధీ వ్యతిరేకించారని నాగ్ రాశారు. యూపీఏ అధికారంలో ఉన్నన్నాళ్లు వాజపేయికి భారతరత్న ఇవ్వలేదు. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోనికి రాగానే 2015లో ఆయనను భారతరత్నతో గౌరవించింది.

## పోఖ్రాన్ అణు పరీక్షలు

1974లో తొలిసారిగా 'పోఖ్రాన్-I' అణుపరీక్ష జరిపిన భారతదేశం.. మళ్లీ 24 సంవత్సరాల తరువాత అంటే, 1998, మేలో రాజస్తాన్లోని పోఖ్రాన్ ఎడారిలో ఐదు భూగర్భ అణు పరీక్షలను నిర్వహించింది. ఈ పరీక్షను 'ప్రోఖ్రాన్-II'గా వ్యవహరిస్తారు. వాజపేయి ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులలోనే ఈ పరీక్షలు నిర్వహించడం గమనార్హం. రెండు వారాల అనంతరం పాకిస్తాన్ తన సొంత అణుపరీక్షలతో స్పందించింది. మనం నిర్వహించిన అణుపరీక్షలను రష్యా, ఫ్రాన్స్ మొదలైన కొన్ని దేశాలు సమర్థించాయి. యూఎస్ఏ, కెనడా, జపాన్, బ్రిటన్, ఐరోపా దేశాలు సమాచారం, వనరులు, సాంకేతికాంశాలలో మనదేశానికి సహాయంపై ఆంక్షలు విధించాయి. తమ అణు సామర్థ్యాన్ని, అణ్వాయుధంగా మలచే విషయమై భారత్ తీసుకున్న నిర్ణయాన్ని అంతర్జాతీయ ఆంక్షలు సమర్థవంతంగా నిరోధించలేకపోయాయనే చెప్పాలి. వాజపేయి ప్రభుత్వం ఈ చర్యలను ముందే ఊహించి, తదనుగుణంగా ప్రణాళిక ఏర్పరచుకోవడంతోనే ఈ విజయం సాధ్యమైందని చెప్పవచ్చు.

## లాహోర్ సదస్సు

1988 చివరలో, 1999 మొదట్లో వాజపేయి.. పాకిస్తాన్తో శాంతి కోసం పూర్తిస్థాయి దౌత్య చర్చలు ప్రారంభించారు. దీని ఫలితంగా ఢిల్లీ-లాహోర్ బస్సు యాత్ర 1999 ఫిబ్రవరిలో ప్రారంభమైంది. కశ్మీర్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా పాకిస్తాన్తో నూతన శాంతి ఒప్పందం కోసం ఆ దేశాన్ని ఆహ్వానించారు. తత్ఫలితంగా కుదిరిన లాహోర్ ఒప్పందం.. ద్వైపాక్షిక చర్చలను కొనసాగించాలని, వర్తక సంబంధాలు విస్తరించాలని, సహృద్భావం పెంపొందించాలనీ ఉల్లేఖించింది. అణ్వాయుధ రహిత దక్షిణాసియా అనే దార్శనిక లక్ష్యాన్ని ఉద్ఘాటించింది. ఈ ఒప్పందం 1998 అణుపరీక్షల తర్వాత ఇరు దేశాలలోనే కాక, దక్షిణాసియాలోను, ఇతర ప్రపంచంలోనూ నెలకొన్న ఉద్రిక్తతలను ఉపశమింపజేసింది.

## గొప్ప సంస్కర్త

వాజపేయి మూడవ దఫా పరిపాలనా కాలంలో అనేక దేశీయ ఆర్థిక, మౌలిక సంస్కరణలను చేపట్టారు. ప్రైవేటు రంగాన్ని, విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించారు. కొన్ని ప్రభుత్వరంగ సంస్థలలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించారు. ప్రభుత్వ వృథా ఖర్చులను తగ్గించి పరిశోధనాభివృద్ధిని ప్రోత్సహించారు. కొన్ని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించారు కూడా.

గత 32 సంవత్సరాలలో అభివృద్ధి చెందిన రోడ్లలో సగానికి పైగా వాజపేయి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ పాలనలో వేయించినవే అని యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు సుప్రీంకోర్టు సమక్షంలోనే చెప్పడం గమనార్హం. నేషనల్ హైవే డెవలప్మెంటు ప్రాజెక్ట్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన వంటి పథకాలను వాజపేయి సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకున్నారు.

రాజకీయాల్లో సంస్కారం అంతరిస్తున్న నేటి తరుణంలో వాజపేయి జీవితం.. ఆయన రాజకీయాల పొడ గిట్టని వారికి కూడా ఆదర్శప్రాయమే అనడంలో సందేహం లేదు. ★

**కాంగ్రెస్ పార్టీ అంటే అంతర్గత ప్రజాస్వామ్యం. నాయకులకు పార్టీలో 'అవసరమైనంత స్వేచ్ఛ ఉంటుంది' ఇదీ ఆ పార్టీ నేతలు తరచూ చెప్పే మాట. కానీ, కాంగ్రెస్ పార్టీ అంటే 'కుమ్ములాటలు, కల్లోలం, అంతర్గత కుట్రలు, కుతంత్రాలు, రాజీనామాల అస్త్రాలు, అధిష్టానానికి ఝలక్‌లు, బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలు' ఇవీ బయట నుంచి, విపక్షాల నుంచి వినిపించే అభిప్రాయాలు. ఆ పార్టీ తీరు చూసినా, నేతల వ్యవహారశైలిని గమనించినా ఇవన్నీ స్పష్టంగా కనిపిస్తాయి. ఇప్పుడు మరోసారి తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి పరిణామం చోటు చేసుకుంది. అధిష్టానాన్ని ధిక్కరించిన వైనం సాక్షాత్కరించింది. ఎవరికి వారు అలకల పర్వం చేపట్టడం, కొందరు ఏకంగా రాజీనామాలు చేయడం వంటి పరిస్థితులు అధిష్టానానికి తలనొప్పిగా పరిణమించాయి.**



# కాంగ్రెస్‌లో తాజా పద


తెలంగాణలో ఇటీవలే కాంగ్రెస్ అధిష్టానం కొత్త కమిటీలను ఏర్పాటు చేసింది. ఆయా కమిటీల్లో పలువురు నాయకులకు చోటు కల్పిస్తూ ఆదేశాలు జారీచేసింది. ఆ కొత్త కమిటీలే ప్రస్తుతం చిచ్చు రేపుతున్నాయి. నూతన కమిటీలపై పలువురు సీనియర్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటినుంచో ఉన్న తమను కాదని జూనియర్లకు పదవులు కట్టబెడుతున్నారని తీవ్ర అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. ఈ నేపథ్యంలోనే పలువురు ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలు అధిష్టానంతోనే తేల్చుకుందామని ఢిల్లీకి పయనమవుతున్నారు. కమిటీల నియామకంపై తమ ఆవేదనను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తున్నారు. పార్టీలో ఎప్పటినుంచో ఉన్న సీనియర్ నేతలకు పొలిటికల్ అఫైర్స్ కమిటీ, ఇతర కమిటీల్లో చోటు కల్పించకపోవడంపై భగ్గుమంటున్నారు. తమను కాదని జూనియర్ నేతలకు పదవులు ఎలా ఇస్తారంటూ ప్రశ్నిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ హైకమాండ్.. ఇటీవల టీపీసీసీ కొత్త కమిటీలను ప్రకటించింది. 40 మందితో ఎగ్జిక్యూటివ్ కమిటీని, 18 మందితో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీని ప్రకటించింది. అలాగే, రాష్ట్రంలోని 26 జిల్లాల్లో నూతన అధ్యక్షులకు బాధ్యతలు అప్పగించింది. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు విభాగాలుగా విభజించి బాధ్యతలు బదలాయించింది. ఇక, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా జగ్గారెడ్డి, అంజన్ కుమార్, అజారుద్దీన్, మహేష్ గౌడ్‌ను నియమించింది.

సాధారణ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ అనేది అత్యంత కీలకం. ఈ కమిటీకి టీ-కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఇందులో రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, పొన్నాల లక్ష్మయ్య, హనుమంతరావు, ఉత్తమ్ కుమార్, జానా రెడ్డి, జీవన్ రెడ్డి, గీతా రెడ్డి, షబ్బీర్ అలీ, దామోదర రాజనర్సింహ, రేణుకా చౌదరి, బలరాం నాయక్, మధుయాష్కీ, చిన్నారెడ్డి, శ్రీధర్ బాబు, సంపత్ కుమార్, వంశీచంద్ రెడ్డికి చోటు కల్పించారు. అలాగే, పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీని కూడా నియమించారు.

ఈ కొత్త కమిటీల్లో రెడ్లకే అధిక ప్రాధాన్యం ఇచ్చారన్న వాదన కాంగ్రెస్‌లో చిచ్చు రేపింది. కీలకమైన ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడి పదవులతో పాటు, జిల్లా అధ్యక్షుల నియామకంలోనూ సింహ భాగం రెడ్లకే కేటాయించారన్న ఆరోపణలు ఆ పార్టీని చుట్టుముట్టాయి. దీనికి ప్రధాన కారణం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనే చర్చ విస్తృతంగా సాగుతోంది. కమిటీ ఎంపికలో రేవంత్‌రెడ్డి అధిష్టానాన్ని తప్పుదోవ పట్టించారని బీసీ, ఎస్సీ, ఎస్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే కమిటీని ప్రకటించామని చెబుతున్నా.. రేవంత్‌రెడ్డి కొందరికి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చారంటున్నారు. తన సన్నిహితులు, సొంత కులానికి చెందిన నాయకులకు పదవుల్లో పెద్దపీట వేశారని బీసీ నేతలు మండిపడుతున్నారు. రేవంత్‌రెడ్డి సంబంధీకుల కోసమే హైదరాబాద్ జిల్లాను మూడుగా విభజించారన్న ఆరోపణలు వస్తున్నాయి.

అధిష్టానం ప్రకటించిన 84 మంది ప్రధాన కార్యదర్శులలో 22 మంది, అలాగే 24 మంది ఉపాధ్యక్షుల్లో 7 గురు రెడ్లు, 17 మంది పొలిటికల్ అఫైర్స్ కమిటీలో 6 గురు రెడ్లు, ఇప్పటివరకూ ప్రకటించిన 26 డీసీసీ కమిటీల్లో 10 మంది రెడ్లు ఉండటం ఇతర సామాజిక వర్గాల నేతల ఆగ్రహానికి గురయింది. 40 మంది ఈసీ మెంబర్లలో 13 మంది రెడ్లు ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అలాగే, మహిళల కోణంలోనూ కాంగ్రెస్ అధిష్టానంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 84 మంది ప్రధాన కార్యదర్శుల్లో మహిళలకు కేవలం ఐదుగురికే స్థానం దక్కగా, 24 మంది ఉపాధ్యక్షుల్లో ముగ్గురికే స్థానం కల్పించారు. అందులో ఒకరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మహిళ ఉండటం గమనార్హం. 26 మంది జిల్లా అధ్యక్షులను ప్రకటించగా అందులో కేవలం ఒక్కరికే, అది కూడా వెలమ వర్గానికి అవకాశం ఇచ్చారు. 18 మంది ఉన్న పీఏసీలో కేవలం ఇద్దరు మహిళలకే అవకాశం దక్కడంపైనా మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా ఈ పరిణామాలు ఇప్పుడు పార్టీ కొంపముంచబోతున్నాయన్న చర్చ మొదలైంది. పార్టీ కమిటీల్లో



**ఈ కొత్త కమిటీల్లో రెడ్లకే అధిక ప్రాధాన్యం ఇచ్చారన్న వాదన కాంగ్రెస్‌లో చిచ్చు రేపింది. కీలకమైన ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడి పదవులతో పాటు, జిల్లా అధ్యక్షుల నియామకంలోనూ సింహ భాగం రెడ్లకే కేటాయించారన్న ఆరోపణలు ఆ పార్టీని చుట్టుముట్టాయి. దీనికి ప్రధాన కారణం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనే చర్చ విస్తృతంగా సాగుతోంది. కమిటీ ఎంపికలో రేవంత్‌రెడ్డి అధిష్టానాన్ని తప్పుదోవ పట్టించారని బీసీ, ఎస్సీ, ఎస్టీ నేతలు ఆరోపిస్తున్నారు.**

సుజాత గోపగోని, 6302164068



# వుల కాక!

తమకు మొండిచేయి చూపించారని ఆయా సామాజిక వర్గాల నేతలు భగ్గుమంటున్నారు. సీనియర్లను అవమానించడాన్ని సహించలేకపోతున్నారు. జనాభాలో 4 శాతం కూడా లేని రెడ్ల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందా? అని ఆగ్రహిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాల ఓట్లు పార్టీకి అవసరం లేదా? అని నిలదీస్తున్నారు.

**రాజీనామాలు..**

ఈ క్రమంలో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే వరంగల్ జిల్లాకు చెందిన కొండా సురేఖ తనకు పార్టీ కమిటీల్లో చోటు దక్కలేదనే కారణంతో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ పదవికి రాజీనామా చేశారు. మరుసటి రోజే సీనియర్ నేత, పార్టీ అధికార ప్రతినిధి బెల్లయ్య నాయక్ టీపీసీసీ అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేశారు. పొలిటికల్ అఫైర్స్ కమిటీలో చోటు దక్కకపోవడంతో అసంతృప్తికి గురై రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ సామాజిక వర్గమైన ఎస్టీలకు చోటు కల్పించకపోవడం సరికాదన్నారు. ఇక, కొత్త కమిటీల్లో ఆ పార్టీ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేరు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై వెంకట్‌రెడ్డి స్పందిస్తూ ఎన్నికలకు నెల రోజుల ముందు రాజకీయాలపై మాట్లాడతానని.. అప్పటిదాకా ఏమీ మాట్లాడబోనన్నారు. ప్రస్తుతం భువనగిరి ఎంపీగా ఉన్న తాను.. భవిష్యత్తులో నల్గొండ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తానని.. ఇకపై నల్గొండలో విస్తృతంగా పర్యటించనున్నట్టు తెలిపారు. గతకొద్ది కాలంగా ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలోనే.. రానున్న రోజుల్లో మరికొంత మంది నాయకులు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ కూడా కొత్త కమిటీల కూర్పుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై తాడోపేడో తేల్చుకోవాలని దామోదర రాజనర్సింహ గాంధీ భవన్‌లో విలేకర్లతో మాట్లాడేందుకు ప్రయత్నించగా.. ముఖ్య నేతలు నిలువరించారు. పీసీసీ కమిటీల కూర్పులో తన ప్రమేయం లేదని, అసలు తనను సంప్రదించనే లేదని భట్టి విక్రమార్క ఆరోపించారు. పీసీసీ కమిటీల నియామక ప్రక్రియలో పీసీసీ అధ్యక్షుడు ఎంత ముఖ్యమో, సీఎల్పీ నేత కూడా అంతే ముఖ్యమని, ఈ వ్యవహారంలో తనను ఎందుకు సంప్రదించలేదో తెలియదన్నారు. ఉస్మానియా వర్సిటీకి చెందిన నాయకులు కొందరు, వారికి ప్రాధాన్యం దక్కని విషయమై అధిష్ఠానానికి అసంతృప్తిని తెలియజేయాలని కోరారన్నారు.

**బుజ్జగింపులు**

ఇక అసంతృప్త నేతలను బుజ్జగించే ప్రయత్నాలను టీపీసీసీ ఇప్పటికే ప్రారంభించినట్లు తెలుస్తోంది. నేతలకు ఫోన్లు చేసి బుజ్జగిస్తున్నట్లు సమాచారం. కమిటీలలో చోటు దక్కలేదని బాధపడవద్దని, పార్టీ కోసం కష్టపడితే గుర్తింపు ఇస్తామని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. కానీ, కొంతమంది నేతల విషయంలో ఈ బుజ్జగింపులు ఫలించడం లేదంటున్నారు. మొత్తంగా రేవంత్‌రెడ్డి– మాణిక్యం ఠాగూర్ కలసి అధిష్ఠానాన్ని తప్పుదోవపట్టించి కమిటీని తమ సొంత మనుషులతో నింపేసుకున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అసలే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ రోజు రోజుకి పడిపోతోంది. మునుగోడు ఉపఎన్నిక తర్వాత టీ కాంగ్రెస్ స్తబ్ధుగా మారిపోయింది. ఒకరిద్దరు నేతలు అప్పుడప్పుడు బయటకు వచ్చి మీడియాతో మాట్లాడటం తప్ప ప్రజాక్షేత్రంలోకి దిగి సమస్యలపై పోరాటం చేసింది పెద్దగా కనిపించడం లేదు. తెలంగాణలో షెడ్యూల్ ప్రకారం వచ్చే డిసెంబర్‌లో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇక, కొన్ని లీకుల ప్రకారం ముందుగానే ఎన్నికలు జరగొచ్చన్న సంకేతాలు కూడా వస్తున్నాయి. ఈ క్రమంలో వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్త కమిటీలను ఏఐసీసీ నాయకత్వం ప్రకటించింది. ఈ కమిటీలతోనే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాలని భావిస్తోంది. అయితే, ఆ పార్టీ అధిష్ఠానానికి పార్టీ నేతల అసంతృప్తి కొరకరాని కొయ్యలా మారింది. ఎన్నికల్లో పోరాడటం పక్కనబెట్టి.. ముందుగా సొంత పార్టీ నేతలతోనే పోరాటం చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్


**'జాగృతి' నిర్వహించిన ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన**




ధారావాహికగా వచ్చేవారం నుంచి మీ ముందుకు వస్తోంది...

రచన: పాలంకి సత్య

అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ నెల ఏడున విజయవాడలో నిర్వహించిన జయహో బీసీ సభ ఆద్యంతం పరనింద, శోత్కర్షలతో సాగింది. బీసీ మంత్రులైతే ఈ సభను వేదికగా ఎంచుకుని అధిష్ఠానం మెప్పుకోసం కళాకారులను మించి భజన చేసి తమ కృతజ్ఞత చాటుకున్నారు. నవరత్నాల లబ్ధిదారుల్లో బీసీల సంఖ్యను లెక్కించి కోట్ల మందికి మేలు చేకూర్చినట్లు ప్రభుత్వం సభలో పేర్కొంది. తమ హయాంలో బీసీలంతా కోటీశ్వరు లైనట్లు ప్రభుత్వం డాబుసరి కబుర్లు చెప్పింది. ఏ ఒక్క బీసీ మంత్రీ తమ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించలేదు.





# బీసీలకు ఒరిగిందేమిటీ?

వెనుకబడిన తరగతులకు ఒక్క కొత్త పథకం గానీ, అదనంగా నిధులు గాని ప్రకటించకపోవడం ఆ తరగతులను తీవ్ర నిరాశకు గురిచేసింది. కొత్త పథకాల సంగతి అటుంచితే గతంలో ఉన్న వాటికీ ఈ కాలంలో నిధులు కత్తిరించారు. 139 బీసీ కులాలుంటే 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు కాని వాటికి నిధులు కేటాయించక పోవడంతో ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయాయి. వివిధ వృత్తుల వారికి నవరత్నాల్లో భాగంగా ప్రకటించిన పథకాలకూ వివిధ కారణాలతో (వయస్సు, లింగం, ఆర్థిక హోదా మొదలగునవి) సుమారు సగం మంది, ఇంకొన్నింటిలో మూడింట రెండొంతుల మంది దూరంగా మిగిలిపోయారు. వీటిని అన్‌లైన్‌లో సరిదిద్దేందుకు తగిన యంత్రాంగం లేదు. ఇక బీసీల స్వయం ఉపాధిని ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. డిగ్రీలు చదివి ఖాళీగా కళ్ల ముందు తిరుగుతున్న యువత గురించి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ అంశాలేం సభలో చర్చకు రాలేదు.

**స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గింపు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఉండాల్సిన 34 శాతం రిజర్వేషన్లను వైకాపా ప్రభుత్వం 24 శాతానికి పరిమితం చేయడంతో 16,800 మందికి పదవులు లభించక రాజకీయంగా ఎదగలేక పోయారు. రిజర్వేషన్లు లభించి ఉంటే బీసీ ఆశావహులకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం, పదవులు లభించేవి. తమ ప్రాంతాలను స్వయంగా అభివృద్ధి చేసుకునేవారు. ఇప్పుడు ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉంటే పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులు మళ్లించి బీసీ సర్పంచులను రాజ్యాధికారానికి దూరం చేశారు. బీసీలంటే ఎంతో ప్రేమ కనబరచే వైకాపా ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఎందుకు తగ్గించిందో చెప్పాలని బీసీ నేతలు ప్రశ్నిస్తున్నారు.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్

**వారికి అధికారం ఉందా?**

వైకాపా ప్రభుత్వం బీసీ వర్గానికి పది మంత్రి పదవులిచ్చి మొత్తం బీసీ లందరినీ ఉద్ధరించినట్లు ప్రచారం చేసుకొంటోంది. ఆ మంత్రులు కూడా స్వేచ్ఛగా, సొంతంగా నిర్ణయాలు తీసుకొనే పరిస్థితి లేదు. అది అధిష్ఠానం చెప్పిన పని చేయడమే వీరి పనిగా మారినట్లు ప్రజలే ఆరోపిస్తున్నారు. పదవి ఇచ్చినందుకు అసెంబ్లీలోనూ, బయటా అధిష్ఠానానికి భజన చేయడం, విపక్షాలను తిట్టడం తప్ప, తమ వర్గాలను ఎలా ఆదుకోవాలి? ఎలా అభివృద్ధి చేయాలి అనేది ఆలోచించడం లేదు. ఇక బడుగు బలహీనవర్గాలపై ఉన్నత వర్గాలు దాడులు చేస్తున్నా పట్టించుకోవడం లేదు.

**స్వయం ఉపాధి పథకాల అమలు ఏది?**

రాష్ట్రంలో పేదరికంలో ఉన్న బీసీలు, చదువుకున్న నిరుద్యోగులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొందేందుకు పలు పథకాలను ప్రభుత్వం అమలు చేసేది. ఈ పథకాలను వెనుకబడిన కులాల ఆర్థిక సహకార సంస్థలు అందించేవి. దీనికి అదనంగా వెనుకబడిన కులాల జాతీయ ఆర్థిక సహకార సంస్థ కూడా ఉంది. కొన్ని కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలు చేయాలి. లబ్ధిదారులకు అందచేసే మొత్తంలో పది శాతం తన వాటాగా పెట్టుబడి పెట్టాలి. ఈ మొత్తం పెట్టుబడిలో సగం నగదును సబ్సిడీగా రాష్ట్ర ప్రభుత్వం భరించేది. తన వాటా పది శాతం పోను 40 శాతమే లబ్ధిదారులు తిరిగి బ్యాంకుకు చెల్లించేవారు. ఈ మొత్తాన్ని పెట్టుబడులుగా పెట్టుకుని చిన్న తరహా వ్యాపారాలు చేసుకుని ఉపాధి పొందేవారు. వైకాపా అధికారం చేపట్టిన మూడున్నరేళ్ల నుంచి ఈ పథకాలను అమలుచేయడం లేదు.

**లక్ష్యం లేని కార్పొరేషన్లు**

రాష్ట్రంలో ఏర్పాటైన బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్లు లక్ష్యం లేనివిగా మారాయి. రాష్ట్రంలోని 139 బీసీ కులాలుండగా వారిలో 56 కులాలకే కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. అయితే ఈ కార్పొరేషన్ల ద్వారా ఏ బీసీకైనా లబ్ధి కలిగిందా అంటే...లేదనే చెప్పాలి. జీవనోపాధి, స్వయం ఉపాధి, ఉన్నతవిద్యకు సంబంధించిన ఆర్థిరక సహాయం అందించడమే ఈ కార్పొరేషన్ల లక్ష్యం. కాగా వైకాపా ప్రభుత్వం మాత్రం ఈ లక్ష్యాన్ని నెరవేర్చలేదు. అసలు ఈ కార్పొరేషన్లకు ఇంతవరకు నిధులు కేటాయించలేదు. తమ నవరత్నాల పథకంలో లబ్ధిదారులుగా ఉన్న బీసీలనే ఈ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిపొందినట్లు ప్రభుత్వం చెప్పడం వితండవాదంగా బీసీలు పరిగణిస్తున్నారు. వైకాపాలో పనిచేసిన వారికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు కట్టబెట్టారు. వీరికి జీతభత్యాలు, వాహనం, సిబ్బంది, కార్యాలయం మాత్రం కేటాయించారు. అంతకు మించి నిధులు ఇవ్వడం లేదు. లక్ష్యం



# ఎందుకా సంబరాలు!

లేకుండా ఏర్పాటై, ఖర్చులకే పరిమితమైన ఈ కార్పొరేషన్లను కొనసాగించడం ఎందుకో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ఆయా వర్గాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఆదరణ కరవు**

గతంలో కులవృత్తులతో జీవించే వర్గాల వారికి అవసరమైన సాధారణ, యాంత్రిక పనిముట్లను రాష్ట్రప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో అందించేది. రజకులకు వాషింగ్ మెషీన్లు, పదిమంది కలిసి నిర్మించుకుంటే 10 లక్షల వ్యయంతో బట్టలు ఉతికే యాంత్రిక పనిముట్లు, నాయీ బ్రాహ్మణులకు పనిముట్లు, ఆధునిక కుర్చీలు, బ్యాండుమేళం, బ్యూటీపార్లర్‌లకు పనిముట్లు ఇచ్చేవారు. చేనేత కార్మికులకు కూడా పనిముట్లు అందేవి. నూలు వడికే వారు, రాట్నం తిప్పేవారు, రంగులద్దే వారందరూ లబ్ధిపొందేవారు. సొంత మగ్గం ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లభించేది. దర్జీ పనిచేసుకునేవారికి మెకనైజ్డ్ మిషన్ ఇచ్చేవారు. కమ్మరులు, కుమ్మరులు, వడ్రంగులు, తాపీపనివారు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు ఇలా... ఏ వర్గానికి ఆ వర్గానికి పనిముట్లు ఇచ్చేవారు. ఇలా బీసీలందరూ లబ్ధిపొందేవారు. కాని ఈ పథకాన్ని ప్రభుత్వం నిలిపివేసింది. గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత కులాలకు చెందిన వారికి, యాదవులు, కురుబలకు స్వయం ఉపాధి ద్వారా గొర్రెల కొనుగోలుకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం లభించేది. ఇప్పుడు మాత్రం ఆర్థిక సహాయం లభించడం లేదు.

**నిర్మాణరంగంలో ఆకలి కేకలు**


నిర్మాణరంగ కార్మికుల్లో 90 శాతం మంది బీసీలే. ఇసుక కృత్రిమ కొరత వల్ల నిర్మాణాలు జరగక ఈ రంగంపై ఆధారపడిన 30 లక్షల మంది బీసీ కార్మికులు ఉపాధి కోల్పోయారు. పనులు లేక అప్పులు దొరక్క పస్తులున్నారు. కొందరు ఆకలితో మరణించారు. బీసీ కూలీల ఆకలి కేకలు, ఆర్తనాదాలు ప్రభుత్వం చెవిన పడడంలేదు. ఇదిలా ఉంటే మద్యం ధరలు రెండింతలు పెంచేసి కూలీల జేబులు చిల్లులు పట్టేశారు. మద్య నిషేధం అమలు హామీని బుట్టదాఖలు చేశారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీతో తీవ్ర ఆగ్రహంతో ఉన్న బీసీ కార్మికులు, కూలీలకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది. ఆటో డ్రైవర్లలో కూడా 70 శాతం మంది బీసీలే ఉన్నారు. అయితే ఆటో యజమానులకు తప్ప అద్దెకు తీసుకుని నడిపేవారికి రూ.10 వేలు ఇవ్వడం లేదు. అలాగే చేనేత మగ్గం యజమానులకే సాయం అందించడంతో సొంత మగ్గం ఏర్పాటు చేసుకోవాలనుకున్న ఈ వర్గం వారికి అన్యాయం జరుగుతోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న 2.50 లక్షల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించే జీవో ఇంకా వారి మెడపై కత్తిలా వేలాడుతోంది. ఇందులో సగానికి పైగా బీసీలే ఉన్నారు.

**అధికార దుర్వినియోగం**

వైకాపా నిర్వహించిన సభ కోసం అధికార దుర్వినియోగం జరిగిందని ప్రతిపక్షాలు విమర్శించాయి. సభకోసం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులను తరలించారు. దీంతో ప్రజారవాణాకు భారీ ఆటంకం కలిగింది. అధికార యంత్రాంగం, పోలీసులు అన్ని పార్టీలూ, సంఘాల పట్ల సమదృష్టితో చట్టనిబంధనల ప్రకారం వ్యవహరించాలి. దానికి భిన్నంగా అధికార పార్టీకి విచ్చలవిడిగా వెసులుబాటు కల్పించడం అప్రజాస్వామికం. ఇకముందైనా అధికార, పోలీసు యంత్రాంగాలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.

**బీజేపీ ప్రభుత్వం బీసీల పక్షపాతి**

బీజేపీ అంటేనే బీసీల ప్రభుత్వం. కేంద్రప్రభుత్వం విద్య, ఉద్యోగాలకు సంబంధించిన 27 శాతం ఓబీసీ రిజర్వేషన్లను తీసుకొచ్చింది. దేశంలో రిజర్వేషన్ ఫలాలు అన్ని కులాలకు సమానంగా అందేలా వర్గీకరిస్తున్నది. జనాభాలో పది శాతంగా ఉన్న 'జాతీయ సంచార జాతుల సంక్షేమ అభివృద్ధి' బోర్డును ఏర్పాటు చేసింది. కేంద్రీయ విద్యాలయాల్లో, నవోదయ విద్యాలయాల్లో, సైనిక్ స్కూల్స్‌లో 27 శాతం ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించడంవలన కొన్ని వేల మంది బీసీ విద్యార్థులకు సీట్లు వస్తున్నాయి. మత్స్యకారుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. బీసీ జాతీయ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదే. ★



## కథ

మల్లిబాబు కళ్లు తెరిచాడు. సూర్యుడింకా పూర్తిగా పైకి రాలేదు.

అతనికి ఎదురుగా చెరువూ ఆకాశం కలిసే చోటు బంగారంలా మెరిసిపోతూంది. ఆ బంగారమే నీటిమీద కురుస్తున్నదా? అన్నంత అందంగా కనపడుతున్నదతనికి. సూర్యుడు పూర్తిగా పైకి రాకుండా కళ్లు తెరవడం తప్పనుకున్నాడో ఏమో చెంపలేసుకుని మళ్లీ కళ్లు మూసుకున్నాడు. దణ్ణం పెట్టి లోపల్లోపల ఏదో గొణుక్కుంటూ అలాగే చాలాసేపుండిపోయాడు. వొంటికి తగులుతున్న గాలి చిన్నగా వేడెక్కినట్లనిపించి సూర్యుడు పైకి వచ్చాడని అనిపించి కళ్లు తెరిచి చూసాడు. ఎదురుగా ఆ పక్కా ఈ పక్కా చుట్టూ కలియచూసాడు. అతని ముఖంలో దిగులు, బాధ కాసేపు కనపడి దుఃఖం గా మారింది. చెరువు గట్టుమీద కూచుని కాసేపు తనివితీరా ఏడ్చాడు. నెమ్మదిగా కళ్లు తుడుచుకుని ఇంటికి బయల్దేరాడు.

మల్లిబాబు అనబడే మల్లేశ్వర్రావు పాతికేళ్ళ క్రితం పేరయ్య అనే ఒక పేద రైతు ఇంట్లో ఏకైక సంతానంగా పుట్టాడు. తెల్లగా ముద్దుగా బొద్దుగా పెరుగుతున్న పిల్లాడిని చూసి మురిసిపోయారు పేరయ్య దంపతులు. వారి సంతోషం ఎన్నాళ్లో నిలవలేదు. పిల్లాడికి నడకొచ్చింది, పరుగొచ్చింది గానీ మాట రాలేదు. అర్థాలు లేని చిన్న చిన్న శబ్దాలు మాత్రమే చేస్తున్నాడు. పిలిస్తే పలుకుతాడు గానీ తమవేపు కాక ఎటో దిక్కులు చూస్తాడు. కొన్నాళ్లకి అర్థమయింది పిల్లాడు పెరుగుతున్నాడు గానీ అతని మెదడు పెరగడం లేదని. మల్లిబాబుకి పదేళ్లప్పుడు పేరయ్యకి మరో శాపంలా భార్య చనిపోయింది. మెదడు ఎదగని కొడుకు శరీరం మాత్రం ఎదుగుతూ ఉంటే దాని సంరక్షణ ఒంటిగాడయిన పేరయ్యకి కష్టం అయింది.

ఆ ఊరి హెడ్‌మాస్టారు గారబ్బాయి చంద్రశేఖర్ సలహాతో అతని సహాయంతో పట్నం తీసుకెళ్ళి మానసిక దివ్యాంగుల స్కూల్లో చేర్పించాడు. తిండీ పడకా ఆటాపాట అన్నీ అక్కడే మల్లిబాబుకి ఆరోజు నుంచీ. వారానికోసారి చూడ్డానికొచ్చే నాన్నని గుర్తు పట్టి ఓ నవ్వు నవ్వేవాడు. తెచ్చిన మిఠాయిలవీ తీసుకుని పక్కనున్న పిల్లలందరికీ పంచి తానూ తినేవాడు. మెల్లిమెల్లిగా స్కూల్లో టీచర్లు చెప్పే మాటలూ, చేతలూ అర్థం చేసుకోవడం , వాళ్లు చెప్పినట్టు చేయడంతో కొన్నాళ్లకే మిగతా పిల్లలందరికన్నా ప్రత్యేకంగా తయారయ్యాడు.

ఆటలూ పాటలే కాదు చిన్నగా డాన్సు చేయడం, బొమ్మలు గీయడం తెలుసుకున్నాడు. అతనిలోని ఆసక్తిని గుర్తించి టీచర్లు ప్రోత్సహించారు. సినిమా హీరోల బొమ్మలు చూస్తే ఇష్టపడుతున్నాడనిపించి ప్రింట్లు తీయించి ఇచ్చారు. ఫొటోని ముందు పెట్టుకుని గీయడం మొదలుపెట్టాడు. గీస్తున్నంతసేపూ అతని దృష్టంతా బొమ్మ మీదే. పని పూర్తయేదాకా భోజనానికి కూడా లేవడు. పూర్తయాక తను వేసిన బొమ్మని చూసి పిల్లలంతా చప్పట్లు కొడితే మురిసి పోయేవాడు. అలా సరదాగా సంతోషంగా గడిచిపోయాయతని రోజులు చాలా కాలం వరకూ.

రెండేళ్ల క్రితం ఒకరోజు మల్లిబాబు జీవితంలో అతి పెద్ద విషాదం జరిగింది. అతన్ని ఇంటికి తీసుకొచ్చేసారు. పొలం నుండి అలసిపోయి ఇంటికొచ్చిన నాన్న తనని చూసి కళ్ల నీళ్లు తిప్పుకోడం తరుచూ అతని కంట పడుతున్నా అతనికేమీ అనిపించదు. ఏదో ఆలోచిస్తూ ఇంటిబయటకు చూస్తూ దిగులుగానే




# లోపలి కాంతి

## జ్యోతిర్మయి మళ్ల

ఉంటాడు. అతనికున్న ఒకే ఒక ఆశాకిరణం తను గీసిన బొమ్మలు. అప్పుడప్పుడూ వాటిని నేల మీద వరసగా పేర్చి చూసుకుంటూ ఉంటాడు.

ఇంటికొచ్చిన మర్నాడే మల్లిబాబు తెల్లారకుండానే లేచాడు. చీకట్లో బయటికెళ్తున్న కొడుకుని ఆపే ప్రయత్నం చేసాడు గానీ అతన్ని అనుసరించడం తప్ప గత్యంతరం లేకపోయింది పేరయ్యకి. తిన్నగా చెరువు గట్టుకెళ్ళి ఆగాడు మల్లిబాబు. సూర్యోదయం ఇంకా కాలేదు. కనుచూపు మేరలో కనిపిస్తున్న సూర్యుని వెలుగుని చూస్తూ నిలబడ్డాడు. కన్నార్పకుండా చూస్తున్నాడు అటేపే. అతని తండ్రికిదంతా ఆశ్చర్యంగా ఉంది.

సూర్యుడు పూర్తిగా పైకి వచ్చేదాకా అలాగే చూస్తూ నిలబడ్డాడు. తర్వాత అటూ ఇటూ చూసాక దిగులుగా గట్టుమీద కూచుని ఏడ్వసాగాడు. అడిగినా కారణం చెప్పని కొడుకుని చూసి కడుపు తరుక్కుపోయిన తండ్రి అతని కళ్ళు తుడిచి ఇంటికి తీసుకెళ్ళాడు. ఆరోజు నుండీ



ప్రతిరోజూ అదే జరుగుతోంది. అర్థం కాక, రోజూ వెళ్ళి అంతసేపు ఉండలేకా తండ్రి ఇక వెళ్లడం మానేసాడు. మల్లిబాబుకి మాత్రం ఉదయపు సూర్యుడి దర్శనమూ, ఎదురుచూపూ, ఏడుపూ అన్నీ దినచర్య అయిపోయాయి. మిగతా రోజంతా పెట్టింది తినడం, బొమ్మలు చూడడం, నిద్రపోవడం తప్ప వేరే వ్యాపకం లేదతనికి. స్కూల్లో ఉన్నప్పుడున్న నవ్వు అతని ముఖంలో కనపడకపోవడానికి కారణం తెలీక అయోమయంతో రోజులు వెళ్లదీస్తున్నాడు పేరయ్య.

రెండేళ్లు గడిచిపోయాయలాగే..

ఒకరోజు మల్లిబాబు చెరువుగట్టు మీద కూచుని చేతుల్లో ముఖం పెట్టుకుని ఏడుస్తుండగా కంటబడ్డాడు ఉదయపు నడకకని అటేపొచ్చిన చంద్రశేఖర్. మల్లిబాబుని గుర్తించి అతను ఏడుస్తుండడం చూసి కంగారుగా దగ్గరకొచ్చి తలమీద చెయ్యివేసి పలకరించాడు. పైకి లేచి నిలబడ్డాడు మల్లిబాబు. అతని నీళ్లు నిండిన కళ్లను చూస్తే అర్థమయింది అతని మనసు ఏదో వేదనతో నిండి ఉన్నదని. భుజమ్మీద చెయ్యివేసి ఎలా ఉన్నావు? ఏమిటి? అని కుశల ప్రశ్నలడుగుతూ అతనితో పాటు ఇంటి వరకూ వెళ్లాడు. చాన్నాళ్ళకి కనపడ్డారంటూ మంచం వాల్చి కూచోమని మర్యాద చేశాడు పేరయ్య. చంద్రశేఖర్ విశాఖపట్నంలో ఉద్యోగం చేస్తూ అప్పుడప్పుడూ సొంత ఊరు వచ్చినా పేరయ్యకి కనపడడం తక్కువ. కొడుకు పరిస్థితిని చెప్పుకుని బావురుమన్నాడు. చిన్నగా నిట్టూర్చి ఇంకో నాల్రోజులు ఊళ్లోనే ఉంటాననీ, మళ్లీ వస్తాననీ చెప్పి వెళ్ళిపోయాడు చంద్రశేఖర్.

మర్నాడుదయమే మల్లిబాబుననుసరించాడు చంద్రశేఖర్. అతని ప్రతి కదలికనూ గమనించాడు. కళ్లు తెరచి సూర్యుని చూడగానే తలతిప్పిచుట్టూ దేనికోసమో వెతకడం, నిరాశతో గట్టుమీద కూచుని ఏడవడం అతన్ని కదిలించింది. మల్లిబాబు లేచి వెళ్లాక కళ్లు మూసుకుని కూచున్నాడు. స్కూల్లో ఉన్నన్నాళ్లూ నవ్వుతూ తుళ్లుతూ ఉత్సాహంగా కనిపించే మల్లిబాబు ఇంటికొచ్చాక ఎందుకిలా ప్రవర్తిస్తున్నాడు? అని బాధగా ఉంది. ఇంకొన్నాళ్లీ కుర్రాడు అక్కడే ఉన్నా బావుండేది అనుకోగానే ఒక్కసారిగా అతనికి బోధపడింది మల్లిబాబు ప్రవర్తనకి కారణమేమిటో! వెంటనే పైకి లేచి మల్లిబాబు ఇంటివేపు కదిలాడతను.

అరుగు మీద కూచుని శూన్యంలోకి చూస్తున్నాడు మల్లిబాబు. దగ్గరగా వెళ్లి పక్కనే కూచుని పిలిచాడు చంద్రశేఖర్

"మల్లీ!"

పిలుపుకి బదులుగా ముఖం లోనికి చూసాడు గానీ తనని పోల్చుకున్నట్లుగా ఏమీ అనిపించలేదు చంద్రశేఖర్‌కి. పోల్చుకోవడం ముఖ్యం కాదు. అతని సమస్యకు కారణం తెలుసుకోవడం, పరిష్కరించడం ముఖ్యం అనుకుని మెల్లగా పక్కన కూచుంటూ అడిగాడు.

"బొమ్మలేమన్నా గీసావా ఇంటికొచ్చాక?"

లేదన్నట్లు తలూపాడు

"స్కూల్లో గీసిన బొమ్మలు నీదగ్గరున్నాయా?"

ఉన్నాయని తలూపి, లోనికెళ్లి ఒక ఫైలు తీసుకొచ్చి చేతిలో పెట్టాడు. సుమారు ముప్ఫై దాకా ఉన్నాయి ఒక్కొక్కటిగా చూసాడు. వెంకటేష్, బాలకృష్ణ, సల్మాన్ ఖాన్, శ్రీదేవి.... తెలుగు, హిందీ హీరో, హీరోయిన్ల బొమ్మలు..అచ్చు గుద్దినట్టుగా ఉన్నాయి అతను పెన్నుతో గీసిన రేఖాచిత్రాలు. ఎంత కళ ఉందీ ఈ కుర్రాడిలో ! అనుకుని

"ఎలా వేశావ్ ఇవన్నీ?" అన్నాడు. అతని

వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

కుడిచేతి రెండు వేళ్లు కళ్ల వైపు పెట్టి చూపించాడు.

"ఫొటోలు చూసి వేసావా?" అంటే అవునని తలూపాడు.

"అవునా! చాలా బాగున్నాయి" అని కాసేపు ఆగి

"అమ్మ బొమ్మ గియ్యగలవా?" అనడిగాడు అతని కళ్లల్లోకి చూస్తూ.

ఒక్క నిమిషం అలా కదలకుండా ఉండిపోయాడు మల్లిబాబు. ఏదో ఆలోచన వచ్చినవాడిలా చటుక్కున లేచి లోనికెళ్లి తెల్లకాయితం, పెన్నూ తెచ్చుకుని అరుగు మీద కూచున్నాడు. బొమ్మ గీస్తున్నాడు శ్రద్ధగా. అతని చేతి కదలికల్ని ఆసక్తిగా చూస్తున్నాడు చంద్రశేఖర్. జరుగుతున్నది అర్థం కాక వింతగా చూస్తున్నాడు పేరయ్య.

అరగంట తర్వాత ఆగింది మల్లిబాబు చెయ్యి.


అద్భుతం! అచ్చు గుద్దినట్టు అచ్చంగా అలాగే..అమ్మ ఎలా ఉండేదో అలాగే కనిపించింది కాయితం మీద అమ్మ!!

మల్లిబాబు ఆశ్చర్యపోయాడు. అర్థం కానివాడిలా చంద్రశేఖర్ వేపు అయోమయంగా చూసాడు.

"ఫొటో లేకుండా ఎలా వెయ్యగలిగావనా?" అన్నాడు. అవునని తలూపాడు. అమ్మ బొమ్మవేపు అపురూపంగా చూసుకుంటూ. అతని కళ్లు నీళ్లు చిమ్ముతున్నాయి.

"అమ్మ నీ గుండెలోనే ఉంది" అన్నాడు అతని గుండెమీద చేత్తో తడుతూ. నీళ్లు నిండిన మల్లిబాబు కళ్లు మెరిసే జలపాతాల్లా ఉన్నాయి. అమ్మ బొమ్మని ఆప్యాయంగా తడుముతూ

పేరయ్య చేతులు పట్టుకుని ధైర్యం చెప్పి మల్లిబాబు గీసిన బొమ్మలోని అమ్మని తల్చుకుంటూ గుండె భారమవగా అక్కడ్నించి కదిలాడు చంద్రశేఖర్. వెళ్తున్న అతన్ని చూస్తే కొడుకు బ్రతుకులో మార్పు వస్తుందనే ఆశ చిగురించింది పేరయ్య మనసులో. అతని ఆశ అడియాస కాలేదు.



చంద్రశేఖర్ వేపు చూసి నవ్వాడు. సంతోషంగా అతని తల నిమిరి అరుగు దిగాడు చంద్రశేఖర్. అయోమయంగా చూస్తున్న పేరయ్యతో అన్నాడు

"ఇంకేం దిగుల్లేదు..చెరువు గట్టుకిక వెళ్ళడు.. దిగులుగా ఉండడు.. కళ్ల నీళ్లు పెట్టుకోడు"

బొమ్మని చూసి పోల్చుకున్నాడు గానీ కొడుకు ఆ బొమ్మ ఎలా గీసాడో, ఇక నుండీ అతని బాధకి తెర పడుతుందని చంద్రశేఖర్ అంత నమ్మకంగా ఎలా చెబుతున్నాడో అతనికి అర్థం కాలేదు.

పేరయ్య చేతులు పట్టుకుని ధైర్యం చెప్పి మల్లిబాబు గీసిన బొమ్మలోని అమ్మని తల్చుకుంటూ గుండె భారమవగా అక్కడ్నించి కదిలాడు చంద్రశేఖర్. వెళ్తున్న అతన్ని చూస్తే కొడుకు బ్రతుకులో మార్పు వస్తుందనే ఆశ చిగురించింది పేరయ్య మనసులో. అతని ఆశ అడియాస కాలేదు.

ఇప్పుడు మల్లిబాబు తండ్రితో పొలానికి వెళ్తున్నాడు. ఇంటి పనులన్నీ తానే చేస్తున్నాడు. ఊళ్లోవాళ్లెవరైనా ఫొటో ఇచ్చి బొమ్మ గియ్యమంటే రాత్రపుడు కూచుని గీసి వందా యాభై సంపాదిస్తున్నాడు. రోజు సంతోషంగా గడుస్తోందిప్పుడతనికి. తండ్రి పేరయ్యకు మాత్రం ఇప్పటికీ అర్థం కాలేదు బొమ్మ గియ్యడానికీ, కొడుకు దుఃఖానికి తెర పడడానికీ కారణమేమిటో! అతనికి తెలీని విషయం , మల్లిబాబుకీ చంద్రశేఖర్‌కీ మాత్రమే తెలిసిన విషయం ఏమిటంటే..

మానసిక వికలాంగుల సంరక్షణ కోసం గుడి లాంటి బడినొకటి నిర్మించి అహర్నిశలూ శ్రమించి వేలాది చిన్నారులకు అమ్మగా నిలిచింది ఒక స్త్రీమూర్తి. సుమారు పదేళ్ల కాలం మల్లిబాబుని కన్నతల్లిలా కన్నుల్లో పెట్టుకుని ప్రేమనందించింది ఆ అమ్మే! ఆ అమ్మదే మల్లిబాబుగీసిన బొమ్మ. మతి లేని మాంసం ముద్దలాంటి అతన్ని మనిషిలా తీర్చిదిద్దిన ఆ అమ్మదే అతని గుండెలో నిక్షిప్తం చేసుకున్న రూపం! గుండెలో దాగిన ప్రేమ వేళ్లను కదిలించగా కాగితం మీద బొమ్మగా మారిన ప్రతిరూపం!

స్కూల్లో ఉన్నన్నాళ్లూ ప్రతిరోజూ సూర్యోదయం కాకముందే ఆ అమ్మ తనతో పాటూ మల్లిబాబునీ సముద్రం ఒడ్డుకి తీసుకెళ్లేది. ఆమె చెయ్యి పట్టుకుని ఇసుకలో నడుస్తూ వెళ్లడం అతనికి ఎంతో బావుండేది. తను ఎక్కువ దూరం నడవలేడని ఒకచోట కూచోబెట్టి తను వెళ్లేది. కాసేపటికి బంగారు కిరణాలు వెదజల్లుతూ పైకి వస్తున్న సూర్యుడితో పాటుగా తానూ ఎదురుగా వస్తూ ప్రత్యక్షమయ్యేది. ఈ సన్నివేశం తరుచుగా అటువేపే ఉదయపు నడకకి వెళ్లే చంద్రశేఖర్ కంట కూడా పడుతుండేది.

ప్రతి ఉదయం మల్లిబాబులో ఆనందోత్సాహాలను నింపే ఆ వెలుగు ఒక ఉదయాన అస్తమించింది.


ఆ అమ్మ ఈ లోకాన్ని విడిచి వెళ్లి పోయింది. అక్కడున్న పిల్లలందరి కన్నా మల్లిబాబే అమ్మకి బాగా దగ్గరయినవాడు. బాధని బయటపెట్టుకోగలిగే తెలివి ఉన్నవాడు.

అమ్మ ఇక లేదనే నిజాన్ని అతను తట్టుకోలేడని ఆ విషయం అతనికి చెప్పకుండా ఇంటికి పంపించారు.

మల్లిబాబు దృష్టిలో అమ్మ ఎక్కడికీ పోలేదు...

అతనిగుండె చప్పుడై అతన్ని నడిపిస్తూ ఉంది.

కాంతిపుంజమై అతనికి లోలోపల కనిపిస్తూనే ఉంది! ★



**కాలం మారింది. పురుషులు, మహిళలు అన్న తేడా చెరిగిపోతూ వస్తోంది. ఇందుకు క్రీడారంగం కూడా మినహాయింపేం కాదు. అన్ని రకాల క్రీడల్లో పురుషులతో సమానంగా మహిళలూ రాణిస్తున్నారు. తగిన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే దశాబ్దాలుగా పురుషులు నిర్వర్తించే అంపైరింగ్, రిఫరీ బాధ్యతల్ని తాము సైతం సమర్థవంతంగా నిబాయించగలమని మహిళలు చెప్పకనే చెబుతున్నారు. ఫుట్‌బాల్, క్రికెట్లో ప్రపంచ, దేశవాళీ మ్యాచ్‌ల్లో రిఫరీలు, లైన్ అంపైర్లు, అంపైర్లు, ఫీల్డ్ అంపైర్లు, మ్యాచ్ రిఫరీలుగా మహిళలు విధులు నిర్వర్తిస్తూ వారేవ్వా! అనిపించుకుంటున్నారు.**

# మహిళలా మజాకా!



మెరుపువేగంతో సాగిపోయే ఫుట్‌బాల్‌లో రిఫరీ బాధ్యతలు ఎంతో సవాలుతో కూడుకొని ఉంటాయి. ఆటగాళ్లతో పాటు రిఫరీలు సైతం ఆ చివరి నుంచి ఈ చివరికి.. ఈ చివరి నుంచి ఆ చివరికి నిరంతరం పరుగుగెడుతూనే ఉంటూ మ్యాచ్‌ను పర్యవేక్షించాలి. అలాంటి కష్టమైన, క్లిష్టతరమైన సవాళ్లను స్వీకరించదానికి మహిళలు సైతం ముందుకు వస్తున్నారు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య మహిళలను వివిధ విభాగాలలో ప్రోత్సహించడానికి తగిన చర్యలు చేపట్టింది. పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తోంది. ఫుట్‌బాల్ మ్యాచ్‌లను నిర్వహించే రిఫరీలు, లైన్ అంపైర్ల విభాగంలో మహిళలకు సైతం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మహిళల ఫుట్‌బాల్ మ్యాచ్‌లను మహిళా రిఫరీలే నిర్వహించేలా ఇప్పటి వరకూ సహకరిస్తూ వచ్చింది. ప్రస్తుత 2022 ఫిఫా పురుషుల ప్రపంచ కప్‌లో సైతం రిఫరీలుగా, లైన్ అంపైర్లుగా మహిళలకు తొలిసారిగా అవకాశం కల్పించింది.

## ఫ్రెంచ్ రిఫరీకి అరుదైన గౌరవం

పురుషుల ప్రపంచ కప్ ఫుట్‌బాల్ చరిత్రలో రిఫరీగా వ్యవహరించిన తొలి మహిళ గౌరవాన్ని ఫ్రెంచ్ రిఫరీ స్టెఫానీ ఫ్రాపర్ట్ దక్కించుకొంది. జర్మనీ–కోస్టారికా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఫ్రాపర్ట్ ప్రధాన రిఫరీగా బాధ్యతలు నిర్వర్తించింది. అంతే కాదు, ఈ మ్యాచ్‌కు లైన్ అంపైర్లందరూ మహిళలే కావడం విశేషం. బ్రెజిల్‌కు చెందిన న్యూజా బాక్, మెక్సికోకు చెందిన కరేన్ డయాజ్ మెడిన సహాయ రిఫరీలుగా వ్యవహరించారు. అమెరికాకు చెందిన కాథరిన్ నెస్బిట్ నాలుగో అంపైర్‌గా వీడియా రివ్యూ జట్టులో ఆఫ్ సైడ్ స్పెషలిస్ట్‌గా బాధ్యతలు నిర్వర్తించింది.

## పురుషుల క్రికెట్లో మహిళా అంపైర్లు

క్రికెట్లో అంపైరింగ్ బాధ్యతలు పురుషులు మాత్రమే కాదు, మహిళలు సైతం సమర్థవంతంగా నిర్వర్తించగలరని భారత జోడీ వృంథా రాఠీ, జననీ నారాయణన్ చాటుకొన్నారు. క్రికెట్ అంపైర్ల కోసం బీసీసీఐ, ఐసీసీ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులై జాతీయస్థాయిలో సబ్–జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో అంపైర్లుగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించడం ద్వారా ఐసీసీ అంపైర్ల ప్యానెల్‌లో తొలిసారిగా చోటు సంపాదించారు. ఐసీసీ మహిళా అంపైర్లుగా ఎదిగిన భారత తొలి మహిళా అంపైర్లుగా సరికొత్త చరిత్ర సృష్టించారు.

ఐసీసీ నియమించిన మహిళా క్రికెట్ అధికారులలో భారత్‌కు చెందిన జీఎస్ లక్ష్మి, మరో మహిళ షాందర్ ఫ్రిట్జ్ అంతర్జాతీయ ప్యానెల్ మ్యాచ్ రిఫరీలుగా సేవలు అందిస్తున్నారు. ఐసీసీ ప్యానెల్ అంపైర్లలో ఇప్పటికే చోటు సంపాదించిన వివిధ దేశాలకు చెందిన మహిళల్లో లారెన్ అగెన్ బాగ్, కిమ్ కాటన్, శివానీ మిశ్రా, క్లెయిరీ పోలోసాక్, సుజీ రెడ్ ఫెర్న్, ఎల్యోసీ షెర్యడాన్, మేరీ వాల్ డ్రోన్, జాక్వెలిన్ విలియమ్స్ ఉన్నారు. ఇప్పుడు జననీ నారాయణన్, వృంథా రాఠీ ఈ బృందంలో వచ్చి చేరారు. పుణెలోని మహారాష్ట్ర క్రికెట్ సంఘం స్టేడియం వేదికగా నిర్వహించిన 2022 మహిళా చాలెంజర్ టీ–20 టోర్నీని మహిళా అంపైర్లే నిర్వహించారు.

భారత దేశవాళీ క్రికెట్ రంజీ ట్రోఫీ ఎనిమిదిన్నర దశాబ్దాల చరిత్రలో ముగ్గురు మహిళా అంపైర్లు తొలిసారిగా పురుషుల మ్యాచ్‌ను నిర్వహించే అవకాశం దక్కించుకొన్నారు. డిసెంబర్ 13 నుంచి ప్రారంభం కానున్న 2022–23 రంజీ సీజన్‌లో వృంథా రాఠీ, జనని నారాయణన్, గాయత్రి వేణు గోపాలన్ అంపైర్లుగా వ్యవహరించనున్నట్టు బీసీసీఐ ప్రకటించింది.

గతంలో గాయత్రి ఒక రంజీ మ్యాచ్‌కు నాలుగో అంపైర్‌గా వ్యవహరించారు. బీసీసీఐలో రిజిస్టర్ అయిన 150 మంది అంపైర్లలో ఈ ముగ్గురే మహిళా అంపైర్లు కావడం గమనార్హం. వీరికి కొన్ని రంజీ మ్యాచ్‌ల్లో అంపైర్లుగా అవకాశం కల్పించాలని బోర్డు నిర్ణయించడం ఓ మేలిమలుపుగా మిగిలిపోతుంది.

పురుషుల అంతర్జాతీయ మ్యాచ్‌లకూ మహిళలే అంపైర్లుగా, మ్యాచ్ రిఫరీలుగా వ్యవహరించే రోజు ఎంతో దూరం లేదు. సవాలుతో కూడుకొన్న పురుషుల విధులను ఫుట్‌బాల్, క్రికెట్ మైదానాలలో నిర్వర్తిస్తున్న మహిళా రిఫరీలు, అంపైర్లకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే మరి! ★



**క్రీడా కృష్ణ, 84668 64969**
సీనియర్ జర్నలిస్ట్

# నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాల యువ సమ్మేళనాలు

**యువతకు చరిత్ర పట్ల అవగాహన కలిగిస్తూ, భవిష్యత్తులో వారికి తమ కర్తవ్యం గురించి తెలియజేస్తూ నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ అంతటా డివిజన్‌ వారీగా యువసమ్మేళనాలు జరుగుతున్నాయి. వాటిలో కొన్ని విశేషాలు.**






**హైదరాబాద్‌ :** డిసెంబర్‌ 6న కూకట్‌పల్లిలోని ఎన్‌ఆర్‌సీ గార్డెన్స్‌లో జరిగిన యువ సమ్మేళనం వేదికపై ప్రసంగిస్తున్న ప్రముఖ జర్నలిస్టు రాకా సుధాకర్‌, ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి గడ్డం సరోజ, జిల్లా సమితి అధ్యక్షులు పొల్సాని ప్రభాకర్‌రావు, భాగ్‌ సంఘచాలక్‌ గొట్టుముక్కల సుభాష్‌ చంద్రబోస్‌. 2659 యువత పాల్గొన్న ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు అన్నదానం సుబ్రహ్మణ్యం పాల్గొని మార్గదర్శనం చేశారు.





**జగిత్యాల :** డిసెంబర్‌ 1న జగిత్యాలలోని బిఎల్‌ఎన్‌ గార్డెన్స్‌లో జరిగిన యువ సమ్మేళనం వేదికపై విభాగ్‌ సంఘచాలక్‌ మల్లోజుల కిషన్‌రావు, జిల్లా సంఘచాలక్‌ భీమనాత్ని శంకర్‌, ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి నిరంజనాచారి, ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్‌.పి.సుబ్రహ్మణ్యం, సంచాలన సమితి జిల్లా సంయోజకులు ఆకుతోట శ్రీనివాసరెడ్డి, సామాజిక సమరసత ప్రాంత సంయోజక్‌ అప్పాల ప్రసాద్‌, తెలంగాణ ప్రాంత సేవా ప్రముఖ్‌ వులుసుమర్తి వాసు, ఉత్సవ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోషాచార్యులు, జిల్లా ఉత్సవ సమితి మహిళా సభ్యురాలు బూసి గౌతమి, జిల్లా ఉత్సవ సమితి మహిళా సభ్యురాలు గుజ్జేరి రమా మనస్వి. కార్యక్రమంలో మొత్తం 4086 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.



**పెద్దపల్లి :** నవంబర్‌ 30న పెద్దపల్లిలోని నందన గార్డెన్స్‌లో జరిగిన యువ సమ్మేళనం వేదికపై సామాజిక సమరసత ప్రాంత ప్రముఖ్‌ అప్పాల ప్రసాద్‌, ప్రాంత సహ వ్యవస్థా ప్రముఖ్‌ గంటా తిరుమల్‌, విభాగ్‌ సంఘచాలక్‌ మల్లోజుల కిషన్‌, ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి నిరంజనాచారి, జిల్లా గౌరవాధ్యక్షులు చెరుకు మహేష్‌, అధ్యక్షులు ఎల్లంకి శ్రీనివాస్‌, నగర అధ్యక్షులు రాంచంద్రారెడ్డి. ఈ సమ్మేళనంలో 2250 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పురస్కారం



**మదనపల్లె :** మదనపల్లెలోని బసినికొండ (పేదలు నివసించే) బస్తీలో విద్యార్థుల కోసం మాధవ సేవాసమితి నిర్వహిస్తున్న రుద్రమదేవి అభ్యాసిక కేంద్రం నుండి 9వ తరగతి చదివే రెడ్డి పరిమళ 'వాతావరణంలో మార్పులు' అనే అంశంపై విజ్ఞాన భారతి నిర్వహించిన వక్తృత్వం మండల, జిల్లాస్థాయి పోటీలలో ప్రథమంగా గెలుపొంది, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా మదనపల్లె మాధవ సేవాసమితి ట్రస్ట్‌ కార్యదర్శి పోలేపల్లి సుబ్రహ్మణ్యం, సహ కార్యదర్శి కరణం జనార్ధన్‌ డిసెంబర్‌ 5న సన్మానం చేశారు. ★

# ప్రాంతం, కులం కన్నా అతీతమైనది దేశం






**విజయవాడ :** డిసెంబర్ 6న విజయవాడలోని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ గ్రౌండ్‌లో జరిగిన విజయవాడ మహానగర సాంఘిక్‌లో కళాశాల విద్యార్థేతర తరుణ స్వయంసేవకులు 635 మంది పాల్గొన్నారు.

ఈ సాంఘిక్‌లో ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారతీయ కార్యకారిణి సదస్యులు భయ్యాజీ జోషి మాట్లాడుతూ.. ‘మనమందరం హిందువులం అనే శ్రేష్ఠ భావన కోల్పోయాం. ఫలానా కులానికి చెందిన వారమనే భావనలో ఉండిపోయాం. 6 వేల కుల, ఉపకులాలు ఉన్నాయి. మనం కలిసికట్టుగా ఉండి ఎదగాలి అంటే కులపరమైన స్వాభిమానం వదిలేయాలి. తీర్థ యాత్రలు, పూజ తదితర అంశాలు కులానికి చెందినవి కావు. నిర్దోష హిందూ సమాజం తయారుకావాలి అంటే ఇలాంటి సంకుచిత భావాలు వదిలేయాలి. నీళ్ల కోసం కూడా గొడవలు పడుతున్నాం. నీరు ఎవరిదీ కాదు, భగవంతుడు ప్రసాదించిన వరం.

స్వాతంత్ర్యం వచ్చాక మన రాజ్యాంగం రచించు కున్నాము. మొదటి పేజీలో we the people of India అని ఉంది. నేను పంజాబీ, నేను మహారాష్ట్ర వాడిని, నేను కన్నడీకుడను... ఇలా భావించుకుంటే మరి భారతీయుడు ఎవరు? ఈ సంకుచిత భావన పనికిరాదు. నదిలో ప్రవహించే నీరు ఎవరిది? అందరం మేము భారతీయులం అనుకోకుంటే శక్తిశాలి భారత్ ఎలా అవుతుంది? ఒకే దేశం అనే భావన స్థానంలో ఇతర సంకుచిత భావాలు వచ్చాయి. ఈ భావనలు పోవాలనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చెపుతూ వస్తోంది. మనకు ఎవరితో గొడవలు వద్దు.. ఎటువంటి సంకుచిత భావనలు వద్దు. మన స్వాతంత్ర్య నినాదాలు అయిన జై హింద్, వందేమాతరం దేశం మొత్తాన్ని ప్రాంతాల భావనకు అతీతంగా ప్రజలను కలిపింది. మనం పనిచేసేటప్పుడు వీళ్లకు కుల భావనలు లేవు, దేశం కోసం ఆలోచిస్తారు అనేది సమాజానికి అర్థం అయ్యే విధంగా ప్రతి సంఘ కార్యకర్త యోగ్యమైన వ్యక్తిగా తయారవ్వాలి. ఈ విధంగా మనం తయారవుతూ సమాజాన్ని తయారు చేయాలి అనే సంకల్పాన్ని ఈ సందర్భంగా స్వీకరిద్దాం’ అన్నారు. ★

# జాగృతి ప్రముఖ్‌ల సమావేశం





**భాగ్యనగర్ :** తెలంగాణ ప్రాంతంలోని ఖండ, నగర, ఆపై స్థాయి జాగృతి ప్రముఖుల సమావేశం డిసెంబర్ 4న భాగ్యనగర్‌లోని జాగృతి భవన్‌లో జరిగింది. 2021 నవంబర్ నుండి 2022 అక్టోబర్ వరకు వ్యక్తిగతంగా 100, ఆపై చందాలు చేయించిన వారిని, జాగృతి ఏజెంట్లను ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ సన్మానించారు.

**సన్మానం అందుకున్న వారు** : పాలమూరు జిల్లా–దొడ్ల జనార్దన్. అనంతగిరి జిల్లా–దోమ వెంకటేష్, పి. దామోదర్‌రెడ్డి, ఎం. అశోక్‌రెడ్డి. సంగారెడ్డి జిల్లా–ఏ.వి.రావు, బోయిని శ్రీనివాస్, తెరుపల్లి క్రిష్ణారెడ్డి. కామారెడ్డి జిల్లా–సురంపల్లి మొగులయ్య. నిర్మల్–సామనపల్లి రాఘవులు. జగిత్యాల–వీరబత్తిని శంకరయ్య. కరినగర్ జిల్లా–పద్మారెడ్డి. నల్గొండ జిల్లా–తాడిశెట్టి సుదర్శన్. కూకట్‌పల్లి భాగ్– విద్యాధర్‌రెడ్డి. పెద్దపల్లి జిల్లా–రామగిరి శ్రీనివాస్ (ఏజెంట్). దిల్‌సుఖ్‌నగర్ భాగ్–వినోద్ కుమార్.

**100 పైన చందాలు చేసి, సమావేశానికి అనివార్య కారణాల వల్ల రాలేకపోయినవారు** : సంగారెడ్డి జిల్లా–నారాయణరెడ్డి. మెదక్ జిల్లా–మెంగని నారాయణ. కామారెడ్డి జిల్లా–కర్ణం రాములు, ముదాం బలరామ్, ప్రతాప్‌గౌడ్. ఇందూర్ జిల్లా–నీరజ్, బోగ భూమేశ్వర్, ఇప్పకాయల సుదర్శన్. నిర్మల్ జిల్లా–వట్టిమల్ల ప్రభాకర్, సంతోష్ ఆనంద్. సూర్యాపేట జిల్లా–ఎర్రంశెట్టి లక్ష్మీ నర సయ్య. నల్గొండ జిల్లా–వీరల్లి చంద్రశేఖర్. భువనగిరి జిల్లా–బొక్క మాధవరెడ్డి. కూకట్‌పల్లి భాగ్–డా॥ చంద్రభూషణ్, హరిధర్. జాగృతి ఏజెంట్లు –కొల్లూరు శంకర్, గజ్జెల మల్లేశం (మంచిర్యాల జిల్లా), కట్టా ప్రభాకర్‌రెడ్డి (నాగర్‌కర్నూల్ జిల్లా). ★

# బాల జాగృతి

## తెలుసుకుందాం

# కోదండరామస్వామి ఆలయం-ధనుష్కోడి



తమిళనాడులోని రామేశ్వరం సమీపంలో గల ధనుష్కోడిలో ఈ ఆలయం కొలువుదీరింది. హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడికి ఈ ఆలయం అంకితమిచ్చారు. ఇక్కడ రాముడు, లక్ష్మణుడు, సీత, హనుమంతుడు, విభీషణుడు కొలువై ఉన్నారు. ఈ ఆలయం దాదాపు 500-1000 సంవత్సరాల క్రితం నిర్మించినట్లు తెలుస్తోంది. రాముడి ప్రధాన విగ్రహం విల్లు (కోదండం) కలిగి ఉండడం వల్ల దీనిని కోదండ రామస్వామి ఆలయంగా పిలుస్తారు.

## కథ

# నిజాయితీకి పరీక్ష



శేషయ్య, భూషయ్యలు ఆ ఊరిలో ప్రముఖ వ్యాపారస్తులు.

ఇద్దరి మధ్య గట్టి పోటీ ఉండేది.

ఒకరోజు ఒక యువకుడు భూషయ్య వద్దకు వచ్చాడు. పద్దులు రాసుకుంటున్న భూషయ్య కాసేపయ్యాక తల ఎత్తి, ఎవరన్నట్టు అతడికేసి చూశాడు.

"అయ్యా! నా పేరు తిరుపతి. శేషయ్య గారి వద్ద గుమాస్తాగా పనిచేసేవాణ్ణి. అక్కడ జీతం సరిపోక పని మానేశాను. మీ దగ్గర ఖాళీ ఉంటే చేస్తాను" అన్నాడు.

భూషయ్య క్షణం ఆలోచించి, "ఇక్కడ కొంతకాలం పనిచేశాక, మళ్లీ జీతం పెంచమని అడగవని నమ్మకం ఏమిటి?" అన్నాడు. జీతం సరిపోదనిపిస్తే, పెంచమని అడగడంలో తప్పు లేదు కదండీ" అన్నాడు తిరుపతి.

"నిన్ను పనిలోకి తీసుకుంటే నాకు ప్రత్యేకంగా ఏమైనా లాభం ఉందా?" అని అడిగాడు భూషయ్య.

"మీరనేది నాకర్థం కాలేదండి!" అన్నాడు తిరుపతి వినయంగా.

"అదే.. అక్కడ వ్యాపారానికి సంబంధించి.. ఎలా నడుస్తోందీ వగైరా విషయాలు నాకు చెప్పగలవా?" అని అడిగాడు భూషయ్య.

## పద్యం

అనువుగానిచోట నధికులమనరాదు
కొంచెముండుటెల్ల కొదువ గాదు
కొండ అద్దమందు కొంచమై యుండదా?
విశ్వదాభిరామ వినుర వేమ

**భావం :** మనకు తగని ప్రదేశంలో గొప్పవారమని, ఎక్కువ అని అనుట మంచిది కాదు. మనకు గల గొప్పతనమును, ఆధిక్యతను ప్రదర్శించకపోయినంత మాత్రాన మన ఔన్నత్యమునకు భంగం కలగదు. కొండ ఎంత పెద్దదైననూ అద్దములో చూసినపుడు చిన్నదిగానే కనిపించును గదా!

## సూక్తిరత్నం

'బాలాదపి సుభాషితమ్'

'విషాదప్యమృతం గ్రాహ్యం
అమేధ్యాదపి కాంచనమ్
అమిత్రాదపి సద్వృత్తం
బాలాదపి సుభాషితమ్

**భావం :** విషంలో ఉన్నా అమృతాన్ని, మలినంలో ఉన్నా బంగారాన్ని తీసుకోవచ్చు. పగవాడి నుంచైనా చక్కని నడవడిక నేర్చుకోవాలి. బాలల నోట మంచిమాటను గ్రహించవచ్చు.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| బల్బ్ | విలియం హార్వే |
| టెలివిజన్ | అలెగ్జాండర్ ఫ్లెమింగ్ |
| రక్త ప్రసరణ | ఎడిసన్ |
| టెలిఫోన్ | జె.ఎల్. బయర్డ్ |
| పెన్సిలిన్ | గ్రహంబెల్ |

**సమాధానాలు :** బల్బ్–ఎడిసన్; టెలివిజన్–జె.ఎల్. బయర్డ్; రక్త ప్రసరణ–విలియం హార్వే; టెలిఫోన్–గ్రహంబెల్; పెన్సిలిన్– అలెగ్జాండర్ ఫ్లెమింగ్.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### యదునందన్ శర్మ



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు నాయకుడు. 1896లో బిహార్ రాష్ట్రం, అర్వాల్ జిల్లాలోని మాంజియావాన్ గ్రామంలో జన్మించారు. జమీందార్లు, బ్రిటిషర్లకు వ్యతిరేకంగా పోరాడారు. శాసనోల్లంఘన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఈయనను బ్రిటిషు పాలకులు 1930లో అరెస్టు చేసి 16 నెలల పాటు జైలు శిక్ష విధించారు. జైలు నుండి విడుదలైన తర్వాత కిసాన్ ఉద్యమంలోనూ చేరారు. 1930లో సందకో, రేయోరా సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. 1975లో తుదిశ్వాస విడిచారు.

## జనరల్ నాలెడ్జ్

1. సిలోన్ అని ఏ దేశాన్ని పిలుస్తారు?
2. ఇటీవలి గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ విజయం సాధించింది?
3. ప్రపంచంలోనే అతి పొడవైన నది ఏది?

జవాబులు : 1. శ్రీలంక; 2. బీజేపీ; 3. రో

## మెదడుకు మేత

తడిస్తే గుప్పెడు..
ఎండితే బుట్టెడు
ఏమిటది?

జవాబు : దూది



"అది కుదరదండి. ఎందుకంటే, అక్కడి రహస్యాలు మీకు చెబితే, మీరు నన్ను పనిలోకి తీసుకోరు" అన్నాడు తిరుపతి.

"ఎందుకనీ?" అంటూ భూషయ్య కాస్త మాట సాగదీశాడు.

"ఇక్కడి విషయాలు మళ్లీ మరెక్కడా చెప్పవని నమ్మకం ఏమిటి?' అని అడుగుతారు" అన్నాడు తిరుపతి.

ఆ జవాబు వింటూనే భూషయ్య పెద్దగా నవ్వి, "తిరుపతి! నీ జవాబు నీ తెలివితేటల్నే కాదు, నిజాయితీని కూడా తెలియజేస్తున్నది. నాకూ ఆ శేషయ్యకూ వ్యాపారంలో పోటీయే గాని, గుమాస్తాల విషయంలో పోటీ లేదు. రా, రా, ఈ పద్దు పుస్తకం అందుకో, నిన్ను పనిలోకి తీసుకుంటున్నాను!" అన్నాడు. ★


## మంచిమాట

రహస్యం
నీ దగ్గరున్నంతసేపూ
నీకు బానిస.. మరొకరికి
చెప్పావంటే ఇక అది
నీ యజమాని..




# వారఫలాలు

19-25 డిసెంబర్ 2022



సింహంభట్ల సుబ్బారావు

6300674054

**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. నూతన విద్య, ఉద్యోగావకాశాలు. కొన్ని సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఆరోగ్యం కుదుటపడుతుంది. ఉద్యోగుల హోదాలు పెరుగుతాయి. రాజకీయవేత్తలు సంతోషంగా గడుపుతారు. రచయితలు, క్రీడాకారులకు నూతనోత్సాహం. 22, 23 తేదీల్లో వ్యయప్రయాసలు. బంధువిరోదాలు. విష్ణు సహస్రనామ పారాయణం చేయండి.

**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. విద్యార్థులు కోరుకున్న అవకాశాలు సాధిస్తారు. వాహనాలు, గృహం కొనుగోలు యత్నాలు కలసి వస్తాయి. ముఖ్య సమాచారం అందుతుంది. కళాకారులు శ్రమానంతరం ఫలితం దక్కించుకుంటారు. వ్యవసాయదారులు, క్రీడాకారులకు శుభవార్తలు. 24, 25 తేదీల్లో దూరప్రయాణాలు. అనారోగ్య సూచనలు. దత్తాత్రేయ స్తోత్రం పఠించండి.

**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఆదాయం కొంత ఇబ్బంది కలిగిస్తుంది. ముఖ్య సమావేశాలలో పాల్గొంటారు. ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి. ఇతరులకు సలహాల విషయంలో నిదానం పాటించండి. వాహనాలు, ఇళ్ల కొనుగోలు యత్నాలు కలసివస్తాయి. వ్యాపారులు పుంజుకుంటారు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు. రచయితలు, వ్యవసాయదారుల ఆశలు ఫలిస్తాయి. 19, 20 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక ఆందోళన. దేవీస్తోత్రం పఠించండి.

**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

చేపట్టిన పనులు విజయవంతం. రాబడి మెరుగుపడుతుంది. పరిస్థితులు అనుకూలిస్తాయి. ఆస్తుల వ్యవహారాలలో సమస్యలు తొలగుతాయి. వాహనాలు, ఆభరణాలు కొంటారు. వ్యాపారులు క్రమేపీ వృద్ధి చెందుతారు. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు తగ్గుతాయి. రాజకీయవేత్తలకు విదేశీ పర్యటనలు. కళాకారులు, రచయితల యత్నాలు కొలిక్కివస్తాయి. 22, 23 తేదీల్లో స్వల్ప అనారోగ్యం. కుటుంబంలో ఒత్తిడులు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

కొన్ని వివాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. ఇంటి నిర్మాణాలలో ఆటంకాలు తొలగుతాయి. వ్యాపారులు లాభాలు దక్కించుకుంటారు. ఉద్యోగులు సంతోషకర సమాచారం అందుకుంటారు. పారిశ్రామికవేత్తలకు విదేశీపర్యటనలు. క్రీడాకారులు, వైద్యులకు మెరుగైన పరిస్థితులు ఉంటాయి. 23, 24 తేదీల్లో ఖర్చులు అధికం. కుటుంబ సభ్యులతో విభేదాలు. ఆదిత్య హృదయం పఠించండి.

**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

శ్రమ పెరుగుతుంది. భూవివాదాలు నెలకొంటాయి. తొందరపాటు వద్దు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఉద్యోగయత్నాలు నత్తనడకన సాగుతాయి. పారిశ్రామికవేత్తలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. కళాకారులు, వ్యవసాయ దారులకు చిక్కులు తొలగుతాయి. 22, 23 తేదీల్లో విందువినోదాలు. వాహన యోగం. ఆహ్వానాలు అందుతాయి. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఆస్తి సమస్యలు తీరి లబ్ధి పొందుతారు. వ్యతిరేకులను కూడా ఆకట్టుకుంటారు. గృహం, విలువైన వస్తువులు కొంటారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారుల విస్తరణ కార్యక్రమాలు సఫలం. ఉద్యోగులకు మరింత ప్రగతి ఉంటుంది. రచయితలు, క్రీడాకారుల యత్నాలు ఫలిస్తాయి. 24, 25 తేదీల్లో ఖర్చులు. స్నేహితులతో వివాదాలు. కనకధారా స్తోత్రం పఠించండి.

**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

రాబడి మెరుగ్గా ఉంటుంది. విద్యార్థులకు అనుకోని అవకాశాలు. ఆస్తి వివాదాలు కొలిక్కివస్తాయి. సమస్యలు తీరి ఊరట చెందుతారు. వ్యాపారులకు విస్తరణలో ఆటంకాలు తొలగుతాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం. పారిశ్రామికవేత్తలు సత్తా చాటుకుంటారు. క్రీడాకారులు, వైద్యులకు ఆహ్వానాలు. 20,21 తేదీల్లో అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. దత్తాత్రేయ స్తోత్రం పఠించండి.

**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

చేపట్టిన పనులు విజయవంతం. ఆదాయం అంచనాలకు తగినంతగా ఉంటుంది. దీర్ఘకాలిక రుణబాధలు తీరతాయి. సమస్యలు నేర్పుగా పరిష్కరించుకుంటారు. ఉద్యోగ యత్నాలు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులు విధుల్లో సమర్థతను చాటతారు. 24, 25 తేదీల్లో ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన. రాఘవేంద్ర స్వామి స్తోత్రం పఠించండి.

**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆస్తుల వ్యవహారాలలో చికాకులు అధిగమిస్తారు. ఇంటి నిర్మాణాలలో అవాంతరాలు తొలగుతాయి. కీలక సమాచారం అందుతుంది. ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. విద్యార్థులు, నిరుద్యోగులకు అవకాశాలు. వ్యాపారుకు లాభాలు. ఉద్యోగులకు పనిభారం నుండి విముక్తి. కళాకారులు, వైద్యులకు సన్మానాలు. 22, 23 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. బంధువిరోధాలు. ఆంజనేయ దండకం పఠించండి.

**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆదాయం మీ అంచనాల మేరకు ఉంటుంది. పరిస్థితులు అనుకూలిస్తాయి. వాహనాలు, భూములు కొంటారు. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. ఇంటి నిర్మాణ యత్నాలు కార్యరూపంలో పెడతారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు రావచ్చు. 20, 21 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. వృథా ఖర్చులు. గణేశాష్టకం పఠించండి.

**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

దూరప్రాంతాల నుండి శుభవార్తలు. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. ఆదాయం పెరిగి అవసరాలు తీరతాయి. భూములు, వాహనాలు కొంటారు. మీ ఆత్మవిశ్వాసమే మిమ్మల్ని గట్టెక్కిస్తుంది. ఎంతటి సమస్యనైనా తేలిగ్గా పరిష్కరించుకుంటారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు సంతోషకరమైన విషయాలు. 19, 20 తేదీల్లో వృథా ఖర్చులు. మనశ్శాంతి లోపిస్తుంది. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి. ★

# పదరసం-395

## ఆధారాలు

**అడ్డం**

1. ఒక ప్రసిద్ధ తెలుగు నాటక కంపెనీ (3)
3. యుద్ధం (2)
4. పొగరు (3)
6. నిబంధన, నియమం వంటిదే (3)
7. దీనికెగురలేనమ్మ స్వర్గానికి ఎగిరిందట (2)
8. పుత్రికయే! (4)
10. నిలువు, ఎత్తు (3)
12. శివుని వాహనం (2)
14. నాడా (2)
15. హోమము (4)
18. ఏలినాటి గ్రహం (2)
20. సూర్యుని కూతురు (3)
22. రమింపనిచ్చు (3)
24. అటుగా దబ్బాకు పైన బిగించేది (2)
27. పవనము (2)
28. ఆలోచన (2)
30. కడప ప్రాంతాలకు వ్యవహారం (2)
32. ప్రశంస, స్తోత్రం (2)
34. రావణపురి (2)
36. 'లాసా' టీ కాదు వేరొకటి (2)
38. నమస్కారం (3)
39. గాడిద పెంట (2)
40. క్షత్రియ ఋషి (3)

**నిలువు :**

1. మంచి శీలం (3)
2. వైద్యుడు (4)
3. జిగురుతో కాగితానికి పెట్టేది (3)
4. ధృఢత (4)
5. అలంకారం (3)
7. రాజగురు, భగత్‌సింగ్‌లకు విధించింది (2)
9. ఈ బట్టలు చాకలికి వేస్తారు (3)
10. పొదుపు చేసేవాడు (4)
11. కొండబిలము, గహ్వరము (2)
13. దిక్కు (2)
14. గంతకు తగ్గ ఇది అని సామెత (2)
16. వేగము (2)
17. నాసిక (2)
19. అంగారము (2)
21. హిందీలో మూడురంగుల అని (3)
23. నీరు (3)
25. హైదరాబాద్‌లో నది (2)
26. జీసస్ మతం (3)
29. నాగలి (2)
31. గొప్ప ఋషి (3)
33. శతము (2)
35. స్వప్నము (2)
37. చౌక మద్యం (2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక,
3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ✠ | 3 | | ✠ | 4 | | 5 |
| | ✠ | 6 | | | ✠ | 7 | | ✠ | |
| | ✠ | | ✠ | 8 | 9 | | | ✠ | |
| ✠ | 10 | | 11 | ✠ | | ✠ | 12 | 13 | ✠ |
| 14 | | ✠ | 15 | 16 | | 17 | ✠ | 18 | 19 |
| 20 | | 21 | ✠ | | ✠ | | ✠ | ✠ | |
| ✠ | 22 | | 23 | ✠ | ✠ | ✠ | 24 | 25 | ✠ |
| 26 | ✠ | 27 | | ✠ | 28 | 29 | ✠ | 30 | 31 |
| 32 | 33 | ✠ | 34 | 35 | ✠ | 36 | 37 | ✠ | |
| 38 | | | ✠ | 39 | | ✠ | 40 | | |

పదరసం – 395

పేరు : ....................................................................................

చిరునామా:....................................................................................

....................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..............................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 జనవరి 02 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 391 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 రు | బ్బ | 2 రో | లు | ✠ | 3 రా | 4 జ | ధా | 5 ని |
| 6 కృ | షి | ✠ | గి | ✠ | 7 తూ | ✠ | యం | ✠ | త్ర |
| ✠ | 8 సూ | ది | ✠ | ✠ | ర్యు | ✠ | 9 తి | 10 రు | ✠ |
| 11 సే | న | ✠ | 12 జ | ష్మ | ది | నం | ✠ | 13 ధ్రు | మం |
| ✠ | 14 క్ | 15 యా | ✠ | ✠ | క్కు | ✠ | 16 ఖీ | డు | ✠ |
| 17 బెం | ✠ | ది | ✠ | 18 సు | ✠ | 19 జూ | లు | ✠ | 20 గూ |
| 21 గు | డి | ✠ | ✠ | 22 ధ | 23 ర | ✠ | ✠ | 24 రం | గు |
| ఊ | ✠ | 25 పి | ట్ట | ✠ | 26 హ | ల | ము | ✠ | ల్ |
| 27 రు | 28 మా | లు | ✠ | 29 లా | స్య | ✠ | ✠ | 30 ఊ | ✠ |
| ✠ | 31 ల | వు | ణి | ✠ | 32 ము | దా | వ | హా | ము |

**విజేతలు:** ఎం.విజయలక్ష్మి, టి.రామప్రకాష్, పి.రాజేశ్వర్ రావు, సుమీత్‌జైన్, సి.జి.శంకరరావు, కె.వి.ఎస్.ఎన్.మూర్తి, జి.ఆనంద్–హైదరాబాద్, సి.హెచ్.నాగేందర్‌రెడ్డి–మేడ్చల్, వి.రామలింగాచారి–యాదాద్రి, ఆర్.కౌముది–గుంటూరు, ఆర్.సి.కాసిభట్ల, వి.ఉమామహేశ్వరరావు–అనంతపురం, టి.రామలింగయ్య–ఒంగోలు, ఆర్.శేషు–తూర్పుగోదావరి, డా॥కె.నిర్మల, సత్యనారాయణ, టి.వి.సూర్యం–విశాఖ, ఎస్.అలేఖ్య, వి.సరస్వతి–కాకినాడ, జి.పావని–బాపట్ల, పి.సీతామహాలక్ష్మి, కె.అల్లిరాణి–చిత్తూరు, కె.ప్రభావతీదేవి–పల్నాడు, ఎ.ప్రభాకరరావు, వై.శాంతి, జి.నరేంద్ర–పశ్చిమగోదావరి, కె.కాంతామణి–భువనేశ్వర్.

**విజేత: ఆర్.సి.కాసిభట్ల-అనంతపురం**

**అరుణ**

ఈ యేడాది చివరి మాసంలో ఒక్కసారిగా చిన్న సినిమాలు వెల్లువెత్తడం మొదలైంది. డిసెంబర్ మొదటి వారాంతంలో నాలుగు సినిమాలు విడుదలైతే, రెండో వారాంతంలో ఏకంగా 12 చిత్రాలు జనం ముందుకు వచ్చాయి. అయితే అందులో చెప్పుకోదగ్గ చిత్రాలను వేళ్ల మీద కూడా లెక్కపెట్టలేని పరిస్థితి. కాస్తంత చూడదగ్గ చిత్రాలంటే సత్యదేవ్ నటించిన 'గుర్తుందా శీతాకాలం', బ్రహ్మానందం, స్వాతి రెడ్డి తండ్రీకూతుళ్లుగా నటించిన 'పంచతంత్రం' మాత్రమే!

# సెంటిమెంట్ రిపీట్ చేసిన గుర్తుందా శీతాకాలం



చిత్రం ఏమంటే మొదటి నుండి కన్నడ రీమేక్స్ తెలుగులో ఆడవనే ప్రచారం బాగా ఉంది. అయితే కన్నడ డబ్బింగ్ సినిమాల గురించి కూడా అలాంటి ప్రచారమే 'కేజీఎఫ్' విడుదలకు ముందు ఉండేది. కానీ ఆ తర్వాత ఆ విమర్శకు ట్రేడ్ వర్గాలు ఫుల్‌స్టాప్ పెట్టేశాయి. 'కేజీఎఫ్-2'తో పాటు మొన్న వచ్చిన 'కాంతార' కూడా ఘన విజయం సాధించడమే దానికి కారణం. తాజాగా వచ్చిన 'గుర్తుందా శీతాకాలం' మూవీ కన్నడ చిత్రం 'లవ్ మాక్‌టైల్'కు రీమేక్. ఈ సినిమా కూడా గత కాలపు సెంటిమెంట్‌ను రిపీట్ చేస్తూ, తెలుగువారిని నిరాశకు గురిచేసింది. ఓ పాత కథను తీసుకుని, ఎలాంటి ఆసక్తి లేకుండా తెరకెక్కించడంతో 'గుర్తుందా శీతాకాలం' గుర్తు ఉండని సినిమాల కేటగిరిలో చేరిపోయింది.

కథగా చెప్పుకోవాలంటే సరళమైందే. దేవ్ (సత్యదేవ్)కు దివ్య (మేఘా ఆకాశ్) అనే అమ్మాయితో పరిచయం ఏర్పడుతుంది. ఇద్దరూ ఒకే ఏరియాకు వెళ్లాల్సి రావడంతో కలిసి ప్రయాణం ప్రారంభిస్తారు. దారి మధ్యలో దేవ్ తన జీవితంలో తారసపడిన అమ్మాయిల గురించి చెబుతాడు. స్కూల్ డేస్‌లో ఏర్పడిన ఇన్‌ఫాచ్యుయేషన్ గురించి, ఆ తర్వాత కాలేజీలో తాను ప్రేమించిన అమృత (కావ్యాశెట్టి) గురించి, ఆ పైన తన కొలిగ్ నిధి (తమన్నా)ను పెళ్లి చేసుకున్న వైనం వివరిస్తాడు. అన్ని సెట్ అయ్యి అతని వైవాహిక జీవితం సాఫీగా సాగుతున్న సమయంలో విధి వక్రీకరిస్తుంది. అతని జీవితం ఊహించని మలుపు తిరుగుతుంది. దేవ్ కథంతా విన్న తర్వాత అతన్ని దివ్య ఓదార్చడంతో సినిమా ముగుస్తుంది. కథ, కథనంలో ఏ మాత్రం కొత్తదనం లేకపోవడంతో ప్రేక్షకులు ఇందులోని ఏ పాత్రతోనూ అటాచ్‌మెంట్ ఫీల్ కారు. హీరో సత్యదేవ్‌కు ఇది కాస్తంత భిన్నమైన పాత్ర కావచ్చునేమో కానీ సినిమా చూసే వారికి కథపరంగా కాదు. దాంతో పెదవి విరుస్తారు. ఇక్కడ ఇంకో విషయం చెప్పుకోవాలి.. గత కొంతకాలంగా పనికట్టుకుని మనవాళ్లు హైస్కూల్ ప్రేమలను ప్రేక్షకుల మీద బలవంతంగా రుద్దుతున్నారు. ప్రతి సినిమాలోనూ ఇలాంటి సన్నివేశాలు చూసి చూసి వెగటు పుడుతోంది. ఇందులోనూ ఆ వికారానికి చోటు కల్పించారు. ఇక కాలేజీ వయసు ప్రేమ సన్నివేశాల్లో హీరోయిన్‌లోనే కాదు హీరోలోనూ కన్‌ఫ్యూజన్ కనిపిస్తుంది. అంతా సెట్ అయ్యి హాయిగా పెళ్లి చేసుకున్న తర్వాత కథ ఊహించని మలుపు తిరగడంతో ఒక్కసారిగా థియేటర్‌లోని ప్రేక్షకుడు డీలా పడతాడు. కావాలని హీరోని కష్టాల సుడి గుండంలోకి దర్శకుడు తోసేసిన భావన జనాలకు కలుగుతుంది.


కన్నడ ప్రేక్షకులు ఏం నచ్చి 'లవ్ మాక్‌టైల్' మూవీని సక్సెస్ చేశారో తెలియదు. కానీ ఇందులో ఏదో విషయం ఉందని భావించిన కన్నడ దర్శకుడు నాగశేఖర్ ఈ మూవీ రీమేక్ హక్కులు తీసుకుని స్వీయ దర్శకత్వంలో మిత్రులతో కలిసి దీనిని ప్రొడ్యూస్ చేశారు. అయితే అక్కడి మ్యాజిక్ ఇక్కడ రిపీట్ కాలేదు. ఏదేమైనా, అనేక పర్యాయాలు విడుదల వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు జనం ముందుకు రావడమే ఓ పెద్ద విజయంగా భావించాలి. ఈ మధ్య కాలంలో తన నటనతో సత్యదేవ్ బాగానే మెప్పిస్తున్నాడు. విజయం మాట ఎలా ఉన్నా ఏ యేడాది 'గాడ్సే, గాడ్‌ఫాదర్', హిందీ 'రామ్‌సేతు' చిత్రాలు అతనికి నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి.

తమన్నా కూడా ఇందులో చక్కగా నటించింది. సినిమాటోగ్రఫీ బాగుంది. కీరవాణి తనయుడు కాలభైరవ అందించిన నేపథ్య సంగీతం, లక్ష్మీ భూపాల్ రాసిన సంభాషణలు ఆకట్టుకుంటాయి. అయితే... సినిమా కథ, కథనం పేలవంగా ఉండటంతో జనం మెచ్చలేని పరిస్థితి.


ఇదే వారం వచ్చిన వాటిలో చెప్పుకోదగ్గ మరో సినిమా 'పంచతంత్రం'. ఆల్ ఇండియా రేడియోలో పనిచేసి పదవి విరమణ చేసిన వేదవ్యాస మూర్తి (బ్రహ్మానందం) ఈ తరం మెచ్చేలా కథలు రాసి, వాటిని పబ్లిష్ చేయాలని చూస్తాడు. ఓ ప్రచురణ సంస్థ కోసం ఆయన కథలు చెప్పాలనుకుంటే కూతురు రోషిణి (స్వాతి రెడ్డి) నిరుత్సాహ పరుస్తుంది. అయినా తనదైన శైలిలో పంచభూతులను ఐదు కథలకు అన్వయించి, చెప్పి మెప్పిస్తాడు. ఈ ఐదు కథలతోనే సినిమా మొత్తం సాగిపోతుంది. ఓ రకంగా ఇది ఆంథాలజీ అనుకోవచ్చు. మొదటి రెండు కథలు యువతను మెప్పించేలా ఉంటే, మూడోది సైకలాజికల్ డ్రామా. నాలుగో కథ మధ్యతరగతి మనుషుల మనస్తత్వాలను తెలిపేది. ఐదో కథ స్ఫూర్తిదాయకమైంది. దివ్యాంగురాలైన ఓ మహిళ తన కథలతో పిల్లల మనసుల్ని ఎలా జయించిందనేది ఈ కథ సారాంశం. ఇలా ఐదు భిన్నమైన కథలను ఎంచుకుని, ప్రేక్షకుల మెప్పుపొందే ప్రయత్నం దర్శకుడు హర్ష పులిపాక చేశాడు. బ్రహ్మానందం, స్వాతి రెడ్డి, ఆదర్శ్ బాలకృష్ణ, నరేశ్ అగస్త్య, శ్రీవిద్య మహర్షి, సముతిర ఖని, దివ్య శ్రీపాద, రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, దివ్యవాణి, వికాశ్ ముప్పాల, ఉత్తేజ్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషించారు. అయితే, ఇలాంటి కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలు ఓటీటీ స్ట్రీమింగ్ అయినప్పుడు చూస్తే బాగుంటాయి.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
## మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.200/-





వెల : ₹.200/-





వెల : ₹.390/-




వెల : ₹.300/-




వెల : ₹.75/-





వెల : ₹.399/-





వెల : ₹.200/-





వెల : ₹.200/-





వెల : ₹.250/-





వెల : ₹.250/-





వెల : ₹.599/-





వెల : ₹.499/-




వెల : ₹.695/-




వెల : ₹. 799/-




వెల : ₹.549/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 63035 41244

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 09


# G. PULLA REDDY

## DEGREE & P.G. COLLEGE

(Affiliated to Osmania University)

**MEHDIPATNAM,** HYDERABAD - 28

**Ph : 23513154**

**English Medium** Estd 1994 **Co-Education**

**(A College Striving for Excellence in Quality Education)**

### COURSES OFFERED

**B.Sc** (M.S.Cs) (M.P.Cs) (M.E.Cs)

**B.B.A**

**B.Com** (Computers Applications) (General)

**M.Sc** (Mathematics) (Physics)

**WE HAVE :** ✦ Well Equipped Labs & Library ✦ Qualified & Experienced Faculty ✦ Well Furnished Classrooms ✦ Campus Placements

**For Details contact office between *10.00 A.M. & 5.00 P.M***

**PRINCIPAL**